తర తరాల పిల్లల కథలు
రూ॥ 70/-
పేజీలు: 64

నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్), హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(అబిడ్స్),హిమాయత్‌నగర్, కొండాపూర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్ హన్మకొండ.

www.prajapaksham.in

ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★

సంపుటి 08, సంచిక: 92 | ఆదివారం | 02-03-2025 | కరీంనగర్ Published from: Karimnagar, Hyderabad, Khammam, Mahabubnagar పేజీలు: 12+8 | వెల రూ. 5.00

టర్కీలో 40 ఏళ్ళ తర్వాత కాల్పుల విరమణ ప్రకటించిన కుర్దిష్ పికెకె

రెండోదశ ఒప్పందం లేకుండానే మొదటిదశ గాజా ఒప్పందం పూర్తి

బిజెపిపై సమరానికి సిద్ధమవుతున్న కాంగ్రెస్

లోపలి పేజీల్లో

ప్రకంపనలు సృష్టించిన 'ఓవల్' వాగ్వాదం

నీ పరిస్థితి బాగాలేదు. నీకై నీవే అత్యంత దుస్థితికి వచ్చేలా చేసుకున్నావు. నీవు లక్షలాది ప్రజల ప్రాణాలతో జూదమాడుతున్నావు. మూడవ ప్రపంచ యుద్ధంతో జూదమాడుతున్నావు. ఇంతకాలం నీకు అండగా నిలిచిన మా దేశంపట్ల అమర్యాదగా వ్యవహరిస్తున్నావు. నీవు ఆదేశించే స్థితిలో లేవు. నీవు గెలవలేవు. యుద్ధం నుంచి బయటపడేందుకు మంచి అవకాశం ఇస్తున్నాం. కాల్పుల విరమణకు ఒప్పుకో. ప్రజలు చచ్చిపోతున్నారు. నీ సైన్యం తగ్గిపోతున్నది. అయినా నీవు కాల్పుల విరమణకు ఒప్పుకోవట్లేదు.

– ట్రంప్

- ఖనిజ ఒప్పందంపై సంతకం చేయకుండా నిష్క్రమించిన జెలెన్‌స్కీ
- లండన్‌లో నేడు ఇయు కీలక శిఖరాగ్ర సదస్సు

లండన్ : ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసేవిధంగా వైట్‌హౌస్‌లో ట్రంప్–జెలెన్‌స్కీ మధ్య జరిగిన వాగ్వాదం ఘటన తర్వాత లండన్‌లో ఆదివారంనాడు జరిగే శిఖరాగ్ర సదస్సు అమెరికా–యూరోపియన్ యూనియన్ మధ్య సంబంధాల భవిష్యత్తును నిర్ణయించే కీలక సమావేశంగా మారింది. యూరోపియన్ యూనియన్ దేశాలతోపాటు నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టో కూడా హాజరవుతున్నారు. యూరోపియన్ యూనియన్ అత్యవసర శిఖరాగ్ర సదస్సుకు బ్రిటన్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ ఆతిథ్యం ఇస్తున్నారు. స్టార్మర్ ఈ సదస్సుకు అధ్యక్షత వహిస్తారు. ఈ సదస్సు ప్రారంభానికి ముందుగా ప్రధానమంత్రి నివాసం టెన్ డౌనింగ్ స్ట్రీట్‌కు జెలెన్‌స్కీ వెళ్ళి స్టార్మర్‌తో అల్పాహార విందులో ముచ్చట్లు పంచుకుంటారు. ట్రంప్ అధికారిక కార్యాలయం ఓవల్ ఆఫీసులో జెలెన్‌స్కీకి అవమానం జరిగిందని యూరోపియన్ యూనియన్ దేశాలు భావిస్తున్నాయి. ఐనప్పటికీ ట్రంప్ తమ వైపే ఉండాలని కోరుకుంటున్నాయి. సంయమనంతో తమదారికి తెచ్చుకునేందుకు ఇప్పటివరకూ ప్రయత్నం చేస్తున్నాయి. తాజా ఘటన తర్వాత ఆదివారం సదస్సులో ఎలాంటి అభిప్రాయాలను యూరోపియన్ నాయకులు వ్యక్తం చేస్తారు? ఉక్రెన్‌కు మద్దతుగా ఎలాంటి తీర్మానం చేస్తారు? అనే భవిష్యత్ పరిణామాలపట్ల తరువాయి 2లో

హైదరాబాద్‌కు మూడువైపులా ఇసుక స్టాక్ పాయింట్లు

- నిర్మాణరంగ సంస్థలకు అవసరమైన ఇసుక టిజిఎండిసి నుంచే సరఫరా
- దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న మైనర్ ఖనిజాల బ్లాక్‌ల వేలానికి తక్షణమే టెండర్లు
- ఇసుక, ఖనిజ అక్రమ తవ్వకాలపై ఉక్కు పాదం
- అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశం

ప్రజాపక్షం/హైదరాబాద్

ఇసుకతో పాటు ఇతర ఖనిజాల అక్రమ తవ్వకాలు, అక్రమ సరఫరాపై ఉక్కుపాదం మోపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను అదేశించారు. కఠిన చర్యలు తీసుకుంటేనే అక్రమాలను అడ్డుకోగలమని, తద్వారా ప్రజలకు మేలు జరగడంతో పాటు ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుందన్నారు.ఐసిసిసిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం గనుల శాఖపై సమీక్ష నిర్వహించారు. ముందుగా ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకునేందుకు గత నెల రోజులుగా తీసుకున్న చర్యలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అధికారులు వివరించారు. దీంతో ఇసుక రీచ్‌లో తవ్వకాలు, రవాణా, వినియోగదారులకు తక్కువ ధరకు ఇసుక సరఫరాకు తీసుకోవాల్సిన జాగ్రతలపై అధికారులకు ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. ప్రభుత్వంలోని నీటి పారుదల, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్‌తో తరువాయి 2లో

దేశానికే రోల్‌మోడల్‌గా పోలీస్ స్కూల్

విద్యావిధానంలో కొత్త ఒరవడి తీసుకురావాలి

ముఖ్యమంత్రి పిలుపు

పోలీసు స్కూల్ బ్రోచర్, వెబ్‌సైట్ ఆవిష్కరణ

03

12

సాంకేతికత అభివృద్ధితో నిరుద్యోగ హననం కావద్దు

- టెక్నాలజీని బాధ్యతాయుతంగా వాడుకోవాలి
- శాస్త్రవేత్త, సామాజిక కార్యకర్త ఎం. కృష్ణప్రసాద్

03

కాంగ్రెస్ నుంచి తీన్మార్ మల్లన్న సస్పెన్షన్

- పార్టీపై, ప్రభుత్వంపై విమర్శలు చేయడంతో క్రమశిక్షణ చర్యలు

05

8 నుండి మణిపూర్ రోడ్లపై ప్రజల రాకపోకలకు భరోసా

- భద్రతాదళాలకు అమిత్ షా ఆదేశం
- వారం రోజుల్లో 300 పైగా ఆయుధాలు స్వాధీనం

ఉత్తరాఖండ్ ఘటన విషాదం

05

అన్వేషణ కొనసాగుతోంది

- రెస్క్యూ టీమ్స్‌తో పాటు యంత్రాల సహాయంతో సమాంతరంగా సహాయక చర్యలు
- నేటి సాయంత్రంలోగా ఎస్ఎల్‌బిసిలో గల్లంతైన 8 మంది జాడ : మంత్రి జూపల్లి

ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్ ప్రతినిధి

శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్ఎల్‌బిసి) సొరంగంలో శిథిలాల తొలగింపు, డీ వాటరింగ్ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని, ఓ వైపు రెస్క్యూ టీం మరో వైపు యంత్రాలతో పనులు సమాంతరంగా జరుగుతున్నాయని పర్యాటక మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు సిఎస్ శాంతికుమారి ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో జరుగుతున్న సహాయక చర్యలపై శనివారం సమీక్ష నిర్వహించారు. సహాయక తరువాయి 2లో

సిఎం సర్టిఫికెట్ అక్కరలేదు

- హామీలు అమలు చేయలేక నాపై నిందలా?
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాసిన లేఖపై స్పందించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

ప్రజాపక్షం /హైదరాబాద్

ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తిగతంగా తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం కిషన్‌రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తనకు రాసిన లేఖపై స్పందించారు. హైదరాబాద్‌లోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రానికి సంబంధించిన ప్రాజెక్టుల మంజూరు, నిధుల కేటాయింపులో తనపై చేసిన ఆరోపణలను తీవ్రంగాఖండిస్తున్నానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు , 320 సబ్ గార్యంటీలను తరువాయి 2లో

మంజీరా నదిలో మునిగి ఇద్దరు మృతి

ప్రజాపక్షం/కొల్చారం

ప్రమాదవశాత్తు మంజీరా నది రెండవ పాయ నీటి మడుగులో మునిగి ఇద్దరు యువకులు మృతి చెందిన ఘటన మెదక్ జిల్లా కొల్చారం మండల పరిధిలోని ఏడుపాయల మంజీరా నదిలో చోటు చేసుకుంది. ఎస్సై మహమ్మద్ గౌస్ కథనం ప్రకారం సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. హైదరాబాద్ ఇందిరానగర్ కాలనీకి చెందిన, ఆసిఫ్ నగర్ హైదరాబాద్ కు చెందిన నిన్నేకర్ కృష్ణ, మిల్కీకర్ శ్యాం కుమార్ తరువాయి 2లో

బ్యాలెట్ పేపర్ అంశం మీ పరిధిలోకి రాదు

పార్లమెంటరీ సంయుక్త కమిటీకి న్యాయమంత్రిత్వ శాఖ వెల్లడి

న్యూఢిల్లీ : బ్యాలెట్ పత్రాలను ఉపయోగిస్తూ ఎన్నికలు నిర్వహించే అంశం లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభల జమిలీ ఎన్నికలు (ఒకే దేశం–ఒకే ఎన్నిక) బ్యాలెట్ పేపర్ ఎన్నికలకు సంబంధించి రెండు బిల్లులను పరిశీలించే పార్లమెంటరీ సంయుక్త కమిటీ పరిధిలోకి రాదని కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. బ్యాలెట్ పేపర్ వ్యవస్థకు తిరిగి రావడంపై కొంతమంది జాయింట్ కమిటీ సభ్యులు మాత్రమే చేసిన సూచనపై న్యాయ మంత్రిత్వ శాఖ రాతపూర్వక సమాధానం ద్వారా స్పందిస్తుంది. అదేసమయంలో న్యాయమంత్రిత్వ శాఖ శాసనసభా విభాగం లేవనెత్తిన తరువాయి 12లో

రేషన్ బియ్యం తరలుతున్నా పట్టింపేదీ?

మిల్లర్ల రీసైక్లింగ్‌కు అడ్డేది

సుషుప్తావస్థలో పౌర సరఫరాల శాఖ

ప్రజాపక్షం/ఖమ్మం

రాష్ట్రంలో పౌర సరఫరాల శాఖ సుషుప్తావస్థలో ఉంది. ఆ శాఖలో ఏమి జరుగుతున్నా ఆ శాఖాధికారులు పట్టించుకునే స్థితిలో లేరు. ముఖ్యంగా రేషన్ బియ్యం పంపిణీకి సంబంధించి అటు డీలర్లు, ఇటు మిల్లర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నా ఆ శాఖాధికారుల కనీస పర్యవేక్షణ లేదు. అన్నింటికి మించి రేషన్ బియ్యం మాఫియా ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతంతో పాటు ఆఫ్రికా దేశాలకు బియ్యాన్ని యథేచ్ఛగా ఎగుమతి చేస్తున్నారు. తెలంగాణలోని పలు ప్రాంతాలలో కొనుగోలు చేసిన తరువాయి 12లో

సబ్ ఎడిటర్లు కావలెను

ప్రజాపక్షం దినపత్రికలో

సబ్‌ఎడిటర్లుగా, ట్రైనీ జర్నలిస్టులుగా పనిచేయుటకు ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాము.

ఇంగ్లీషు నుండి న్యూస్ ఐటమ్స్ తర్జుమా చేయగలిగిన, ఎడిట్ చేయగలిగిన వారికి సబ్‌ఎడిటర్లుగా ప్రాధాన్యత ఇవ్వబడును

రిటైర్డ్ జర్నలిస్టులకు ప్రాధాన్యత ఉంటుంది. తెలుగులో డిటిపి నేర్పరితనం ఉండాలి.

ట్రైనీలకు శిక్షణ కాలంలో స్టైఫెండ్ ఇవ్వబడును

సాయంత్రం 4-5 గంటల మధ్య మా కార్యాలయములో ఎడిటర్‌ను స్వయంగా కలుసుకోవచ్చు.

PRAJAPAKSHAM DAILY
12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post, Hyderabad - 500068, Telangana.
Ph: 9948228914 E-Mail: editorprajapaksham@gmail.com

ఉగాది నాటికి ఎత్తిపోతల పూర్తి

రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల ఆదేశం

మంచుకొండ ఎత్తిపోతల పనుల పరిశీలన

ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్

ఉగాది నాటికి మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి సాగునీరు అందించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. ఈ పథకం అందుబాటులోకి వస్తే తరువాయి 12లో

క్షమాపణకు జెలెన్‌స్కీ తిరస్కృతి

చెప్పితీరాల్సిందే : రుబియో

వాషింగ్టన్ : వైట్‌హౌస్‌లోని ఓవల్ ఆఫీస్ సమావేశానంతరం పాత్రికేయుల ఎదుట ట్రంప్‌తో జరిగిన అసాధారణ వాగ్వివాదానికి తాను క్షమాపణ చెప్పబోనని ఉక్రేన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ స్పష్టం చేశారు. ఐతే అమెరికా ఇందుకు పూర్తిభిన్నంగా స్పందించింది. రష్యాతో నిజంగా ఉక్రేన్‌కు శాంతి కావాలని కోరుకుంటే ఓవల్ కార్యాలయంలో జరిగిన ఘటనకు జెలెన్‌స్కీ క్షమాపణ చెప్పాల్సిందేనని స్పష్టం చేశారు. ఫాక్స్‌న్యూస్‌కు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో జెలెన్‌స్కీ మాట్లాడుతూ, ట్రంప్ అధికారిక కార్యాలయం ఓవల్ ఆఫీస్‌లో సంభాషణలు, మీడియా ఎదుట వాగ్వాదానికి క్షమాపణల అవసరం లేదని, ట్రంప్ ఉక్రేన్‌కు తన పూర్తి మద్దతు తెలియజేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ''ట్రంప్‌కు క్షమాపణలు చెప్పాలని మీకు అనిపించడంలేదా?'' అని ప్రశ్నించగా, తిరస్కరించడానికి కాసేపు తటపటాయించి, కాల యాపనచేసి ఆ తర్వాత లేదు, అవసరం లేదని చెప్పారు. కొంచెం మొహంలో కోపం కాకుండా దయ,కరుణ ప్రదర్శించేందుకు ప్రయత్నించారు. తనకు క్షమాపణ చెప్పాలని అనిపించలేదని అన్నారు. ''ఈ విషయంలో తప్పుగా ప్రవర్తించినట్టు తాము నిజంగా తనకు తెలియదని అన్నారు. ''అమెరికన్లకు తాను కృతజ్ఞతలు తెలియజేస్తున్నాననీ, ట్రంప్‌కు, తమకు మద్దతు ఇచ్చిన కాంగ్రెస్ ఉభయపక్షాలకూ కూడా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. అమెరికన్ల మద్దతకు తానెంతో కృతజ్ఞతగా ఉంటానన్నారు. ''మొదటినుండీ అమెరికా మాకు ఎంతో సహాయం చేసింది, మా మనుగడకు సహకరించింది, నిజంగా మీరు మా వ్యూహాత్మక భాగస్వామి'' అని జెలెన్‌స్కీ అన్నారు. ''మేం నిజాయతీగా ఉండాలి, ఒకరితో ఒకరం ప్రత్యక్షంగా తలపడాలి, మా స్వాతంత్ర్యాన్ని, జీవితాలను కాపాడుకోవడానికి మా తరపున మాకంటే ఎక్కువగా ఇంకెవరూ పోరాటం చేయలేరు, అదేసమయంలో ట్రంప్ కూడా మా పక్షానే ఉండి వాదించాలి, మాకు సహకరించాలి, పుతిన్‌ను అడ్డుకోవాల్సిన ఆవశ్యకత ఆయనకు ఉంది'' అని జెలెన్‌స్కీ అన్నారు. ''యుద్ధాన్ని ఆపుతామని ట్రంప్ నాకు హామీ ఇచ్చారు, మేం కూడా ఆయన యుద్ధాన్ని ఆపగలరన్న ఆశతో ఉన్నాం, యూరోపియన్ యూనియన్‌తో కలిసి మేం ఆయనపై ఒత్తిడి తీసుకువస్తాం'' అని ఇంటర్వ్యూలో చెప్పారు.

మరోవైపు మార్కో రుబియో కూడా స్పందిస్తూ, ఓవల్ ఆఫీస్‌లో ఘటనను ఒక హాస్యాస్పద చర్యగా, భంగపాటుగా మార్చిన జెలెన్‌స్కీ, అమెరికా అధ్యక్షుడికి క్షమాపణ చెప్పాల్సిందేనన్నారు. ఈ ప్రపంచంలో ట్రంప్ అందరికన్నా గొప్ప డీల్ మేకర్, ఒప్పందాలు సమర్థంగా చేయగలరు, ఆయన యావత్ జీవితంలో ఇలా ఎన్నో ఒప్పందాలను చేశారు, జెలెన్‌స్కీ గనుక ఈ విధంగా జగడాలమారిలాగా కాలుదువ్వడం ప్రారంభిస్తే ఎవ్వరినీ చర్చలబల్ల దగ్గరకు తీసుకురాలేరు'' అని రుబియో విమర్శించారు.

ఇయు నాయకులకు కృతజ్ఞతలు

సోషల్ మీడియాలో 30 సందేశాలు

ట్రంప్‌తో వివాదం జరిగిన ఒక రోజు తర్వాత తనకు గట్టి మద్దతు ఇస్తున్న యూరోపియన్ యూనియన్ నాయకులకు ఉక్రేన్ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియా ద్వారా కృతజ్ఞతలు తెలియజేశారు. శనివారంనాడు ఆయన తన మిత్రదేశాల నాయకులకు 30 సందేశాలు సోషల్ మీడియా ద్వారా పంపించారు. వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ, తన పక్షాన నిలబడి మద్దతు ఇస్తున్నందుకు కృతజ్ఞతలు చెబుతున్నానని ఆ సందేశాలలో పేర్కొన్నారు. మేం చిరకాల శాంతిని ఉక్రేన్‌లో కోరుకుంటున్నామని ఆయన ఉద్ఘాటించారు. ట్రంప్‌తో వివాదం తర్వాత కూడా జెలెన్‌స్కీ భేషజాలు ప్రదర్శించకుండా కొద్ది నిమిషాల తర్వాత ఆయనకు సోషల్ మీడియా ద్వారా కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రపంచం

ఇంకా నయం కొట్టకుండా వదిలేశారు

మాస్కో : వైట్‌హౌస్‌లో జరిగిన అసాధారణ వాగ్వాదంపై రష్యా సెక్యూరిటీ కౌన్సిల్ ఉపాధిపతి దీ్మత్రీ మెద్వెదేవ్ స్పందిస్తూ, ట్రంప్ చేతిలో జెలెన్‌స్కీకి ఆ మాత్రం శాస్తి జరగాల్సిందేనన్నారు. అమెరికా సహాయం చేసినప్పటికీ జెలెన్‌స్కీ విశ్వాసంప్రదర్శించలేదని పేర్కొంటూ ఆయన భాషలో 'నీచమైన పంది'(తెలుగు నుడికారంలో విశ్వాసంలేని కుక్కగా అభివర్ణించారు. రష్యా విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి మారియా జఖరోవా స్పందిస్తూ, ''ఇంకా నయం, ట్రంప్ ఆయన మీద పడి కొట్టకుండా వదిలేశారు, సహనం ప్రదర్శించారు'' అని ఎద్దేవా చేశారు. శుక్రవారంనాడు వైట్‌హౌస్‌లో జరిగిన పరిణామాలపట్ల రష్యా పూర్తి సంతృప్తి వ్యక్తం చేసింది. అతిథిగా చర్చలకు వెళ్ళిన జెలెన్‌స్కీ పరాయిదేశాధినేతతో గొడవపడకూడదని, అది మర్యాద కాదని మెద్వెదేవ్ అన్నారు. ''2022 ఫిబ్రవరిలో రష్యాతో యుద్ధం మొదలైనప్పటినుండీ తాము ఒంటరిగా పోరాడుతున్నాం, మాకు ఎవ్వరి మద్దతూ లేదు...అని జెలెన్‌స్కీ చెప్పడం ఇప్పటివరకూ చెప్పిన పచ్చి అబద్ధాలలో అతిపెద్ద అబద్ధం'' అని విమర్శించారు. అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి. వాన్స్, ట్రంప్ ఇద్దరూ ఆ సమయంలో ఎంతో సహనంతో, సంయమనం పాటించడం తనకు ఎంతో ఆశ్చర్యం కలిగించిందని మారియా జఖరోవా టెలిగ్రాం వేదికగా పోస్టింగ్ పెట్టారు. రష్యా–అమెరికామధ్య జరుగుతున్న ప్రత్యక్ష చర్చల్లో సమన్వయకర్తగా వ్యవహరిస్తున్న రష్యా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల విభాగం అధిపతి, పుతిన్ మిత్రుడు కిరిల్ దీ్మత్రియేవ్ వైట్‌హౌస్‌లో శుక్రవారం ఘటనలను ''చరిత్రాత్మకమైనవి'' అని పేర్కొన్నారు.

శ్రీలంకకు మరో విడత ఐఎంఎఫ్ నిధులు

కొలంబో : సంక్షోభంలో కూరుకుపోయి అతలాకుతలమైన శ్రీలంకదేశాన్ని బయట పడేసేందుకు ఆ దేశ కమ్యూనిస్టు ప్రభుత్వం ఐఎంఎఫ్‌తో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం నాలుగోవిడత 334 మిలియన్ డాలర్లు నిధులు విడుదల య్యాయి. ఆర్థికంగా దివాళా తీసిన దేశాన్ని ఒడ్డున పడేసేందుకు 2.9 బిలియన్ డాలర్లు ఇచ్చేందుకు అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ అంగీకరించింది. ఇందులో భాగంగా నాలుగో విడత 334 మిలియన్ డాలర్లు విడుదల చేసింది. దీనికోసం ఐఎంఎఫ్ శుక్రవారంనాడు ఆమోదముద్ర వేసింది. దీంతో ఇప్పటివరకూ శ్రీలంకకు ఐఎంఎఫ్ 1.3 బిలియన్ డాలర్లు సహాయం విడుదల చేసినట్లయింది. తమ నిబంధనలకు అనుగుణంగా నిర్దేశిత కార్యక్రమాలను శ్రీలంక ప్రభుత్వం బలంగా ఆచరిస్తోందని ఐఎంఎఫ్ ప్రకటించింది.

టర్కీలో 40 ఏళ్ళ తర్వాత

కాల్పుల విరమణ ప్రకటించిన కుర్దిష్ పికెకె

ఇస్తాంబుల్ : టర్కీలో 40 సంవత్సరాల తర్వాత కుర్దిష్ ఉగ్రవాదులు కాల్పుల విరమణ ప్రకటించారు. శనివారం నుండే ఈ కాల్పుల విరమణ అమలులోకి వచ్చింది. టర్కీ అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డొగాన్ ప్రభుత్వానికి ఇది అతిపెద్ద ఊరట. శనివారంనాడు కుర్దిష్ ఉగ్రవాదులు ఈ కాల్పుల విరమణ ప్రకటన చేశారు. 1999 నుండీ జైలులో మగ్గుతున్న కుర్దిష్ ఉగ్రవాద నాయకుడు అబ్దుల్లా ఓకలాన్ ఈ మేరకు ఒక ప్రకటన చేసిన రెండు రోజుల తర్వాత ఉగ్రవాదుల నుండి కాల్పుల విరమణకు అంగీకారం వెలువడింది. కుర్దిష్ వర్కర్స్‌పార్టీ (పికెకె) నుండి ఈ ప్రకటన వెలువడింది. పశ్చిమ ఆసియాలో మౌలికమైన మార్పులు జరుగుతున్నాయని, పొరుగున సిరియా దేశంలో కూడా ప్రభుత్వలలో మార్పులు వస్తున్నాయని పికెకె ఈ సందర్భంగా పేర్కొంది.సిరియా నియంత, అధ్యక్షుడు బషర్ అస్సాద్ ప్రభుత్వం కూలిపోవడంతో ఆయన రష్యాకు పారిపోయారు. అక్కడే రహస్య ప్రదేశంలో తలదాచుకున్నారు. ఇజ్రాయెల్–హమాస్ మధ్య యుద్ధంతో లెబనాన్‌లో హుజ్బుల్లా ఉగ్రవాద ఉద్యమం బలహీనపడింది. దీంతో అస్సాద్‌కు నష్టం వాటిల్లింది. పికెకె చేసిన ఈ ప్రకటన ఫిరాత్ న్యూస్ ఏజన్సీ ప్రచురించింది. కుర్దిష్ ఉగ్రవాదులకు ఈ మీడియా సంస్థ అనుకూలంగా ఉంటుంది. ''మేం కాల్పుల విరమణ ప్రకటిస్తున్నాం, శనివారం నుండే ఇది అమలులోకి వచ్చింది, తద్వారా నాయకుడు ఇచ్చిన పిలుపు మేరకు ప్రజస్వామ్య సమాజం ఏర్పడుతుంది, శాంతి చేకూరుతుంది, మా దళాలలో ఎవ్వరూ సాయుధ చర్యలకు పాల్పడరు, ఇది ఓక్లాన్ ఆదేశానుసారం చేశాం'' అని పికెకె కార్యనిర్వాహకవర్గం ప్రకటించింది. కుర్దిష్ రాజకీయ ప్రతినిధి బృందం గడచిన గురువారంనాడు ఒక ప్రకటన చేస్తూ, ఓక్లాన్ పిలుపు ఇచ్చారని, ఈ మేరకు పికెకె ఆయుధాలు కింద పడేస్తుందని పేర్కొంది. జైలులో ఓక్లాన్‌ను ఈ బృందం కలుసుకుంది. టర్కీ – పికెకె మధ్య 1984లో ప్రారంభమైన రక్తపాత సాయుధ వివాదంవల్ల ఇప్పటివరకూ వేలాది మంది మరణించారు.పికెకెకు, టర్కీ ప్రభుత్వానికి మధ్య 2015లో శాంతి చర్చలు విఫలమైన తర్వాత మళ్ళీ ఇప్పుడే ఈ శాంతి ఒప్పందం కుదిరింది.

రెండో దశ ఒప్పందం లేకుండానే

మొదటిదశ గాజా ఒప్పందం పూర్తి

గాజా : గాజాలో హమాస్–ఇజ్రాయెల్ మధ్య రెండో దశ శాంతి ఒప్పందానికి ఎలాంటి సంతకాలు జరగకుండానే మొదటిదశ కాల్పుల విరమణ ఒప్పందం గడువు పూర్తయింది. జనవరి 19న మొదటిసారి అమలులోకి వచ్చిన 45 రోజుల కాల్పుల విరమణ ఒప్పందం ఉద్రిక్తతలు, ఉల్లంఘనలమధ్య ఎలాగో అలా పూర్తయింది. ఐతే ఈ లోపే రెండో దశ కాల్పుల విరమణ ఒప్పందానికి చర్చలకు సన్నాహాలు జరిగినప్పటికీ ఇజ్రాయెల్– హమాస్ మధ్య మొండి పట్టుదలలు, మొదటిదశలో కాల్పుల విరమణపై విశ్వాసం లేకపోవడం, ఉల్లంఘనలు జరగడం వంటి పరిణామాలు రెండో విడత కాల్పుల విరమణ ఒప్పందానికి అవకాశం లేకుండా చేశాయి. పైగా చివరిరోజుల్లో 620 మంది పాలస్తినా ఖైదీలను విడుదల చేయడంతో ఇజ్రాయెల్ జాప్యం చేయడంతో ఈ అవిశ్వాసం మరింత పెరిగింది. ఏ క్షణంలోనైనా గాజాలో తిరిగి యుద్ధానికి తమ సైన్యాన్ని సిద్ధంగా ఉంచామని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి నేతన్యాహూ రెచ్చగొట్టే ప్రకటనలు కూడా రెండో విడత కాల్పుల విరమణ ఒప్పందం అమలు కొనసాగడానికి అవకాశం లేకుండా చేశాయి.

అన్వేషణ కొనసాగుతోంది

(మొదటి పేజీ తరువాయి)

చర్యలు, శిథిలాల తొలగింపు, డీవాటరింగ్ పనుల పురోగతిపై రెస్క్యూ టీం, ఉన్నతాధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జెపి క్యాంప్ కార్యాలయం వద్ద మంత్రి జూపల్లి మీడియాతో మాట్లాడారు. మొత్తం 8 మంది గల్లంతు కాగా జిపిఆర్ ద్వారా ఇప్పటికే ఆ నలుగురి జాడ కనుగొన్నారని, ఆ ప్రాంతంలో తవ్వకాలు కొనసాగుతున్నాయని, నేటి సాయంత్రంలోగా అక్కడ సహాయక చర్యలు పూర్తయ్యే అవకాశం ఉందని అన్నారు. టన్నెల్ బోరింగ్ మిషన్ కింద మరో నలుగురి ఆనవాళ్లు కన్పించినట్లు తెలుస్తోందని చెప్పారు. గల్లంతయిన వారి ఆచూకికోసం గత ఎనిమిదిరోజులుగా 12 రెస్క్యూటీలంతో చర్యలు చేపట్టామన్నారు. ఎనిమిది మంది మరణించారని 99శాతం చెప్పగలమని ఒక్కశాతం మాత్రమే చెప్పలేమని అన్నారు. కాగా, కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగంగా 200 కిలోమీటర్ల మేర సొరంగాలు తవ్వామని చెప్పుకునే బిఆర్ఎస్ నాయకులు తమ పదేండ్ల పాలనలో ఎస్ఎల్‌బిసి సొరంగాన్ని ఎందుకు పూర్తి చేయలేకపోయారని ప్రశ్నించారు. అప్పుడే పూర్తి చేసి ఉంటే ఈ ఘటన జరిగేది కాదో మోనని తెలిపారు. సొరంగంలో చాల క్లిష్టమైన పరిస్థితులు ఉన్నాయని, ప్రతిపక్షాలు విమర్శిస్తున్నట్లు సహాయక చర్యల్లో నిర్లక్ష్యం ఏమి లేదని, ఎస్ఎల్‌బిసిపై నిస్సిగ్గుగా రాజకీయ విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

సర్టిఫికెట్ అక్కరలేదు

(మొదటి పేజీ తరువాయి)

నమ్మి ప్రజలు ఓటేస్తే 14 నెలలు గడుస్తున్నా ఏది అమలు చేయలేయక పోయ్యారన్నారు. ఈ వ్యతిరేకత నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే, కేంద్ర ప్రభుత్వం, తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. అసలు ఎ ఒక్క సామాజిక వర్గం సిఎం రేవంత్ రెడ్డి మాటలను సీరియస్ గా తీసుకునే పరిస్థితులు లేవని పేర్కొన్నారు. పెద్ద గొంతుతో మాట్లాడినంత మాత్రాన సమస్యలు పరిష్కారం కావని, గతపదేళ్లుగా తెలంగాణలో ఏం చేశామనే విషయం ఇప్పటికే ప్రజలందరికీ తెలుసు అన్నారు. తనకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సర్టిఫికెట్ అవసరం లేదని తెలంగాణ ప్రజల సర్టిఫికెట్ ఉంటే చాలని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

ప్రజా ఉద్యమాల వల్లే ప్రజాస్వామ్యం మనుగడ

నేషనల్ అలయన్స్ ఆఫ్ పీపుల్స్ మూవ్‌మెంట్స్ 30వ జాతీయ వార్షికోత్సవంలో సామాజికవేత్తలు

ప్రజాపక్షం/హైదరాబాద్ : ప్రజా ఉద్యమాల వల్లే ప్రజాస్వామ్యం మనుగడ కొనసాగిస్తుందని పలువురు సామాజికవేత్తలు అన్నారు. హైదరాబాద్ నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో శనివారం ప్రజా ఉద్యమాల జాతీయ వేదిక (నేషనల్ అలయన్స్ ఆఫ్ పీపుల్స్ మూవ్‌మెంట్స్) 30వ జాతీయ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. మొత్తం 24 రాష్ట్రాల నుంచి 800 మందికి పైగా ప్రతినిధులు పాల్గొన్న ఈ సమావేశాల్లో హెచ్‌సెయు రిటైర్డ్ ప్రొఫెసర్ జి.హరగోపాల్, నర్మదా బచావో ఆందోళన్ నాయకురాలు మేధా పాట్కర్, అరుణా రాయ్, సుప్రీంకోర్టు ప్రముఖ సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్, ప్రముఖ సంగీతకారుడు, సామాజిక కార్యకర్త టి.ఎం.కృష్ణ, ఎన్‌సిపిసిఆర్ మాజీ చైర్‌పర్సన్ ప్రొఫెసర్ శాంతా సిన్హా, న్యూ లడఖ్ ఉద్యమకారులు సోనమ్ వాంగ్చుక్, నాగా మదర్స్ అసోసియేషన్ ప్రొఫెసర్ రోజ్‌మేరీ ఫెర్నాండెజ్, ఛత్తీష్‌గడ్ బచావో ఆందోళన్ బేలా భాటియా, సుప్రీంకోర్టు న్యాయవాది షారుక్ ఆలం తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ నేడు ప్రజాస్వామ్యం తీవ్రమైన సవాళ్లను ఎదుర్కొంటుందన్నారు. ప్రస్తుత రాజకీయ వాతావరణంలో ఇలాంటి సభలు సాధ్యమయ్యే అతికొద్ది రాష్ట్రాల్లో ప్రతిఘటన ఉద్యమాల చరిత్ర కలిగిన తెలంగాణ ఒకటని ఆయన పేర్కొన్నారు. స్వార్థంతో వృద్ధి చెందుతున్న నయా ఉదారవాదం ప్రజలు, ప్రకృతి మధ్య ఉన్న సంబంధాలను చెరిపివేయడంద్వారా సమాజాన్ని అమానవీయంగా మారుస్తున్నారన్నారు. ఈ బంధాలను పునరుద్ధరించుకోవడంలోనే నిజమైన అభివృద్ధి దాగి ఉందని ఆయన ఉద్ఘాటించారు. సోనమ్ వాంగ్చుక్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో పౌర సమాజ ఉద్యమాల కీలక పాత్ర అన్నారు. మేధా పాట్కర్ మాట్లాడుతూ భూమి, ఖనిజాలు, నదులను వాటిని లాభాపేక్షతో చూడకుండా, వాటిని సంరక్షించుకోవడం తద్వారా వాటిని భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా చేయాల్సిన అవసరముందున్నారు. సమానత్వం, న్యాయం, రాజ్యాంగ విలువలను కాపాడేది రైతులు, కార్మికులు, ఆదివాసీలు వంటి వర్గాలేనని ఆమె అన్నారు. ఢిల్లీకి చెందిన పౌర హక్కుల కార్యకర్త అంజలి భరద్వాజ్ అధ్యక్షతన జరిగిన రెండో ప్లీనరీలో ఒడిశాకు చెందిన ప్రముఖ పర్యావరణ కార్యకర్త ప్రఫుల్ల సమంతరతో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన 15 మంది ఉద్యమకారులు పాల్గొని ప్రజా సమస్యలపై వారు పోరాడుతున్న తీరును వివరించారు. సాయంత్రం సమావేశంలో సామాజిక కార్యకర్త అరుణారాయ్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో సుప్రీంకోర్టు న్యాయవాది ప్రశాంత్ భూషణ్, టిఎం.కృష్ణ, ప్రొఫెసర్ శాంత సిన్హా తదితరులు ప్రసంగించారు.

ఇసుక స్టాక్ పాయింట్లు

(మొదటి పేజీ తరువాయి)

పాటు వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టే పనులతో పాటు పెద్ద మొత్తంలో నిర్మాణాలు చేపట్టే నిర్మాణ రంగ సంస్థలకు అవసరమైన ఇసుకను టిజిఎండిసి నుంచే ఇసుక సరఫరా చేసేలా చూడాలని అధికారులను అదేశించారు. సరైన ధరలకు ప్రభుత్వమే ఇసుక సరఫరా చేస్తే అక్రమంగా సరఫరా చేసే వారిపై వినియోగదారులు ఆధారపడరని తెలిపారు. హైదరాబాద్ నగరంతో పాటు సమీప ప్రాంతాల్లోనే ఇసుక ఎక్కువగా అధికంగా ఉందని, తక్కువ మొత్తంలో ఇసుక అవసరమైన వారు కొనుగోలు చేసేలా నగరానికి మూడు వైపులా ఇసుక స్టాక్ పాయింట్లు సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేయాలని సిఎం ఆదేశించారు. గనుల శాఖ పరిధిలోని వివిధ ఖనిజాల క్వారీలకు గతంలో విధించిన జరిమానాలు, వాటి వసూళ్ల పైనా సిఎం అధికారులను ఆరా తీశారు. ఇందుకు సంబంధించిన విధానపరమైన నిర్ణయం త్వరగా తీసుకొని సమస్యను పరిష్కరించాలని అధికారులకు సిఎం సూచించారు.దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మైనర్ ఖనిజాల బ్లాక్ వేలానికి తక్షణమే టెండర్లు పిలవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, టిజిఎడిసి ఛైర్మన్ ఈరవత్రి అనిల్ కుమార్, ముఖ్యమంత్రి సలహాదారు (మౌలిక వసతులు) శ్రీనివాసరాజు, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ వి.శేషాద్రి, ముఖ్యమంత్రి కార్యదర్శి మాణిక్ రాజ్, రాష్ట్ర గనుల శాఖ డైరెక్టర్ కె.శశాంక, గనుల శాఖ కార్యదర్శి ఎన్.శ్రీధర్, టీజిఎండిసి ఎండి సుశీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు మృతి

(మొదటి పేజీ తరువాయి)

వారి కుటుంబ సభ్యులు మూడు రోజుల క్రితం ఏడుపాయల వన దుర్గ మాత జాతరకు వచ్చినారు. తమ కుటుంబ సభ్యులు స్నేహితులతో కలిసి ఏడుపాయల ఆలయ సమీపంలోని పోతం శెట్టి పల్లి శివారులోని మంజీర నది రెండవ బ్రిడ్జ్ వద్ద ఎడమవైపు నాగల మంజీరా నది నందు స్నానానికి వెళ్లి స్నానం చేస్తుండగా మృతులు కృష్ణ 18 సంవత్సరాలు శ్యామ్ కుమార్ 21 సంవత్సరాలు నదిలో ఈత కొట్టుచుండగా దమ్ము సరిగా ఆడకుండా ప్రమాదవశత్తు నీటిలో మునిగిపోయి చనిపోయారు. అక్కడే ఉన్న కృష్ణ అన్న అంబదాస్ నీటిలోకి వెళ్లి కాపాడే ప్రయత్నం చేసిన అప్పటికే మునిగిపోయినారు. వెంటనే పక్కనే ఉన్న గజ ఈతగాల్ల తో విషయం తెలుపగా బేస్త కాశీరాం, బెస్త శాలయ్యలు వెంటనే నీటిలోకి వెళ్లి గాలించి మృతులను ఒడ్డుకు తీసుకొని వచ్చి చూడగా అప్పటికే ఇద్దరు మరణించారు. నిన్నేకర్ గోపాల్ ఫిర్యాదు మేరకు ఎస్సై మహమ్మద్ గౌస్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

'ఓవల్' వాగ్వాదం

(మొదటి పేజీ తరువాయి)

ప్రపంచదేశాల నాయకులు ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు. ఓవల్ ఆఫీస్‌లో చర్చలకు ముందుగా, ''జెలెన్‌స్కీని ఇప్పటికీ మీరు నియంతగానే భావిస్తున్నారా?'' అని పాత్రికేయులు ప్రశ్నించినప్పుడు, ''ఔనా నేను అలా అన్నానా? నమ్మలేకపోతున్నా'' అని ట్రంప్ ఆశ్చర్యం ప్రకటించడంపై కూడా యూరప్ నాయకులు స్పందిస్తూ ఆయనను నిలకడలేని వ్యక్తిగా అభివర్ణిస్తున్నారు.

ఉక్రేన్ సార్వభౌమాధికార రక్షణకు, స్థిరమైన శాంతి సాధనకు మడమతిప్పకుండా మద్దతు ఇస్తామని బ్రిటన్ ప్రధానమంత్రి కీర్ స్టార్‌మర్ తరపున ఆయన అధికార ప్రతినిధి ఒక ప్రకటన విడుదల చేశారు. కెనడా ప్రధానమంత్రి జస్టిన్ ట్రూడో, జర్మనీ తాత్కాలిక ఛాన్సలర్ ఓలాఫ్ షుల్జ్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్, ఇటలీ ప్రధానమంత్రి మెలోనీ తదితరులు ఉక్రేన్‌కు మద్దతు చెప్పారు. జెలెన్‌స్కీ ఒంటరి కాదనీ, యూరప్, జర్మనీలపై ఉక్రేన్ ఆధారపడి ఉందని షుల్జ్ అన్నారు. ఉక్రేన్ సమస్య పరిష్కారానికి యూరోపియన్ యూనియన్–అమెరికా మధ్య ఒక సదస్సు జరిగాలని మెలోనీ ప్రతిపాదించారు. హంగేరీ ప్రధానమంత్రి విక్టర్ ఒర్బాన్ మాత్రం ట్రంప్‌ను ప్రశంసించారు. ''బలహీనులు యుద్ధం చేస్తారు, బలవంతులు శాంతికోసం నిలబడతారు, శాంతి కోసం గట్టి ప్రయత్నాలు చేస్తారు, ఈ విషయం జీర్ణం చేసుకోవడం కష్టమైనా గానీ వారు శాంతికోసమే నిలబడతారు, కృతజ్ఞతలు ట్రంప్‌గారూ..'' అని ఓర్బాన్ ఎక్స్ వేదికగా పోస్టింగ్ పెట్టారు. జెకొస్లోవేకియా అధ్యక్షుడు పీటర్ పావెల్ ఒక పోస్టింగ్ పెడుతూ గతంకంటే ఇంకా చాలా ఎక్కువ బలంగా తాము ఉక్రేన్ తరపున నిలబడతామని పేర్కొన్నారు. యూరోపియన్ యూనియన్ తన ప్రయత్నాలను మరింత ముమ్మరం చేసే సమయం ఆసన్నమైందని అన్నారు. ఎస్తోనియా విదేశాంగమంత్రి మార్గస్ త్సహక్నా మాట్లాడుతూ, యుద్ధానికి పుతిన్ ఒక్కడే ఆటంకమని, ఆయన యుద్ధం ఆపేస్తే శాంతి నెలకుంటుందని అన్నారు.

ధర్డ్ వరల్డ్ వార్‌తో జూదం అడుతున్నావ్ : ట్రంప్ కేకలు

''జెలెన్‌స్కీ అమెరికా పర్యటన, ట్రంప్‌తో వాగ్వాదం ముదిరి ముందుకు సాగితే ప్రపంచ పరిణామాల మార్పుకు కీలకఘట్టంగా మారుతుంది'' అని అంతర్జాతీయ మీడియా అంచనావేస్తున్నది. నిర్ణీత ప్రకారం శుక్రవారంనాడు ఉక్రేన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వైట్‌హౌస్‌లోని ఓవల్ కార్యాలయంలో ట్రంప్‌తో సమావేశమయ్యారు. తర్వాత ఇద్దరూ పాత్రికేయులతో ముచ్చటించారు. ఈ సమావేశంలో అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ కూడా పాల్గొన్నారు. అప్పుడే ట్రంప్–జెలెన్‌స్కీమధ్య వాగ్వాదం జరిగింది. అమెరికాతో స్నేహపూర్వకమైన దౌత్యసంబంధాలను, సహాయాన్ని కోరి వైట్‌హౌస్‌కు వచ్చిన ఒక విదేశీ ప్రభుత్వ అధినేతకు ఈ విధంగా అవమానం జరగడం, ఒక విదేశీ ప్రభుత్వాధిపతితో అమెరికా అధ్యక్షుడు అధికారిక కార్యక్రమంలో వాగ్వాదం చేయడం వందల సంవత్సరాల వైట్‌హౌస్ చరిత్రలో ఎన్నడూ జరగలేదని ఇంటర్నేషనల్ మీడియా స్పష్టం చేసింది. ''రష్యాతో యుద్ధం కొనసాగించి వేలాదిమంది మరణాలకు కారకులయ్యారు. మీరు లక్షలాదిమంది మరణాలకు అపాయం తెచ్చిపెడుతున్నారు, వారి ప్రాణాలు బలిపెడుతున్నారు. మూడో ప్రపంచ యుద్ధంతో మీరు జూదం అడుతున్నారు, మీ చర్యలు మూడో ప్రపంచయుద్ధానికి దారితీయవచ్చు. రష్యాతో శాంతి కావాలంటే మీరు రాజీ పడక తప్పదు, రష్యా ఆక్రమించుకున్న భూభాగంలో కూడా కొంత వదులుకోక తప్పదు, అనే కవిధాలుగా రాజీపడాలి, ఉక్రేన్–అమెరికా సంబంధాలలో విలువైన ఖనిజ నిక్షేపాల లిఖితపూర్వక ఒప్పందం కీలకపాత్ర వహిస్తుంది'' అని జెలెన్‌స్కీపై ట్రంప్ అరుపులు అరిచారు. ఐతే గడచిన పదేళ్ళుగా ఉక్రేన్‌ను రష్యా ఆక్రమించుకున్నప్పటినుండీ అమెరికా పెద్దగా పట్టించుకోకుండా నిర్లక్ష్యవైఖరి అనుసరించిందని, ఉక్రేన్ ఖనిజనిక్షేపాల ఒప్పందం నేపథ్యంలో తమ దేశ భద్రతకు భరోసా ఇవ్వాలనీ, యుద్ధం వల్ల ఎంత నష్టం చవిచూడాల్సి వస్తుందో అమెరికాకు మున్ముందు తెలిసిస్తుందని జెలెన్‌స్కీ చెప్పారనీ, దీనిని ట్రంప్ అవమానకరంగా భావించడంతో ఇద్దరిమధ్య వాగ్వాదం మీడియా సమక్షంలోనే అదుపు తప్పిందన్నది ప్రధాన సారాంశం. జెలెన్‌స్కీని జె.డి.వాన్స్ అడ్డుకున్నారు. మీడియా సమక్షంలో అమెరికాను అగౌరవపరచేవిధంగా మాట్లాడవద్దని చెప్పారు. ఉక్రేన్‌కు అమెరికా ఎంతో సహాయం చేస్తోందనీ, తాము సహాయం చేయకపోతే మీరు యుద్ధంలో నిలబడగలిగేవారే కాదనీ, రెండు వారాల్లోనే రష్యా యుద్ధాన్ని ముగించి ఉండేదనీ ట్రంప్ అసహనంతో అన్న

దేశానికే రోల్‌మోడల్‌గా పోలీస్ స్కూల్

● విద్యావిధానంలో కొత్త ఒరవడి తీసుకురావాలి ● ముఖ్యమంత్రి పిలుపు ● పోలీసు స్కూల్ బ్రోచర్,వెబ్‌సైట్ ఆవిష్కరణ

ప్రజాపక్షం/హైదరాబాద్ : అంతర్జాతీయ ప్రమాణాలతో పోలీసు పిల్లలకు విద్యాభ్యాసం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా పోలీసు స్కూల్‌లో అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. ఈ మేరకు బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ లో శనివారం జరిగిన కార్యాక్రమంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పోలీసు కమిషనర్ సివి ఆనంద్‌తో కలిసి స్కూల్ బ్రోచర్‌తో పాటు వెబ్‌సైట్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. పోలీసు స్కూల్ దేశానికే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దాలని..విద్యా విధానంలో కొత్త ఒరవడి తీసుకురావాలని పిలుపునిచ్చారు. క్రీడలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పోలీసు అమరుల కుటుంబాల పిల్లలకు ప్రవేశాల్లో తొలి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కాగా గత ఏడాది రంగారెడ్డి జిల్లా మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీసు స్కూల్ భవనానికి సిఎం చేసిన శంకుస్థాపనతో భవనం నిర్మాణం పూర్తయ్యింది. పోలీసు పిల్లలు అంతర్జాతీయ స్థాయిలో ఎదిగేలా నాణ్యమైన విద్యను అందించేందుకు యంగ్ ఇండియా పోలీసు స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని సివి ఆనంద్ తెలిపారు. 202526 విద్యాసంవత్సరానికి 1నుంచి5వ తరగతిలో చేరేందుకు అవకాశం కల్పించారు. ఈ స్కూల్‌లో 50 శాతం పోలీసు కుటుంబాల పిల్లలకు, మిగిలిన సీట్లను ఇతరులకు కేటాయించనున్నారు. అధికార వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చని అధికారులు సూచించారు. పూర్తి వివరాలకు 9059196161 నంబర్‌లో సంప్రదించాలని సివి ఆనంద్ సూచించారు. ఈ స్కూల్‌లో ఫీజ్ ర్యాంకు ఆధారంగా ఉంటుంది. హోంగార్డ్స్ నుండి ఎఎస్ఐ వరకు, ఎస్ఐ నుండి అదనపు ఎస్పి వరకు, ఐపిఎస్ స్థాయి అధికారుల పిల్లలకు ఫీజ్ స్ట్రక్చర్ యూనిఫామ్ సర్వీస్ సిబ్బంది పిల్లలకు, ఓపెన్ కేటగిరీ వారికి అందుబాటులో ఉండేలా రూపొందించారు. స్కూల్‌ను సిఎం ఈ నెల 31న ప్రారంభిస్తారు.

న్యాయవాదులకు ప్రత్యేక అకాడమీ ఏర్పాటు చేయాలి

ప్రభుత్వానికి ఐఎఎల్ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్ విజ్ఞప్తి

ప్రజాపక్షం /హైదరాబాద్ : రాష్ట్రంలో న్యాయవాదులకు ప్రత్యేకంగా అడ్వకేట్ అకాడమీ ఏర్పాటు చేయాలని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం హైదరాబాదులో కెవిఎల్ అధ్యక్షతన ఐఎఎల్ స్టడీ సర్కిల్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బొమ్మగాని ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఆర్ట్ ఆఫ్ క్రాస్ ఎగ్జామ్ నేషన్ అంశంపై న్యాయవాదులకు శిక్షణను ఇచ్చారు. అనంతరం ప్రభాకర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఈ దేశ సంరక్షణ, అభివృద్ధిలో ప్రజలనుఐక్యంగా నిలబెట్టి దేశ పురోభివృద్ధికి దోహదపడుతుందన్నారు. ప్రజాస్వామ్యం, సెక్యులరిజం, సమానత్వం రాజ్యాంగంలో పొందుపర్చబడిన ఈ లక్ష్యాల సాధనకు న్యాయవాదులు అంకితభావంతో పనిచేయాలని ఆయన కోరారు. న్యాయవాదులకు రానున్న బడ్జెట్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించి వారి సంక్షేమం, అభివృద్ధికి తోడ్పాటు అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా న్యాయవాదులకు అవసరమైన లైబ్రరీ ఏర్పాటు చేయడంతో పాటు కోర్టుల్లో న్యాయమూర్తులను, సిబ్బందిని, జిపి, పిపిలను నియమించాలని కోరారు. ఈ కార్యమంలో హైదరాబాదు నగర ప్రధాన కార్యదర్శి జయశ్రీనివాస్, బత్తిన రాము, ఉదయ్ శంకర్, వీరబాబు, లక్షమయ్య, నాగేశ్వర రావు, రామారావు, వెంకట్ రెడ్డి, సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

రచయిత్రులే సమాజ దిశానిర్దేశకులు

మాజీ ఎన్నికల ప్రధానకార్యదర్శి పార్థసారథి

ప్రజాపక్షం / హైదరాబాద్ : సమాజానికి దిశానిర్దేశం చెయ్యగలిగేది రచయిత్రులేనని మాజీ ఎన్నికల ప్రధానకార్యదర్శి పార్థసారథి అన్నారు. తెలంగాణ భాషా సాంస్కృతిక సౌజన్యంతో అక్షరయాన్, సీతాస్ చారిటబుల్ ట్రస్ట్, అభిజ్ఞ భారతి ఆర్గనైజేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్ రవీంద్ర భారతిలో జాతీయ సాహిత్య సదస్సు ప్రారంభించారు. ఈ సందర్భంగా నాటి తరం రచయితలు జీవన ప్రస్థానం మీద నేటితరం రచయితల పత్రాల అందజేత కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా పార్థసారథి, గౌరవ అతిథులుగా దీపికారెడ్డి, రష్మీ కండ్లెకర్, డా.ముక్తేవి భారతి, సామల రమేశ్, రాణి నల్లమోతు హాజరయ్యారు. పార్థసారథి మాట్లాడుతూ అమ్మల నుండే భాష బిడ్డకి వస్తుందని, భాష బతికేది అమ్మల వల్లేనన్నారు. అక్షరయాన్ 1500 మంది రచయిత్రుల కూటమిగా ఏర్పడి సామాజిక సేవ చేయడాన్ని కొనియాడారు. రచయిత్రులు టార్చ్ బేరర్స్ గా పనిచేస్తారని, గతంలో నిర్వహించిన ఎయిడ్స్ , కన్సూమర్, విత్తనం సదస్సులను గుర్తు చేశారు. మూడు తరాల వారసులు ఒకే కళారూపంలో ఉండటం, వారిని సత్కరించటం ఆనందంగా ఉన్నదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అరుణా సుబ్బారావు పేరడీ, భూదేవి పాటలు, జయ సూర్య బృందం వాద్య గోష్ఠి కార్యక్రమాలు ఆకట్టుకొన్నాయి.

నేడు వనపర్తికి సిఎం రేవంత్ రెడ్డి

● పాత ఇంటి యజమాని పార్వతమ్మ కుటుంబాన్ని కలవనున్న సిఎం ● బాల్య మిత్రులతో భోజనం

ప్రజాపక్షం/వనపర్తి ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదివారం వనపర్తికి రానున్న తరుణంలో తాను విద్యాభ్యాసం చేసిన వనపర్తి జ్ఞాపకాలను నెమరు వేసుకోనున్నారు. మొదట పాలిటెక్నిక్ కళాశాల వెనుక భాగంలోని మైదానంలో ఎలిప్యాడ్ దిగిన అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడ కోటీ రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. అక్కడి నుండి తాను విద్యాభ్యాసం చేసే సందర్భంలో అద్దెకు ఉన్న ఇంటి యజమానురాలు పార్వతమ్మ కుటుంబాన్ని కలిసి ముచ్చటించనున్నారు. అక్కడ తన జ్ఞాపకాలను ఆ కుటుంబంతో పంచుకున్న అనంతరం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి తనతో పాటు విద్యాభ్యాసం చేసిన మిత్రులు ఇతర స్నేహితులు వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి వారితో పాటు ముఖ్యమంత్రి భోజనం చేయనున్నారు. అనంతరం పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో పాల్గొని హైదరాబాద్‌కు బయలుదేరనున్నారు.

మాది అక్కా తమ్ముళ్ల బంధం : పార్వతమ్మ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన రెండవ తరగతి నుండి 12వ తరగతి వరకు తన ఇంట్లోనే ఉండి విద్యాభ్యాసం చేయడం తనకు ఎంతో గర్వకారణంగా ఉందని ఇంటి యజమాని పార్వతమ్మ తెలిపారు. తన ఇంట్లో అద్దెకు ఉన్న ఏనాడు ఇతర కుటుంబ సభ్యునిగా తాను చూడలేదని, తన సొంత తమ్మునిగా చూసుకున్నానని ఆమె అన్నారు. మా ఇంట్లో ఉండి చదివిన వ్యక్తి ముఖ్యమంత్రి అయ్యాక కూడా మా కుటుంబాన్ని గుర్తించుకుని వనపర్తికి వచ్చిన సందర్భంగా మా ఇంటికి రావడం ఎంతో ఆనందకరంగా ఉందని కళ్లలో నీళ్లు నింపుకొని పార్వతమ్మ అన్నారు. ఎంత ఎత్తుకు ఎదిగిన మా తమ్ముడు పాత జ్ఞాపకాలను మరువలేదని ఆమె అన్నారు. ముఖ్యమంత్రి మా ఇంటికి వచ్చిన రోజు శుభ దినమని, పండుగ రోజు అని ఆమె అన్నారు. నా జన్మకు ఇది చాలు అని అన్నారు.

ముఖ్యమంత్రితో భోజనం చేయడం అదృష్టం: స్నేహితులు

ముఖ్యమంత్రి అయ్యాక ఎనుముల రేవంత్ రెడ్డి వనపర్తికి వచ్చిన సందర్భంగా తమతో కలిసి భోజనం చేయడం మా అదృష్టంగా భావిస్తున్నామని బాల్య మిత్రులు అన్నారు. వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపనల్లో భాగంగా ఆదివారం వనపర్తికి రానున్న ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి తన మిత్రుల బృందాన్ని కలిసి వారితో ముచ్చటించి అనంతరం విందు ఆరగించనున్నారు. విషయం తెలిసిన నాటి నుండి మిత్రులందరూ ఆనందంలో మునిగి తేలుతున్నారు.

మంచిర్యాలలో 4 నుంచి 6 వరకు కళాకారుల రాష్ట్రస్థాయి శిక్షణ శిబిరం

ప్రజానాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా

ప్రజాపక్షం /హైదరాబాద్ : తెలంగాణ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో ఈనెల 4 నుంచి 6 వ తేదీ వరకు మూడు రోజుల పాటు మంచిర్యాలలో రాష్ట్ర స్థాయి కళాకారుల శిక్షణా శిబిరం నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా తెలిపారు. ఈనెల 4వ తేదీన మంచిర్యాలలోని నర్సయ్య భవనంలో శిక్షణ శిబిరంప్రారంభం అవుతుందన్నారు. శనివారం హైదరాబాద్‌లో తెలంగాణ ప్రజా నాట్యమండలి రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు కె. శ్రీనివాస్, ఉప్పలయ్య, లక్ష్మీ నారాయణ, నళిని తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లె నర్సింహ్మా మాట్లాడుతూ ఈ శిక్షణ శిబిరంలో సాంస్కృతిక రంగం సమస్యలు పరిష్కార మార్గాలు, ప్రజా సమస్యలపై పాటలు ,నాటికలు కళారూపాలు వంటి విభిన్న రకాలుగా కళారంగంలో అనుభవం ఉన్న కళాకారులకు ప్రత్యేక శిక్షణా ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రతి జిల్లా నుండి ప్రాతినిధ్యం తగ్గకుండా ,ఎంపిక చేసిన కళాకారులందరూ శిబి రంలో పాల్గొని విజయవంతం చేయలని కోరారు.

సమాజంలో క్రియాశీలకంగా మారిన సోషల్ మీడియా

తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్ : సోషల్ మీడియా సమాజంలో క్రియాశీలకంగా మారిందని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ నాంపల్లిలోని చాపెల్ రోడ్డులో అకాడమీ భవనంలో తెలంగాణ మీడియా అకాడమీ సామాజిక మాధ్యమాలు (సోషల్ మీడియా)పై శనివారం ఒక్క రోజు శిక్షణా తరగతులు నిర్వహించారు. మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సోషల్ మీడియా అత్యంత ప్రాధాన్యత కలిగిందన్నారు. రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి 60 మంది సోషల్ మీడియా జర్నలిస్ట్‌లు తరగతులకు హాజరయ్యారు. ఈ శిక్షణ తరగతులలో ప్రముఖ మీడియా నిపుణులు మాడభూషి శ్రీధర్, సమాచార హక్కు చట్టం 2005 ఉపయోగాలను వివరించారు. సీనియర్ జర్నలిస్టు, ఎడిటర్ కె.శ్రీనివాస్ భాష దోషాలు అనే అంశంపై ప్రసంగించారు. ఉడుముల సుధాకర్ రెడ్డి డిజిటల్ మీడియాలో వాస్తవాలు ధృవీకరణ అనే అంశంపై ప్రసంగిస్తూ డిజిటల్ టూల్స్ ఉపయోగాలపై అవగాహన కల్పించారు. సీనియర్ జర్నలిస్టు గోవింద రెడ్డి నేర వార్తలు అనే అంశంపై బోధించారు. ముగింపు కార్యక్రమంలో గౌరవ అతిథిగా పాల్గొన్న సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి సామాజి క పద్ధతులు, వ్యవసాయ, ఆర్థిక, భూ ములు, నదులు, అటవీ ఉత్పత్తులు తదితర అంశాలను విశ్లేశిస్తూ సమగ్రంగా వివరించారు. అకాడమి చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి జర్నలిజం చట్టాలు వృత్తి ప్రమాణాలు అనే అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మీడియా అకాడమీ కార్యదర్శి నాగులపల్లి వేంకటేశ్వర రావు, తెలంగాణ సోషల్ మీడియా ఫోరం కన్వీనర్ కరుణాకర్ దేశాయ్ తదితరులు పాల్గొన్నారు.

గల్ఫ్ మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా: సిఎం ఆదేశం

ప్రజాపక్షం/హైదరాబాద్ : గల్ఫ్‌లో మృతి చెందిన 113 మంది కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా చెల్లింపులకు తక్షణమే నిధులను విడుదల చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఆర్థిక శాఖ కార్యదర్శి రామక్రిష్ణా రావును ఆదేశించినట్లు తెలంగాణ ఖనిజాభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ అనిల్ ఈరవత్రి ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఖనిజాభివృద్ధి శాఖ సమీక్ష సందర్భంగా అనిల్ ఈరవత్రి గల్ఫ్ ఎక్స్ గ్రేషియా విషయాన్ని సిఎం దృష్టికి తీసికెళ్లారు. దీంతో వెంటనే స్పందించిన సిఎం రేవంత్ రెడ్డి నిధుల విడుదలకు ఆదేశాలిచ్చినట్లు ఆయన వెల్లడించారు.

కేంద్ర ప్రభుత్వం నల్లచట్టాలను పూర్తిగా రద్దు చేయాలి

రాష్ట్ర తెలంగాణ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ

ప్రజాపక్షం/యాదగిరిగుట్ట : కేంద్ర ప్రభుత్వం పెట్టే నల్ల చట్టాలను పూర్తిగా రద్దు చేయాలని రాష్ట్ర తెలంగాణ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ అన్నారు. తెలంగాణ రైతు సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా మూడో మహాసభ యాదరిగుట్ట మండలం ధర్మారెడ్డి గూడెం గ్రామ చౌరస్తాలో జక్క దయాకర్ రెడ్డి, ఎలగందుల అంజయ్య, ఉప్పల కొమురయ్యల అధ్యక్ష వర్గంగా ఈ మహాసభ నిర్వహించారు. ఈ మహా సభకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర తెలంగాణ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ హాజరై మాట్లాడుతూ కేంద్రంలో ఉన్నటువంటి ప్రధాని నరేంద్ర మోడీ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మారి రైతు వ్యతిరేక మూడు చట్టాలు తేవడం వలన 750 మంది రైతులు చనిపోయారని చెప్పారు. ఇటువంటి నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతు ఉద్యమాలు పెద్ద ఎత్తున చేయాల్సిన అవసరం ఉందన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు రాక రైతులకు సబ్సిలపై విత్తనాలు, ఎరువులు ఇవ్వడంలో ప్రభుత్వాలు విఫలము చెందాయని తెలిపారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నకు పంటలు చేతికి రాక అతివృష్టి అనావృష్టి పేరుతో అనేక ఇబ్బందులు పడుతూ ఆత్మహత్యలు చేసుకునేటువంటి దౌర్భాగ్య పరిస్థితి ఈ దేశంలో కొనసాగుతుందని చెప్పారు. పండించిన ధాన్యం చేతికి వచ్చిన తర్వాత అమ్మగానే చేతికి డబ్బు వచ్చే విధంగా చట్టాలు చేయాలని చెప్పారు. 2006–07లో స్వామినాథన్ కమిటీ సిఫారసు మేరకు పంటకు మద్దతు ధర నిర్ణయించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యానికి ఇస్తున్న రూ.500 బోనస్ దొడ్డు వడ్లకు కూడా ఇవ్వాలని కోరారు. ఈ మహా సభలో సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొల్లూరి రాజయ్య, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, సత్యనారాయణ, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి బండి జంగమ్మ, బిసి హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏశాల అశోక్, కళ్ళెం కృష్ణ, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి చెక్క వెంకటేష్, ఏఐటియుసి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గోరేటి రాములు, ఇమ్రాన్ మండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్, మండల సహాయ కార్యదర్శి పేరబోయిన మహేందర్, గీతా పని వాళ్ళ సంఘం నాయకులు బబ్బూరి శ్రీదర్, పేరబోయిన పెంటయ్య, బంగారి, గోపగాని రాజు, మొగ్గం రాజు, నిమ్మ తోట బిక్షపతి, హేమలత, చిగుళ్ల లింగం, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుంచి తీన్మార్ మల్లన్న సస్పెన్షన్

ప్రజాపక్షం /హైదరాబాద్ : ఎంఎల్‌సి చింతపండు నవీన్ (తీన్మార్ మల్లన్న)ను కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ జి.చిన్నారెడ్డి శనివారం సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎంఎల్‌సి చింతపండు నవీన్ (తీన్మార్ మల్లన) పదే పదే పార్టీపై, ప్రభుత్వంపై విమర్శలు చేయడంతో గత నెల 12 లోపు వివరణ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ సంఘం నోటీసులు జారీ చేసింది. అయితే ఆయన స్పందించకపోగా పార్టీపై, ప్రభుత్వంపై సోషల్ మీడియా వేదికగా విమర్శలను గుప్పిస్తుండడంతో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలను పరిగణలోకి తీసుకునితీన్మార్ మల్లన్నను తక్షణమే పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లుగా సస్పెన్షన్ ఉత్తర్వల్లో పార్టీ క్రమశిక్షణా కమిటీ చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డి పేర్కొన్నారు. ఈ అంశంపై స్పందించిన టిపిసిసి అధ్యక్షులు, ఎంఎంలొసి బి.మహేష్‌కుమార్ ఎంఎలొసి తీన్మార్ మల్లన్న విషయంలో ఎఐసిసినే నిర్ణయం తీసుకుందన్నారు. పార్టీ అధినేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేశామని వివరణ ఇచ్చారు. పార్టీకి వ్యతిరేకంగా వ్యహరించే వారికి ఇది ఒక హెచ్చరిక అన్నారు. భవిష్యత్తులో కూడా ఎవరైనా పార్టీ లైన్ దాటితే చర్యలు తప్పవని మహేశ్‌కుమార్ గౌడ్ హెచ్చరించారు.

ఆ బాధ్యత కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, ఎంపి ఈటల రాజేందర్‌లదే

ప్రజాపక్షం /హైదరాబాద్: వెనుకబడిన తరగతులకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం పొందే విధంగా చూడాల్సిన బాధ్యత కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, ఎంపి ఈటల రాజేందర్‌లదేనని టిపిపిసి అధికార ప్రతినిధి చనగాని దయాకర్ అన్నారు. పార్లమెంట్‌లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందకపోతే వారిని తెలంగాణలో తిరగనివ్వబోమని ఆయన హెచ్చరించారు. గాంధీభవన్‌లో శనివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం బిసి కులగణన పూర్తి చేసి 42 శాతం రిజర్వేషన్ల అమలుకు త్వరలోనే చట్టం తీసుకురానుందన్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం ఆమోదించి కేంద్రానికి పంపించిందన్నారు.తెలంగాణలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా బిజెపి అడ్డుపడితే తెలంగాణలో బిసిలకు ద్రోహం చేసినట్లేనని అన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో తెలంగాణ లో సామాజిక న్యాయం అమలుకు కృషి చేస్తున్న తరుణంలో అన్ని పార్టీలు కలిసిరావాలని ఆయన కోరారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో మున్నూరుకాపు నేతలకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలి

వివిధ రాజకీయ పార్టీల మున్నూరు కాపుల విజ్ఞప్తి

ప్రజాపక్షం/హైదరాబాద్ : రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంలో మున్నూరుకాపు నేతలకు తగిన ప్రాధాన్యత ఇవ్వడంలేదని వివిధ రాజకీయ పార్టీల మున్నూరుకాపు ముఖ్య నాయకులు అసంతృప్తి వ్యక్తం చేశారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలలో మున్నూరుకాపులకు దక్కిన ప్రాధాన్యత కాంగ్రెస్‌లో కరువైందని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి రాష్ట్ర ప్రభుత్వంలో మున్నూరు కాపులకు మంత్రి పదవి లేకుండా లేదని, ఇప్పటి రేవంత్‌రెడ్డి మంత్రివర్గంలో మున్నూరుకాపులకు మంత్రివర్గంలో స్థానం కలిపించాలని స మావేశంలో సభ్యులు విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ తీసుకుని, త్వరలో హైదరాబాద్ మహానగరంలో భారీ బహిరంగసభ జరపాలని తీర్మానం చేశారు. వివిధ రాజకీయ పార్టీల మున్నూరుకాపు ముఖ్య నాయకుల సమావేశం మాజీ మంత్రి, మాజీ పార్లమెంట్ సభ్యులు వి.హనుమంతరావు నివాసంలో శనివారం జరిగింది. సమావేశంలో కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన మన్నూరు కాపు నాయకులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ తీర్మానించారు. 42 శాతం స్థానిక సంస్థలలో రిజర్వేషన్ కల్పించే బిల్లు కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని, పార్లమెంట్‌లో బిల్లు ఆమోదం పొందేందుకు కాంగ్రెస్ పార్టీ పోరాట చేయాలని నిర్ణయించారు. బిసిల గణనలో మున్నూరుకాపులు తీవ్రంగా నష్టపోయారని, కుల గణన సరిగ్గా జరగలేదని, లెక్కలను సరిచేయాలని కోరారు. మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో త్వరలో హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాలతో పాటు ఇంకా కొన్ని నియోజకవర్గాలలో ప్రాథమిక సర్వే నిర్వహించి, రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పిస్తామన్నారు. మున్నూరుకాపులకు కొకపేటలో ఇచ్చిన ఆత్మ గౌరవ భవన నిర్మాణానికి రూ.10 కోట్ల నిధులు వెంటనే విడుదల చేసి, భవన నిర్మాణానికి తొడ్పాటు అందించాలని కోరారు. కాచిగూడ మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహం ట్రస్ట్ బోర్డును ప్రభుత్వం దేవాదాయ ధర్మాదాయ శాఖ నుండి విడుదల చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మున్నూరుకాపు కార్పొరేషన్‌కు నిధులు విడుదల చేసి, చైర్మన్ నియామకం జరపాలన్నారు.

కమిటీ ఏర్పాటు : వి.హనుమంతరావు చైర్మన్‌గా, డాక్టర్ కె. కేశవరావు సలహాదారులుగా ఒక కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీలో బిజెపి నుంచి రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్, సి.విఠల్, మీసాల చంద్రయ్య, బుక్క వేణు గోపాల్, ఆకుల విజయ, బిఆర్ఎస్ నుండి రాజ్యసభ సభ్యులు వద్ది రాజు రవిచంద్ర, మాజీ మంత్రి, ఎంఎల్ఎ గంగుల కమలాకర్, మాజీ మంత్రి జోగు రామన్న, మాజీ ఎంఎల్ఎ బాజీ రెడ్డి గోవర్ధన్, కాంగ్రెస్ నుండి నేతి విద్యాసాగర్, దానం నాగేందర్, ఆకుల లలిత, గాలి అనిల్, బొంతు రామ్మోహన్, బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, కాసుల బాలరాజు, సత్తు మల్లేషం ఉన్నారు. కాగా కమిటీ కోఆర్డినేటర్లుగా వి.ప్రకాష్, బొంతు రామ్మోహన్, సర్దార్ పుటం పురుషోత్తమ రావు, రౌతు కనకయ్య, బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, కొండా దేవయ్య ఉన్నారు.

ప్రారంభమైన రంజాన్ మాసం

ప్రజాపక్షం/హైదరాబాద్: ముస్లింలకు పవిత్రమైన పండుగ రంజాన్. రంజాన్ మాసం శనివారం నుంచి ప్రారంభైనట్లు మత పెద్దలు ప్రకటించారు. రంజాన్ మాసం ప్రారంభం కావడంతో ముఖ్యంగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో రహదారులన్ని ఒక్కసారిగా రద్దీగా మారాయి. ముఖ్యంగా ప్రార్థనా మందిరాలు, మార్కెట్ల వద్ద ఒక్కసారిగా మరింత రద్దీ పెరిగింది. రంజాన్ మాసం ముస్లింలకు అత్యంత పవిత్రమైన మాసం. ఇది ఇస్లామిక్ క్యాలెండర్లో తొమ్మిదవ నెల. రంజాన్ నెలలో ముస్లింలు ఉపవాసం ఉంటారు, ప్రార్థనలు చేస్తారు, దానధర్మాలు చేస్తారు. ఈ నెలలో ఖురాన్ అవతరించిందని ముస్లింలు నమ్ముతారు.

రంజాన్ నెల ప్రాముఖ్యత..

రంజాన్ నెలలో సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు ఆహారం, నీరు తీసుకోకుండా ఉపవాసం ఉంటారు. ఉపవాసం స్వీయ నియంత్రణ, ఓర్పు, దేవుని పట్ల భక్తిని పెంపొందించడానికి సహాయపడుతుంది. ఇది పేదవారి ఆకలి బాధను అర్థం చేసుకో వడానికి, వారి పట్ల కరుణ చూపడానికి సహాయపడుతుంది.

నమాజ్ ప్రార్థనలు..

రంజాన్ నెలలో ముస్లింలు ఎక్కువ సమయం ప్రార్థనలు చేస్తారు. ఖురాన్ పఠనం, తరావీహ్ వంటి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు.ఇవి దేవునితో అనుబంధాన్ని పెంచుకోవడానికి, ఆధ్యాత్మికంగా బలపడటానికి సహాయపడతాయి.

దానధర్మాలు (జకాత్)..

రంజాన్ నెలలో పేదవారికి, అవసరమైన వారికి దానధర్మాలు చేయడం చాలా ముఖ్యం.జకాత్ అనేది ఇస్లాంలోని ఐదు మూలస్తంభాలలో ఒకటి. ఇది సమాజంలో పేదరికాన్ని తగ్గించడానికి, సమానత్వాన్ని పెంపొందించడానికి సహాయ పడుతుంది.

దానధర్మాలు ఎందుకు చేస్తారు..

దానధర్మాలు చేయడం ద్వారా పేదవారికి సహాయం చేయవచ్చు. ఇది సమాజంలో పేదరికాన్నితగ్గించ డానికి సహాయపడుతుంది. దానం చేయడం ద్వారా దేవుని అనుగ్రహం

సోషల్ మీడియా ప్రభావం..



ఇప్పుడు ఎక్కడ చూసినా సోషల్ మీడియా హవా నడుస్తున్నది. వ్యక్తులేకాదు... జంతువులు, ప్రాంతాలు, కట్టడాలు కూడా హఠాత్తుగా ప్రాధాన్యతను సంతరించుకుంటున్నాయి. చైనాలోని అతి పొడవైన యాంగ్జీ నది ఒడ్డున గల ఓ పర్వతం ఫొటో, వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నది. 'పప్పీహెడ్' పర్వత ప్రాంతం టూరిస్ట్ అట్రాక్షన్‌గా మారిపోయింది. హుబే ప్రావిన్స్‌లోని ఇచాంగ్ నగరంలో ఈ పర్వతం ఉంది. దూరం నుంచి చూస్తే ఇది కుక్కతల మాదిరి కనిపిస్తుంది. దాని ముక్కు నీటిలో ఉన్నట్టు గమనించిన షాంఘైకు చెందిన డిజైనర్ గువో కింగ్షాన్, ఆ ఫొటోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. కుక్కపిల్ల తల మాదిరి కనిపించే అత్యంత సుందరమైన పర్వతం అంటూ ఒక వీడియో కూడా జత చేశాడు. దీనికి కేవలం పది రోజుల్లోనే 1,20,000 లైక్‌లు వచ్చా యి. 'చైనీస్ ఫర్ పప్పీ మౌంటైన్' అనే హ్యాష్ ట్యాగ్ అత్యంత ప్రాచుర్యాన్ని సంపాదించి, మిలియన్ల వీక్షణలను పొందింది. 'ఆ కుక్కపిల్ల భంగిమ నీరు తాగుతున్నట్లుగా లేదా చేపలను చూస్తున్నట్లుగా ఉంది. అది యాంగ్జీ నదిని నిశ్శబ్దంగా రక్షిస్తున్నట్లుగా కూడా కనిపిస్తోంది' అని అతను వివరణ కూడా ఇచ్చాడు. కింగ్షాన్ పోస్ట్ తర్వాత, చాలామంది అదే ప్రదేశంలో ఇప్పటికే తీసిన ఫోటోలను షేర్ చేశారు. అయితే, ఆ పర్వతానికి ఉన్న కుక్కలాంటి లక్షణాలను తాము ఎప్పుడూ గమనించలేదని చాలామంది వ్యాఖ్యానించారు. మరికొందరు గత కొన్ని సంవత్సరాల్లో రూపాంతరం చెందిందని పేర్కొన్నారు. కొందరు ఆ పర్వతాన్ని తమ తమ కుక్కపిల్లలతో పోలుస్తూ ఫొటోలు పెడుతున్నారు. మొత్తం మీద 'పప్పీ మౌంటెన్' ఇప్పుడు అందరినీ ఆకర్షిస్తున్న టూరిస్ట్ కేంద్రంగా మారిపోయింది.

సందడి చేస్తున్న 'నోవా'

బెల్జియంలోని పైరి డైజా జూలో తెల్ల ఖడ్గమృగం పిల్ల 'నోవా' సందడి చేస్తూ, సందర్శకులను ఆకట్టుకుంటున్నది. తల్లి ఎల్లీతో కలిసి ఎగురుతూ, ఉల్లాసంగా ఆడుతూ కనువిందు చేస్తున్నది. జనవరి 2న జన్మించిన ఈ అరుదైన తెల్ల ఖడ్గమృగం (వైట్ రైనో సర్)ను తొలుత అత్యంత సురక్షితమైన ప్రదేశంలో పెంచాల్సి వచ్చింది. తెల్ల ఖడ్గమృగాల సంఖ్య గణనీయంగా తగ్గుతూ, ఇప్పుడు సింగిల్ డిజిట్‌కు చేరుకున్న కారణంగా, జూ అధికారులు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకున్నారు. సుమారు ఏడు వారాలు 'నోవా'ను కాపాడిన అధికారులు, దానిని సందర్శకుల కోసం బయటకు వదిలారు. దీనితో 'నోవా' తెగ సందడి చేస్తున్నది. కాగా, తెల్ల ఖడ్గమృగాలు తగ్గుతుండగా, ఇన్‌విట్రో ఫెర్టిలైజేషన్ (ఐవిఎఫ్) ప్రక్రియ ద్వారా వీటి సంఖ్యను పెంచే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ జాతిని రక్షించడానికి అత్యాధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్నారు.

కొరవడిన క్రీడాస్ఫూర్తి

దేశంలో మత బీజాలు క్రమంగా వేళ్లూనుకుంటున్నాయి. రాజకీయాలతోగానీ, మత విశ్వాసాలతోగానీ ఎలాంటి సంబంధం లేని క్రీడలను కూడా ఈ రొంపిలోకి లాగుతున్నారు. భారత్, పాకిస్తాన్ జట్ల మధ్య దుబాయ్ వేదికగా గత ఆదివారం (ఫిబ్రవరి 23) జరిగిన చాంపియన్స్ ట్రోఫీ లీగ్ మ్యాచ్‌ని ప్రపంచవ్యాప్తంగా క్రీడాభిమానులు ఆసక్తిగా తిలకించారు. అయితే, మహారాష్ట్రలోని మల్వాన్‌లో క్రీడాస్ఫూర్తి కొరవడిన కొంతమంది మతవాదులు ఓ 15 ఏళ్ల బాలుడిపై దాడి చేసి, గాయపరిచారు. పాకిస్తాన్ జట్టును ప్రశంసించాడన్న అభియోగంమీద అతనిపై విశ్వహిందూ పరిషత్ కార్యకర్త సచిన్ వరద్కర్, మరికొంతమంది దాడి చేశారు. 'ది వైర్' కథనం ప్రకారం, ఆ బాలుడు పాకిస్తాన్ జట్టుకు అనుకూలంగా మాట్లాడినట్టు వరద్కర్ చెప్పడమే తప్ప, సాక్ష్యాధారాలు ఏవీ లేవు. ఒకవేళ నిజంగానే పాక్ జట్టు ఆటను ప్రశంసించినా, అందులో తప్పు లేదు. క్రీడలు ఆస్వాదించాలేగానీ, దేశం .. ప్రాంతం.. మతం రంగులను అద్దకూడదు. భారత్‌ను మత రాజ్యంగా మార్చడానికి సాగుతున్న ప్రయత్నాల్లో భాగంగా ఈ ఘటనను చూడాలి. అప్రమత్తం కావాలి. లేకపోతే, ప్రజాస్వామ్య వ్యవస్థకు అర్థం లేదు.

డాలర్ దొంగ!

అమెరికాలోని నార్త్ కరొలినా రాష్ట్రం, గాస్టోనియాలో 2011జూన్ 9న బ్యాంక్ దొంగతనం జరిగింది. జేమ్స్ వెరోన్ అనే వ్యక్తి బ్యాంక్‌లోకి చొరబడి క్యాషియర్‌ను బెదిరించాడు. అయితే, అతను కేవలం ఒక డాలర్ మాత్రమే తీసుకోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. అంతేకాదు, డాలర్ దొంగతనం చేసిన తర్వాత, బ్యాంక్ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేసే వరకూ ఓపిగ్గా అక్కడే ఉన్నాడు. బ్యాంక్ అధికారులతోపాటు అతను కూడా పోలీసుల రాకకోసం ఎదురుచూశాడు. అరెస్టు చేస్తే, ఎలాంటి ప్రతిఘటన లేకుండా వారి వెంట వెళ్లాడు. విచారణలో అతను వెల్లడించిన నిజం అందరి గుండెలను పిండేస్తుంది. అనారోగ్యంతో బాధపడుతున్న వెరోన్‌కు చికిత్స చేయించుకునే స్తోమత లేదు. ఒకపూట తిని, మరోపూట పస్తులుండడం అలవాటైన అతను, తరచు వేధిస్తున్న అనారోగ్య సమస్యలతో సతమతమయ్యాడు. ఏదైనా నేరంచేసి అరెస్టయితే, జైలులో ఉన్నందుకు వైద్య పరీక్షలు, చికిత్స ఉచితంగా లభిస్తాయన్న ఒకే ఒక ఆశతో అతను బ్యాంక్‌లో దొంగతనానికి పాల్పడడ్డాడు. అభివృద్ధి చెందిన అమెరికాలో పేదరికం ఏ స్థాయిలో ఉందో, వైద్యం ఎంత ఖరీదైనదో ఈ ఘటన స్పష్టం చేస్తుంది.

కుక్కపిల్లలతో పరార్..

అమెరికాలోని కొలరాడో రాష్ట్రం, డెన్వెర్‌లో ఒక దొంగ అద్భుత నటన ప్రదర్శించి అందరి దృష్టినీ మళ్లించగా, మరో ఇద్దరు వ్యక్తులు రెండు కుక్కపిల్లలతో పరారయ్యారు. అపహో కౌంటీ షరీఫ్ కథనం ప్రకారం, స్థానికంగా ఒక పెట్ స్టోర్‌లోకి ముగ్గురు వ్యక్తులు వచ్చారు. ఒకొక్కటీ 4,299 డాలర్లు విలువ చేసే కుక్కపిల్లల గురించి వివరాలు అడుగుతూ, వాటిని కొంటున్న వారిలా ఫోజులు కొట్టారు. వారిలో ఒక వ్యక్తి హఠాత్తుగా కిందపడి, మూర్ఛ వచ్చినట్టు గిలగిలా కొట్టుకోవడం ప్రారంభించాడు. దీనితో స్టోర్స్‌లోని అందరూ అతనికి సాయం చేయడానికి ప్రయత్నించారు. అదే సమయంలో మిగతా ఇద్దరూ ఒక బోనును తెరిచి, అందులో ఉన్న రెండు కుక్కపిల్లలను తీసుకొని పారిపోయారు. అడ్డుకోవడానికి ఒకరిద్దరు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. మూర్ఛ వచ్చినట్టు నటించిన వ్యక్తి చల్లగా జారుకునేలోపు, పెట్ స్టోర్ సిబ్బంది అతనిని పట్టుకొని పోలీసులకు అప్పగించారు. ఈ ఘటన జరిగిన నాలుగు రోజుల తర్వాత, ఒక మహిళ దొంగతనానికి గురైన రెండు కుక్కపిల్లల్లో ఒకదానిని స్టోర్‌లో అప్పగించింది.

బిఎస్ఎస్ మైత్రేయి

ఏమి జరగబోతోంది!

ప్రజాపక్షం
02-03-2025, ఆదివారం

ఉక్రేన్ అధ్యక్షుడు వి.జెలెన్‌స్కీ శుక్రవారం షెడ్యూలు ప్రకారం వైట్‌హౌస్‌లో అధ్యక్షుడు ట్రంప్‌ను కలుసుకున్నాడు. ఉపాధ్యక్షుడు జె.డి. వాన్స్ కూడా పాల్గొన్నారు. తమ యుద్ధరుణం తీర్చే మార్గంగా ఉక్రేన్‌లోని అరుదైన భూగర్భ ఖనిజాలను అమెరికాకు ఇచ్చే ఒప్పందంపై సంతకం చేయటం జెలెన్‌స్కీకి నిర్దేశించిన కార్యక్రమం. అయితే ట్రంప్ అధికారం చేబట్టిన రోజు నుంచి ఉక్రేన్–రష్యా యుద్ధం పరిసమాప్తికై శాంతి ఒప్పందంకోసం ఆయన చేస్తున్న ప్రయత్నాలు, ఆ క్రమంలో ముందుగా రష్యాతో స్థూల అంగీకారానికి వచ్చి రష్యాకు ప్రయోజనకారిగా ట్రంప్ వ్యవహరిస్తున్నారని ఉక్రేన్, యూరోపియన్ యూనియన్ నాయకులు ఆరోపణలు చేయటం, ఉక్రేన్, ఇ.యు. ప్రతినిధులు లేకుండానే రియాద్‌లో అమెరికా – రష్యా విదేశాంగ మంత్రుల చర్చలు – మొత్తంమీద యుఎస్ – ఇయు మధ్య 80 ఏళ్లుగా పెనవేసుకున్న బంధంలో పొరపొచ్చాలు తీవ్రతరం చేసింది. ఈ ఉద్రిక్త దౌత్య వాతావరణంలో జెలెన్ స్కీ ట్రంప్‌ను కలుసుకోవటానికి చారిత్రిక ప్రాధాన్యత ఉంది. ఇప్పుడావాతారణం చెడింది. ట్రంప్ – జెలెన్‌స్కీ వైట్‌హౌస్ సమావేశం ప్రత్యక్ష ప్రసారాన్ని ఆసక్తిగల ప్రపంచ నాయకులు, ప్రజలు ఉత్సుకతతో చూస్తుండగా ఆ ఇరువురు మాటలుమీరటం, ట్రంప్ హెచ్చరికలను లెక్కచేయకుండా జెలెన్‌స్కీ ఆదరాబాదరా నిష్క్రమించటం యు.ఎస్–ఇ.యు సంబంధాల్లో మంటలు రగిల్చింది. జెలెన్‌స్కీ ఒప్పందంపై సంతకం చేయకుండానే వెళ్లిపోయారు. వాన్స్ అన్నట్లుగా అధ్యక్షుడికిది అవమానకరం. ఇ.యులోని ట్రంప్ వ్యతిరేక నాయకులు ఆదివారం అత్యవసరంగా సమావేశమవుతున్నారు. వారంతా ఉక్రేన్‌కు అండగా ఉన్నారు. రష్యాను ''దురాక్రమణదారు''గా పేర్కొంటూ అది ఆక్రమించిన ఉక్రేన్ భూభాగాలన్నిటినీ ఖాళీచేసి వెళ్లాలన్నది ఈ నేతల వైఖరి. ఉక్రేన్‌కు నాటోలో, ఇయులో సభ్యత్వ డిమాండ్‌ను అమెరికా తిరస్కరిస్తుండగా, ఇ.యు. బలపరుస్తున్నది. పెద్ద బెటాలియన్‌తో ఢిల్లీ వచ్చిన ఇ.యు. కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లెయెన్ ప్రధాని మోదీకి ఇతర అంశాలతోపాటు ఉక్రేన్‌పై ఉద్బోధ చేశారు. ఇబ్బందికరంగా ఉన్న తన 'ప్రియ మిత్రుడి' వైఖరి మోదీకి కూడా పరీక్ష పెడుతోంది.

''ఉక్రేన్ యూరప్‌లో ఉంది. దానికి అండగా ఉన్నామంటున్న'' ఇ.యు. నేతల్లో కొందరు ''డోనాల్డ్ ట్రంప్‌పై ఆధారపడకుండా స్వేచ్ఛా ప్రపంచానికి కొత్త నాయకుణ్ణి ఎంచుకోవలసిన సమయం వచ్చిందని'' అంటున్నారు. ట్రంప్, వాన్స్‌లు ఉక్రేన్ దేశాధ్యక్షుడు జెలెన్‌స్కీని అవమానించిన తీరును ప్రస్తావిస్తూ, ఏ సమస్యపైనైనా ట్రంప్‌ను వ్యతిరేకించే మరే ఇతర యూరోపియన్ నాయకుడికి ఇదే జరుగుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఆక్రమిత ప్రాంతాల నుంచి రష్యా వైదొలగటం, ఉక్రేన్ భద్రతకు అమెరికా హామీలు ఇవ్వటం జెలెన్‌స్కీ డిమాండ్. ఇ.యు.మొత్తంగా ఉక్రేన్ కొమ్ముగాయటం ట్రంప్‌కు నచ్చని విషయం. వారి అండచూసుకుని జెలెన్‌స్కీ యుద్ధాన్ని ఈ స్థితికి తెచ్చారని, శాంతిని నిరాకరించటం ద్వారా అతడు మూడవ ప్రపంచ యుద్ధం కోరుకుంటున్నాడన్నది 'ఆ నియంత'పై ట్రంప్ ఆరోపణ.

బ్రిటీష్ ప్రధాని కీర్ స్టార్మర్ గురువారం ట్రంప్‌ను కలుసుకున్నారు. ఉక్రేన్‌పై ట్రంప్ ప్రస్తుత వైఖరిని మార్చేందుకు ఆయన చేసిన ప్రయత్నం ఫలించలేదు. శాశ్వత శాంతికోసం బ్రిటన్ ఉక్రేన్‌ను బలపరుస్తుందన్నారు. ఫ్రెంచి అధ్యక్షుడు ఇమాన్యుల్ మాక్రాన్ ఉక్రేన్‌కు ఫ్రెంచి అండదండ ప్రకటించారు. జర్మనీ మాజీ నాయకుడు ఒలాఫ్ స్కోల్జ్, ఇంకా నార్వే, డెన్మార్క్, స్పెయిన్, పోర్చుగల్ నేత లు జెలెన్ స్కీ వైఖరికి తోడ్పాటు ప్రకటించారు.

నాటో, ఇ.యు.దేశాల రక్షణ బడ్జెట్‌ల పెంపుదల, వాణిజ్య సుంకాలు విషయంలో యు.ఎస్ – ఇ.యు సంబంధాలు భగ్గుమంటున్న నేపథ్యంలో యూరప్ నేతల వ్యాఖ్యలు, వైఖరులు కొత్తేమీ కాదు. అయితే ఉక్రేన్ ఏమి చేయబోతుందన్నదే ప్రశ్న. ఉపాధ్యక్షుడు వాన్స్ కోరినట్లు తాను ట్రంప్‌కు క్షమాపణ చెప్పబోనని అన్న జెలెన్ స్కీ, తాను మరోమారు సమావేశానికి సిద్ధమని చెప్పారు.

అయితే యూరప్ నాయకులు ట్రంప్‌కు వ్యతిరేకంగా, తనకు అండగా ఎంత సాహసోపేత ప్రకటనలు చేసినా, అమెరికా ఉక్రేన్ కు ఆయుధ సరఫరాలు నిలుపుచేస్తే, తనను బహిష్కరిస్తే దాని పర్యవసానమేమిటో జెలెన్‌స్కీకి తెలుసు. అందువల్ల ట్రంప్ అనుకూలుడైన ఇటాలియన్ ప్రధాని శ్రీమతి జియోర్జియా మెలోని వంటి వారి ద్వారా ట్రంప్‌తో శాంతికి గౌరవప్రదమైన మార్గం అన్వేషించటమే జెలెన్‌స్కీకి ఉత్తమ మార్గమన్న అభిప్రాయం ఉంది.

లండన్‌లో నేడు ఇయు దేశాల అధినేతల సమావేశం ఏమి నిర్ణయాలు చేస్తుందో చూదాం. ఏమైనా అమెరికా – యూరప్ అనుబంధాల రాజకీయాల్లో పెనుమార్పులు ఖాయం.

ప్రపంచంలో అతి పెద్ద ఇరిగేషన్ టన్నెల్ ఎస్ఎల్‌బిసి

ఉజ్జిని రత్నాకరరావు
9490952646

9 మీటర్ల వ్యాసార్థంతో అండర్‌గ్రౌండ్‌లో నిర్మాణం

శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ (ఎస్ఎల్‌బిసి)సొరంగ పనులు తిరిగి ప్రారంభించారు. మొత్తం 43 కిలోమీటర్ల సొరంగం పనులకుగాను, రెండు దశాబ్దాలుగా 33కి.మీ త్రవ్వకం జరిగింది. ఇంకా 9.56 కిలోమీటర్ల సొరంగం తొవ్వాల్సి ఉంది. గత బిఆర్ఎస్ సర్కార్ 9 సంవత్సరాలుగా నిధులు కేటాయించకుండా పక్కకు పెట్టింది. గత పాలకుల చిత్తశుద్ధిలేక నత్తనడకలో నడుస్తున్న ఎస్ఎల్‌బిసిని నేటి పాలకులైన ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తి చేస్తారనే నమ్మకం నల్లగొండ జిల్లా ప్రజలలో కల్పించారు. 2023 డిసెంబర్‌లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 2024–25 బడ్జెట్‌లో రూ.800కోట్లు ఎస్ఎల్‌బిసికి కేటాయించారు. పనులు పునఃప్రారంభించేందుకు కసరత్తు చేపట్టింది. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గత 40 సంవత్సరాల క్రితం పురుడు పోసుకున్న ఎఎస్ఎల్‌బిసిని గత పాలకులు పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, 2026 డిసెంబర్ లోగా దానిని పూర్తి చేస్తామని జిల్లా ప్రజలకు హామీ ఇచ్చారు. అందుకు అనుగుణంగానే నిర్మాణసంస్థతో మాట్లాడి చెడిపోయిన బోరింగ్ మిషన్ రిపేర్ చేయటకు రూ.50 కోట్లు విడుదల చేయటంతోపాటు ప్రాజెక్ట్ అంచనా వ్యయాన్ని రూ.4,637 కోట్లకు సవరించారు. పనులకు సంబంధించి ఈఎన్‌సి జనరల్ నేతృత్వంలో ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసింది. అందుకు అనుకూలంగా ప్రాథమిక పనుల కోసం రూ. 50 కోట్లు ఖర్చవుతాయని నిర్ణయించి, ఆ నిధులనుకూడా విడుదల చేసింది. టన్నెల్ బోరింగ్ మిషన్ పార్ట్స్ తెప్పించడంతో పది రోజుల కింద పనులను అధికారులు ప్రారంభించారు. ప్రారంభించిన నాల్గవ రోజుననే సొరంగం పనులలో విషాదం చోటుచేసుకుంది. దీంతో ఎస్ఎల్‌బిసి సొరంగమార్గం చర్చనీయాంశంగా మారింది.

ఎస్ఎల్‌బిసికి అంకురార్పణం

నల్లగొండ జిల్లా 100శాతం కృష్ణానది పరివాహక ప్రాంతంలోఉంటూ సాగు, త్రాగునీరు లేక ఫ్లోరోసిస్ వ్యాధితో బాధపడుతూ, వలసలకు వెళుతున్న జిల్లా ప్రజలను ఆదుకోవాలని, జిల్లా సరిహద్దు వెంట 84 కిలోమీటర్లు ప్రవహిస్తున్న కృష్ణా నది నుండి తెలంగాణకు రావాల్సిన వాటా అందించాలని సుదీర్ఘంగా ఉద్యమాలు జరిగాయి. ఈ నేపథ్యంలో 1978లో ఆనాటి ముఖ్యమంత్రిగా ఉన్న మర్రి చెన్నారెడ్డి నల్లగొండ జిల్లాకు నీటి కేటాయింపుల్లో జరిగిన అన్యాయాన్ని సవరించేందుకు 'గ్రావిటీ ద్వారా సాగు నీరందించే ప్రత్యామ్నాయ పథకాన్ని' రూపొందించాలని నిపుణుల కమిటీని వేశారు. నిపుణుల కమిటీ శ్రీశైలం ప్రాజెక్ట్ నుంచి సొరంగమార్గం ద్వారా నీరు తరలించేలా 'శ్రీశైలం ఎడమ గట్టు కాల్వ పథకం' చేపట్టాలని నివేదిక ఇచ్చింది. దీనిద్వారా మాత్రమే నల్లగొండ జిల్లాకు నీరు అందించవచ్చని, తద్వారా 3 లక్షల ఎకరాలకు సాగునీరు, దారి పొడువునా గ్రామాలకు త్రాగునీరు అందించవచ్చని నివేదిక వివరించింది. నిపుణుల కమిటీ నివేదికను 1980 పార్లమెంట్ ఎన్నికల ముందు రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదించి, 1981మార్చిలో ఆనాటి ముఖ్యమంత్రి టంగుటూరి అంజయ్య అక్కమ్మ బిలం వద్ద ఎడమ గట్టు సొరంగ పథకానికి శంకుస్థాపన చేశారు. రూ.3 కోట్లు హెడ్ రెగ్యులేటర్ నిర్మాణానికి కేటాయించారు. సొరంగ నిర్మాణానికి విదేశీ టెక్నాలజీని, టిబిఎంను తెప్పించాలని నిర్ణయించారు. అయితే సొరంగ మార్గం వెళ్లే దారి పూర్తిగా కేంద్ర రిజర్వ్ ఫారెస్టు కావడంతో పర్యావరణ సమస్య ఇతర చిక్కులతో వాయిదా పడుతూ వచ్చింది. 1983లో అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వ ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు శ్రీశైలం ఎడమ గట్టుతోపాటు, కుడి గట్టు(ఎస్ఆర్‌బిసి) కాలువలకు 1983 మే 4న శంకుస్థాపన చేస్తూ, దేవరకొండలో జరిగిన బహిరంగ సభలో నాలుగు సంవత్సరాలాలలో వీటిని పూర్తిచేసి నల్లగొండ జిల్లాకు సాగు, త్రాగు నీరందిస్తామని వాగ్దానం చేశారు.

ప్రపంచంలోనే అతి పొడవైన ఇరిగేషన్ టన్నెల్

ఎస్ఎల్‌బిసి టన్నెల్ (సొరంగమార్గం) మొత్తం 43 కిలోమీటర్లు పొడవు ఉంటుంది. ఇది ప్రపంచంలోనే అతి పొడవైన, పది మీటర్ల వ్యాసార్థముతో తవ్వుతున్న సొరంగమార్గం. కొండలు, గుట్టలు, అడవుల గుండా డ్రిల్లింగ్ చేయాల్సి ఉన్నది. టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ఏరియా కావటంతో అటవీ సంపదకు నష్టం వాటిల్లకుండా శ్రీశైలం ఆఫ్‌షోర్ కొండ కింది నుంచి అంతర్గతంగా నిర్మించాలని నిర్ణయించారు. 1983లో శ్రీకారం చుట్టినప్పటికీ అనుమతులు లభించకపోవడం, కామన్ పాయింట్ 25 కి.మీ నుండి 85 కి.మీ వరకు గ్రావిటి కెనాల్స్‌కు భూసేకరణ, గుర్రంపోడు, నల్లగొండ వద్ద స్టాఫ్ క్వార్టర్స్, ఆఫీసు, క్యాంపు ఆఫీసుల కోసం భూసేకరణ, కాలువలు త్రవ్వకం తదితర పనులకోసం 1989 వరకు రు.150కోట్లు ఖర్చు చేయడం జరిగింది. 1989–94 మధ్యకాలంలో తిరిగి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం, సొరంగమా? ఎత్తిపోతలా? అని కాలం గడుపుతూ వచ్చింది. కేంద్రం నుంచి అనుమతులకు ప్రయత్నం చేయలేదు. 1991–95లో కేంద్రంలో పి.వి.నరసింహారావు ప్రధానిగా ఉన్న కాలంలో సొరంగ పనులకు అటవీ, పర్యావరణ అనుమతులు లభించినవి.

జిల్లాలో కృష్ణా జలాల కోసం భారీ ఉద్యమాలు

నల్లగొండ జిల్లా శాశ్వత కరువు నివారణకు చేపట్టిన ప్రాజెక్టు పూర్తికాకపోవటం, జిల్లాలో కరువు వెంటాడుతూ, బోరు బావులపై రైతులు ఆధారపడటం, కరెంటు కోతలు ఫ్లోరోసిస్ సమస్య తీవ్రం కావటంతో జిల్లాకు త్రాగునీరు, సాగునీరు అందించాలనే డిమాండ్లతో జలసాధన సమితి, సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని రైతులు అనేక సంవత్సరాలు భారీ ఉద్యమాలు చేపట్టారు. 1994 ఎన్నికల ముందు కృష్ణా జలాలు హైదరాబాదుకు త్రాగునీరు అందించాలనే పథకాన్ని రూపొందించడం. దాని శంకుస్థాపన కొరకు ఆనాటి ముఖ్యమంత్రి కె.విజయభాస్కర్ రెడ్డి రావటం, రైతులు, ప్రజలు పెద్దఎత్తున ఆందోళనలు, ప్రధాన సాగర్ రోడ్‌కు చెప్పులతో అంగడిపేట స్టేజ్ వద్ద తోరణాలు కట్టి ఆందోళనలు, రాస్తారోకో, తిరుగుబాటు చేయటం, ఆ సందర్భంగా లాఠీఛార్జి, కాల్పులు ఒక ఎస్ఐ చనిపోవడం ముఖ్యమంత్రి ప్రారంభించకుండానే వెళ్లిపోవడం, వందలాది మంది రైతులపై కేసులు పెట్టడం జరిగింది. 1994లో ఎన్.టి.రామారావు తెలుగుదేశం పార్టీ అధికారం లోకి రావటంతో ఉద్యమాలు తీవ్రంగా ఊపందుకున్న నేపథ్యంలో నల్లగొండ సాగునీటి సమస్య మీద అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. సొరంగమార్గంపై ఆనాటి నల్లగొండ జిల్లా ప్రజాప్రతినిధులతో చర్చించి, సొరంగ నిర్మాణం పూర్తికి చాలా కాలం పడుతుందని, దీనికి ప్రత్యామ్నాయంగా ఎత్తిపోతల పథకం చేపట్టాలని అన్నారు. అప్పటికే నల్లగొండ జిల్లా సాగర్ ఎడమ కాలువపై రైతులు సహకార సంఘంగా ఏర్పడి నడుపుకుంటున్న ఎత్తిపోతల పథకాలపై సమీక్షించి, శాశ్వత పరిష్కారం సొరంగ మార్గమే అయినప్పటికీ, తాత్కాలికంగానైనా నాగార్జున సాగర్ లోతట్టు నుండి ఎత్తి పోతల ద్వారా రెండు సంవత్సరాలలోనే నీరు అందిస్తామని హామీ ఇచ్చారు. జిల్లా ప్రజా ప్రతినిధులతో చర్చించి పుట్టంగండి నుండి ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టారు. 1996 లో జరిగిన లోకసభ ఎన్నికల్లో నల్లగొండ పార్లమెంటుకు జలసాధన సమితి ఆధ్వర్యాన 520 మంది నామినేషన్ వేయడం, చివరగా 480మంది పోటీలో ఉండటంతో నల్లగొండ నీటి సమస్య దేశవ్యాప్తంగా ఎజెండాలోకి వచ్చింది. అయినప్పటికీ, జిల్లా ప్రజలు సాగునీటి అంశాలపై మొదటి నుంచి పోరాడుతున్న కమ్యూనిస్టు పార్టీకి అండగా నిలిచి, సిపిఐ అభ్యర్థి బొమ్మగాని ధర్మభిక్షంను 71 వేల అత్యధిక మెజారిటీతో గెలిపించారు. ఆ తరువాత కూడా సిపిఐ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో లక్షమందితో భారీ బహిరంగ సభ నిర్వహించడమే కాకుండా, కేంద్రంలో ప్రధాని పి.వి. నరసింహారావు దృష్టికి సమస్య తీవ్రతను పదేపదే తీసుకెళ్ళింది.

ఎస్ఎల్‌బిసిలో జరిగిన నిర్మాణ పనులు

2004లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎస్ఎల్‌బిసి పూర్తి చేయుట కు 2005లో నిర్ణయించి ఆగస్టు 11న పరిపాలన అనుమతి ఇచ్చారు. అటవీ, పర్యావరణ, న్యాయ సమస్యల కారణంగా ఆలస్యమైనప్పటికీ 2007 లో ప్రాజెక్టు నిర్మాణ పనులు జయప్రకాశ్ ఇంజనీరింగ్ సంస్థ చేపట్టింది. 2010 నాటికల్లా ప్రాజెక్టును పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. 2009లో వచ్చిన వరదల్లో టన్నెల్ యంత్రం మునిగిపోయింది. పలు మార్లు డ్రిల్లింగ్ యంత్రం మొరాయించడం, మట్టి పెళ్ళలు కూలడం వల్ల నెలల తరబడి పనులు నిలిచిపోవడంతో తీవ్ర జాప్యం జరుగుతూ వచ్చింది. కాగా టన్నెల్ 2 నిర్మాణ పనులు 7.3 కి.మీ డ్రిల్లింగ్ ద్వారా పూర్తి చేయటంతో పాటు టన్నెల్ 1లో 2014 తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు వరకు 32 కి.మీ సొరంగ పనులు పూర్తి అయినవి. ఇప్పటివరకు జరిగిన పనుల విలువ రూ. 2,689.47 కోట్లు.

సొరంగం పనుల్లో విషాదం

ప్రస్తుతం టన్నెల్ జరుగుతున్న 13.5 కిమీ నుండి ఫియర్ జోన్‌లో ఉన్న ప్రాంతం. అంటే మట్టి, గులక రాళ్లు కలిపిన జోన్. ఏండ్లుగా పనులు పెండింగ్‌లో ఉండటంతో వాటర్ లీకేజీలు ఏర్పడి భారీగా నిముషానికి 5 నుండి 10వేల గ్యాలన్ల సిపేజీ తో పాటు మట్టి బురద వస్తుంది. ఇలాంటి ప్రాంతాలను రాడార్లు సెన్సార్లతో గుర్తించి పనులు చేపట్టాల్సి ఉంటుంది. గాలిదూరదు, ఊపిరాడదు, పైపుల ద్వారా లోపలికి ఆక్సిజన్ పంప్ చేస్తుంటారు. వారం రోజుల కింద ప్రమాదవశాత్తు పైకప్పు కూలడంతో బోరింగు ముందు భాగాన ఉన్న 8 మంది అక్కడే 140మీటర్ల పొడవు ఉన్న టన్నెల్ బోర్ మిషన్, కట్టర్ యంత్రాలతో పాటు బురదలో కూరుకుపోయి గల్లంతయ్యారని భావిస్తున్నారు.

జరిగిన ఘటనలను దురదృష్టంగా భావించాలి.. కానీ, దీనిని అధికారపార్టీ పై త్రోసివేస్తూ బిఆర్ఎస్ పార్టీ విమర్శనాస్త్రాలు గుప్పిస్తున్నారు. వారు నిర్మాణాత్మక సలహాలు, సూచనలు చేయాల్సిన బాధ్యత ఉన్నదని గుర్తించాలి. ఏది ఏమైనా ప్రస్తుత ఘటనకు బాధ్యత సర్కార్‌దే. విలువైన ప్రాణాలు కాపాడేందుకు ఖర్చుకు వెనకాడకుండా ముందడుగు వేయడమే సర్కార్ కర్తవ్యం. నిర్మాణ పనులు చేస్తున్న వలస కార్మిక కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉన్నది.

బిజెపిపై సమరానికి సిద్ధమవుతున్న కాంగ్రెస్

రాష్ట్ర రాజకీయ క్షేత్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ ఇకపై తమకు ప్రధాన ప్రత్యర్థిగా బిజెపిని ఎంచుకోనుందా? అంటే అవుననే సంకేతాలే వస్తున్నాయి. నిన్న, మొన్నటి వరకు అధికార పార్టీపై బిఆర్ఎస్ భీకర మాటల యుద్ధం చేస్తూ రెండవ స్థానంలో తాము ఉన్నామని చాటుకుంది. ఇటీవల శాసన మండలి ఎన్నికల నుంచి ఆ స్థానంలోకి బిజెపి ప్రవేశిస్తున్న సంకేతాలు కనపడుతున్నాయి. ఇది గమనించిన కాంగ్రెస్ పార్టీ ము

ఉత్తరాఖండ్ ఘటన విషాదం

మంచుచరియల్లో చిక్కుకున్న వారిలో నలుగురు మృతి
మరో ఐదుగురు కార్మికుల కోసం గాలింపు చర్యలు

డెహ్రాడూన్ : ఉత్తరాఖండ్ చమోలి జిల్లాలోని మనా గ్రామంలో మంచుచరియలు విరిగిపడగా, హిమపాతం కింద 55 మంది బిఆర్ఒ కార్మికులు చిక్కుకున్న విషయం తెలిసిందే. ఘటనాస్థలిలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు మంచుచరియల నుంచి 50 మంది కార్మికుల ను బయటకు తీయగా అందులో నలుగురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. మిగతా ఐదుగురి కార్మికుల కోసం సహాయక సిబ్బంది తీవ్రంగా శ్రమిస్తున్నారు. మూడు ఇండియన్ ఆర్మీ, రెండు ఐఎఎఫ్, ఒక పౌర హెలికాప్టర్ మొత్తం ఆరు హెలికాప్టర్లు సహాయక చర్యల్లో నిమగ్నమైనట్లు ఆర్మీ అధికార ప్రతినిధి పేర్కొన్నారు. శుక్రవారం రాత్రే 33 మంది కార్మికులను సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. శుక్రవారం ఉదయం 5.30–6 గంటల ప్రాంతంలో మనా, బద్రినాథ్ మధ్య ఉన్న బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ (బిఆర్ఒ) శిబింపై మంచుచరియలు విరిగిపడ్డాయి. మొత్తం 55 మంది కా ర్మికులు అందులో చిక్కుకుపోయారు. అదే విధంగా 8 కంటైనర్లు, ఒక షె డ్డు కూడా కూరుకుపోయినట్లు ఆర్మి తెలిపింది. అయితే ఇప్పటి వరకు 50 మందిని వెలికి తీయగా నలుగురు మృతి చెందారన్నారు. మరో ఐదుగురి కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు ఆర్మీ అధికారప్రతినిధి చెప్పారు.

8 నుండి మణిపూర్ రోడ్లపై రాకపోకలకు భరోసా

భద్రతాదళాలకు అమిత్ షా ఆదేశం
వారం రోజుల్లో 300పైగా ఆయుధాలు స్వాధీనం

న్యూఢిల్లీ : కల్లోలిత ప్రాంతమైన మణిపూర్ రాష్ట్రంలో ప్రజలు స్వేచ్ఛగా తమ తమ పనులు చేసుకోవడానికి రాకపోకలు సాగించడానికి ఈనెల 8వ తేదీ నుండీ పూర్తి భరోసా ఇవ్వాలని భద్రతా దళాలకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆదేశం ఇచ్చారు. ప్రజలు స్వేచ్ఛగా రోడ్లపై రాకపోకలు సాగించడానికి ఆటంకాలు సృష్టించేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. మణిపూర్‌లోని అన్ని మార్గాలలోనూ ప్రజలు భయం లేకుండా తమ పనులు చక్కబెట్టుకోవడానికి పూర్తి భరోసా ఇవ్వాలని భద్రతా దళాలను కోరారు. మణిపూర్‌లో భద్రతా పరిస్థితులపై శనివారంనాడు ఢిల్లీలో ఆయన సమీక్ష జరిపారు. రాష్ట్రంలో పూర్తిగా శాంతి భద్రతలు అమలు చేసేందుకు, ప్రజలు ఎలాంటి భయాలు లేకుండా సంచరించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందనీ, ఇందుకోసం తగిన సహాయ సహకారాలు కేంద్ర ప్రభుత్వానికి అందించాలని సమావేశంలో అమిత్ షా కోరారు. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి బైరెన్‌సింగ్ ఎట్టకేలకు తన పదవికి రాజీనామా చేయడంతో ఫిబ్రవరి 9వ తేదీన మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన అమలులోకి వచ్చింది. గవర్నర్ బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలోని పర్వత ప్రాంతాలు, లోయ ప్రాంతాలలో ఉన్న వివిధ గ్రూపులకు చెందిన ప్రజలతో సమావేశాలు నిర్వహించారు. గవర్నర్ భల్లా గతంలో కేంద్ర హోంశాఖ కార్యదర్శిగా పనిచేశారు. అమిత్ షాతో కలిసి ఐదేళ్ళపాటు చాలా సన్నిహితంగా ఉండి పనిచేశారు.

2023 మే మొదటివారంలో రాష్ట్రంలోని కుకీలు, మైతీలు అనే రెండు తెగలమధ్య విభేదాలు రావడంతో హింసాత్మక ఘర్షణలు ప్రారంభమయ్యాయి. ఈ హింసవల్ల ఇప్పటివరకూ 250 మంది పైగా మరణించారు. వీరిలో కుకీ తెగల ప్రజలు ఎక్కువగా మిజోరాం నుండి రాకపోకలు చేస్తారు. రాష్ట్రంనుండి బయటకు వెళ్ళాలంటే వారంతా మిజోరాం నుండే వెళతారు. ఐతే కుకీ తెగలు అత్యధికంగా ఉండే పర్వత ప్రాంతాలకు మైతీ తెగలకు చెందినవారు ఎక్కువగా వెళ్ళేందుకు ఇష్టపడరు. వారు ఈ ప్రాంతానికి దాదాపు దూరంగా ఉంటారు. రాష్ట్రపతి పాలన విధించిన పది రోజుల తర్వాత గవర్నర్ అజయ్ కుమార్ భల్లా ప్రజల్లో విశ్వాసం పాదుగొల్పేందుకు చర్యలు తీసుకోవడం ప్రారంభించారు. పోలీస్ స్టేషన్ల నుండి అపహరించిన ఆయుధాలను, అక్రమంగా తెచ్చిన ఆయుధాలను రాబోయే వారం రోజుల్లో భద్రతా పోస్టులవద్ద స్వాధీనం చేయాలని ఆయన ఫిబ్రవరి 20న ఆదేశించారు. ఈ వారం రోజుల్లోనూ 300 పైగా అక్రమ ఆయుధాలను వివిధ జిల్లాలో భద్రతా సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. తర్వాత ఈ గడువును ఈనెల 6వ తేదీ సాయంత్రం నాలుగు గంటల వరకూ పొడిగించారు. మణిపూర్‌లో కల్లోల సమయంలో పోలీస్ స్టేషన్ల నుండి వేలాది ఆయుధాలను అపహరించుకుపోయారు.

అమిత్‌షాతో జరిగిన సమావేశంలో గవర్నర్ కూడా పాల్గొన్నారు. ఈ సమావేశానికి అమిత్ షా అధ్యక్షత వహించారు. రాష్ట్రంలో పూర్తిగా శాంతి భద్రతలు పునరుద్ధరించేందుకు కేంద్రం కట్టుబడి ఉందని అమిత్ షా అన్నారు. సమస్యలు సృష్టించేవారిని వదిలిపెట్టేదిలేదని హెచ్చరించారు. ఈ సందర్భంగా శాంతి భద్రతల పరిస్థితులను పూర్తిగా సమీక్షించారు. మైతీ తెగలకు చెందిన అరంబాయ్ తెంగొల్ గ్రూపు 246 ఆయుధాలను భద్రతా పోస్టులవద్ద స్వాధీనం చేసింది.

భారీస్థాయిలో జిఎస్‌టి వసూళ్లు

న్యూఢిల్లీ : దేశంలో వస్తు, సేవల పన్ను వసూళ్లు మరోసారి భారీస్థాయిలో నమోదయ్యాయి. ఫిబ్రవరి నెలకు గానూ రూ.1.84 లక్షల కోట్లు వసూలైనట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. గతేడాది ఇదే నెలతో పోలిస్తే వసూళ్లలో 9.1 శాతం వృద్ధి నమోదైంది. జిఎస్‌టి ఆదాయంలో దేశీయ రెవెన్యూ వసూళ్లు 10.2 శాతం మేర పెరిగి రూ.1.42 లక్షల కోట్లకు చేరగా.. దిగుమతుల ద్వారా వచ్చే ఆదాయంలో 5.4 శాతం వృద్ధితో రూ.41,702 కోట్లుగా నమోదైంది. ఫిబ్రవరి నెలకు వసూలైన మొత్తం వసూళ్లలో సెంట్రల్ జిఎస్‌టి నుంచి రూ.35,204 కోట్లు, స్టేట్ జిఎస్‌టి నుంచి రూ.43,704 కోట్లు, ఇంటిగ్రేటెడ్ జిఎస్‌టి నుంచి రూ.90,870 కోట్లు వసూలైనట్లు గణాంకాలు పేర్కొంటున్నాయి. సెస్సుల రూపంలో రూ.13,868 కోట్లు సమకూరినట్లు కేంద్రం తెలిపింది. ఈ ఏడాది జనవరిలో అత్యధికంగా రూ.1.96 లక్షల కోట్లు వసూళ్లు నమోదైన సంగతి తెలిసిందే.

జిఆర్ఎపి వల్ల నష్టపోయిన కార్మికులకు
పరిహారం అందించాలి

హర్యానా, ఉత్తర్‌ప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలకు ఆదేశం

న్యూఢిల్లీ : ఢిల్లీ ఎన్‌సిఆర్ (నేషనల్ క్యాపిటల్ రీజియన్)లో నిర్దిష్ట కోర్టు ఉత్తర్వులు లేకపోయినా గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ (జిఆర్ఎపి) చర్యల కారణంగా కార్యకలాపాలు మూసివేయబడినప్పుడు నష్టపోయిన నిర్మాణ కార్మికులకు నష్టపరిహారం అందించాలని హర్యానా, ఉత్తర్‌ప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలను సుప్రీంకోర్టు ఆదేశించింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం మాట్లాడుతూ లేబర్ సెస్సు కోసం సేకరించిన నిధులను బాధిత కార్మికులకు నష్టపరిహారంగా చెల్లించాలని తెలియజేసింది. ఢిల్లీ ఎన్‌సిఆర్‌లో సగటు గాలి నాణ్యత ఆధారంగా గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ కింద కాలుష్య నిరోధక చర్యలు అమలు చేయబడ్డాయి. ధర్మాసనం మాట్లాడుతూ '2024, 2025కు సంబంధించినంత వరకూ నష్టపరిహారం చెల్లించాలని మేం ఆదేశాలు జారీ చేశాం. జిఆర్ఎపి చర్యలు అమలు చేయడం వల్ల నిర్మాణకార్యకలాపాలు మూసివేయాల్సిన అవసరం వచ్చినప్పుడు ఈ కోర్టు తేదీ 24 నవంబరు 2021న జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం బాధిత కార్మికులకు నష్టపరిహారం చెల్లించాలని మేం సూచిస్తున్నాం' అని తెలిపింది. కోర్టు నిర్దిష్ట ఆదేశాలు జారీచేయనప్పటికీ ఎన్‌సిఆర్ రాష్ట్రాలు నష్టపరిహారం చెల్లించాలని శుక్రవారం విచారణ సమయంలో హర్యానా రాష్ట్రానికి తెలియజేసింది. జిఆర్ఎపి మొదటి, రెండవ దశలకు సంబంధించిన నష్టపరిహారం వరుసగా 2,68,759 మరియు 2,24,881 మంది కార్మికులకు చెల్లించింది. దీంతోపాటు జనవరి 2025 జిఆర్ఎపి 4కాలానికి సంబంధించి దాదాపు 95,000మంది కార్మికులకు నష్టపరిహారం చెల్లించే ప్రక్రియ నడుస్తోందని తెలిపింది. ఢిల్లీ ప్రభుత్వం తరపు న్యాయవాది ధర్మాసనం ముందు మాట్లాడుతూ మిగతా రిజిస్టర్డ్ చేయబడిన కార్మికులు 93,272 మందికి చెల్లించాల్సిన నష్టపరిహారం వెరిఫికేషన్ ప్రక్రియ పురోగతిలో ఉందని తెలిపారు. 3,197మంది కార్మికులకు పరిహారం చెల్లించామని రాజస్థాన్ ప్రభుత్వం వెల్లడించింది. జిఆర్ఎపి 1,2మరియు 3వ దశలలో బాధితులైన కార్మికులు వరుసగా 4,88,246, 4,84,157, 691మంది కార్మికులకు నష్టపరిహారం చెల్లించామని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తెలియజేసింది. దేశ రాజధానిలో కాలుష్యం బారినపడి పనిలేకుండా వెళ్లిపోయిన వారికి పూర్తి జీవనాధార భత్యం ఎందుకు చెల్లించలేదని సుప్రీంకోర్టు ఇంతకుముందు ఢిల్లీ ప్రభుత్వాన్ని నిలదీసింది. ఢిల్లీ ప్రభుత్వం వెంటనే వర్కర్స్ యూనియన్‌తో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి బాధిత నిర్మాణ కార్మికుల వివరాలు నమోదుకు చర్యలు చేపట్టాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఎన్‌సిఆర్ బారిన పడ్డ రాజస్థాన్ లోని భరత్‌పూర్, అల్వార్ జిల్లాలకు, హర్యానా రాష్ట్రంలోని 14జిల్లాలకు, ఉత్తర్‌ప్రదేశ్‌లోని 8జిల్లాలకు కూడా అత్యున్నత న్యాయస్థానం ఇదే తరహా ఆదేశాలు జారీ చేసింది.

కాలం చెల్లిన వాహనాలకు
బంకుల్లో నో పెట్రోల్

ఢిల్లీ సర్కారు కీలక నిర్ణయం



న్యూఢిల్లీ : దేశ రాజధానిలో కాలుష్యం కట్టడికి ఢిల్లీలోని బిజెపి సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. కాలం చెల్లిన అంటే 15 ఏళ్ల పైబడిన వాహనాలకు పెట్రోల్ బంకులలో ఇంధనం పోయొద్దని నిర్ణయించింది. ఈ నెల 31వ తేదీ నుంచి తాజా నిర్ణయాన్ని అమలు చేయనున్నట్లు తెలిపింది. కాలుష్య కట్టడి చర్యల్లో భాగంగా శనివారం ఢిల్లీ పర్యావరణ శాఖ మంత్రి మంజిందర్ సింగ్ సిర్సా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశం అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. వాహన కాలుష్య నివారణకు కఠిన చర్యలు తీసుకోవాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. పాత వాహనాలపై ఆంక్షలు విధించడం, తప్పనిసరి యాంటీ స్మోగ్ చర్యలు చేపట్టడం, దశల వారీగా ఎలక్ట్రిక్ బస్సులు తీసుకురావడంపై సమావేశంలో ప్రధానంగా చర్చించినట్టు సిర్సా తెలిపారు. పెట్రోల్ పంపుల వద్ద ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లు ఏర్పాటు చేస్తామని, వాటి సాయంతో 15 ఏళ్లు పైబడిన వాహనాలను గుర్తిస్తామని అన్నారు. అలాంటి వాహనాలకు ఇంధనం సరఫరా ఆపేస్తామని ఆయన తెలిపారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాన్ని కేంద్ర పెట్రోలియం శాఖకు కూడా తెలియజేశామని చెప్పారు. ఇంధనం సరఫరా ఆంక్షలతోపాటు, ఢిల్లీలోని బహుళ అంతస్తుల భవనాలు, హోటళ్లు, కమర్షియల్ కాంప్లెక్స్‌లకు తప్పనిసరిగా యాంటీ స్మోగ్ గన్లను అమర్చాలనే నిర్ణయం కూడా చేశామన్నారు. ఈ ఏడాది డిసెంబర్ కల్లా సుమారు 90 శాతం సీఎన్‌జీ బస్సులను దశల వారీగా ఉపసంహరించుకుని ఎలక్ట్రిక్ బస్సులతో భర్తీ చేయనున్నట్టు చెప్పారు.

ఎదురుకాల్పుల్లో ఇద్దరు నక్సల్స్ మృతి

మృతుల్లో మహిళా నక్సలైట్!

న్యూఢిల్లీ : ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మరోసారి ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందారు. సుక్మా జిల్లా కిష్టారం పోలీస్ స్టేషన్ పరిధిలోని అడవుల్లో మావోయిస్టు అగ్ర నాయకులు ఉన్నట్లు సమాచారం అందడంతో కోబ్రా, డీఆర్జీ, జిల్లా బలగాల సంయుక్త ఆధ్వర్యంలో ఉదయం సెర్చింగ్ ఆపరేషన్ ప్రారంభించాయి. ఈ క్రమంలో తారసపడ్డ మావోయిస్టులు భద్రతాబలగాలపై కాల్పులు జరిపారు. దీంతో అప్రమత్తమైన సుమారు 500 మందితో కూడిన భద్రతా దళాలు నలుదిక్కుల నుంచి మావోయిస్టులను చుట్టుముట్టాయి. మావోయిస్టుల కాల్పులతో అప్రమత్తమైన భద్రతా బలగాలు ఎదురుకాల్పులకు దిగాయి. ఇరు వర్గాల మధ్య నాలుగు విడతలుగా కాల్పులు జరిగాయి. జవాన్ల ధాటికి తాళలేక మావోయిస్టులు కాల్పులు జరుపుతూనే దట్టమైన అటవీ మార్గంలో పారిపోయారు. కాల్పుల విరమణ అనంతరం జవాన్లు ఆ ప్రాంతాన్ని తమ అధీనంలోకి తీసుకొని గాలింపులు చేపట్టారు. ఈ క్రమంలో ఎదురు కాల్పుల్లో మృతి చెందిన ఇద్దరు మావోయిస్టులతో పాటు వారికి సంబంధించిన మారణాయుధాలు, ఇతర వస్తు, సామాగ్రిని భద్రతా దళాలు స్వాధీనపరుచుకున్నాయి. మృతుల్లో ఒక మహిళా మావోయిస్టు ఉన్నట్లు సమాచారం. భద్రత దళాలు ఆ ప్రాంతంలో మావోయిస్టుల కోసం ముమ్మరంగా గాలింపులు చేపడుతున్నాయి. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది.

రోడ్డు ప్రమాదాల్లో తొమ్మిది మంది మృతి

ఆగ్రాలో ట్రక్కును బస్సు ఢీకొని నలుగురు
కర్ణాటక రోడ్డు ప్రమాదంలో ఐదుగురు దుర్మరణం

ఆగ్రా : ఆగ్రా–లక్నో ఎక్స్‌ప్రెస్‌వేపై వారణాసి–జైపూర్ బస్సు ఆగివున్న ఉన్న ట్రక్కును ఢీకొట్టిన ఘటనలో నలుగురు మృతి చెందగా, 19 మంది గాయపడ్డారని పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం, ఆగ్రాలోని ఫతేహాబాద్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలో శనివారం ఉదయం 5.30 గంటల ప్రాంతంలో ఆగివున్న ట్రక్కును బస్సు వెనుక నుండి ఢీకొట్టింది. మృతుల మృతదేహాలను పోస్ట్‌మార్టం పరీక్ష కోసం పంపారు. మృతుల్లో ఒకరిని ఇంకా గుర్తించలేదు. గాయపడిన వారిని అంబులెన్స్ సహాయంతో ఆసుపత్రికి పంపారు. మృతులలో ముగ్గురిని గుర్తించారు. రాజస్థాన్ నివాసి గోవింద్ (68), రాజస్థాన్ నివాసి రమేష్ (45), ఆగ్రా నివాసి దీపక్ వర్మ (40). గాయపడిన నలుగురు వ్యక్తులను ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్చగా, మిగిలిన వారిని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు.

కర్ణాటక రోడ్డు ప్రమాదంలో యాత్రికులు మృతి

కర్ణాటక చామరాజనగర్ జిల్లాలోని మలే మాదేశ్వర ఆలయానికి వెళుతున్న కారును ట్రక్కు ఢీకొట్టడంతో ఐదుగురు యాత్రికులు మరణించారని పోలీసులు శనివారం తెలిపారు. పోలీసుల ప్రకారం, జిల్లాలోని కొల్లేగల్ తాలూకా పరిధిలోని చిక్కిందుమడి వద్ద ఈ ప్రమాదం జరిగింది. మృతుల మృతదేహాలను శవపరీక్ష కోసం ఆసుపత్రికి తరలించారు.

ట్రంప్ ప్రపంచ అధినేత కాదు

మోదీ ప్రభుత్వానిది బెదిరింపు రాజకీయం
సిపిఐ ఢిల్లీ సమితి సమావేశంలో పార్టీ జాతీయ కార్యదర్శి నారాయణ

న్యూఢిల్లీ: మొత్తం ప్రపంచాన్ని ఏలేద్దామన్నట్లుగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వైఖరి ఉన్నదని, ఆయన తన స్థాయి మర్చి ప్రవర్తిస్తున్నారని సిపిఐ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ ఎద్దేవా చేశారు. అగ్రరాజ్యాన్ని సంపన్నుడు ఎలన్ మస్క్ పాలిస్తున్నాడన్నారు. ట్రంప్ ప్రపంచానికి అధినాయకుడిలా ప్రవర్తిస్తున్నారని... దిగుమతులపై పన్నులు, సుంకాల పేరిట దేశాలను బెదిరిస్తున్నారని నారాయణ విమర్శించారు. ఢిల్లీ జమా మసీదు వద్ద పార్టీ కార్యాలయంలో శంకర్‌లాల్ అధ్యక్షతన శనివారం నిర్వహించిన సీపీఐ ఢిల్లీ రాష్ట్ర సమితి సమావేశంలో నారాయణ జాతీయ, అంతర్జాతీయ రాజకీయ పరిణామాలను వివరించారు. ఇటీవల ముగిసిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికపై సమీక్షలో 12 మంది పాల్గొన్నారు. నారాయణ మాట్లాడుతూ 'అమెరికాను సంపన్న ఎలన్ మస్క్ తదితరులు పాలిస్తున్నట్లుగా ఉంది. ట్రంప్‌తో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ భేటీ దీనినే ప్రతిబింబిస్తుంది' అని అన్నారు. ఇక భారత్ విషయానికొస్తే పునర్విభజన నెపంతో దక్షిణాది రాష్ట్రాలను బుల్డోజ్ చేసే ప్రయత్నంలో మోదీ ప్రభుత్వం ఉందని నారాయణ దుయ్యబట్టారు. నార్త్ వర్సెస్ సౌత్ పరిస్థితి తేవాలని చూస్తున్నారన్నారు. విభజించి పాలించే సిద్ధాంతానికి కట్టుబడుతున్నారన్నారు. ఇండియా ఐక్య సంఘటనతో లేదా కాంగ్రెస్‌తో లేదా వామపక్షాలతో జట్టు కట్టవద్దని బిజెపియేతర ప్రభుత్వాలను మోదీ ప్రభుత్వం బెదిరిస్తోందని నారాయణ అన్నారు. ఈ ఒత్తిడి వల్లే ఢిల్లీ ఎన్నికలప్పుడు ఆమ్ ఆద్మీ పార్టీ ఒంటరిగా పోటీ చేసిందని గుర్తుచేశారు. అవినీతిపై పోరాటం ద్వారా అరవింద్ కేజ్రీవాల్ అధికారంలోకి వచ్చారు కానీ మద్యం కుంభకోణంలో ఆప్, టిఆర్ఎస్ పాత్ర ఉందని నారాయణ అన్నారు. అంబానీఅదానీ నడిపించే అవినీతిభరిత మోదీ ప్రభుత్వానికి జేడీయూ అధినేత నితీశ్ కుమార్, టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు మద్దతు దురదృష్టకరమని నారాయణ అన్నారు. సమావేశం చివరిలో సభ్యుల ప్రశ్నలకు సిపిఐ ఢిల్లీ సమితి కార్యదర్శి ప్రొఫెసర్ దినేశ్ వార్ష్నే సమాధానాలు ఇచ్చారు. ఎన్నికల వివరాలు, భవిష్యత్‌లో చేపట్టే సంస్థాగత కార్యకలాపాల గురించి తెలిపారు. ఇదిలావుంటే పార్టీ సభ్యత్వాన్ని పునరుద్ధరించాలని సమావేశం నిర్ణయించిందని కార్యాలయ కార్యదర్శి బబన్ కుమార్ సింగ్ ఒక ప్రకటనలో వెల్లడించారు.

ఇంకా ప్రజల చేతుల్లో
రూ.2 వేల నోట్లు

న్యూఢిల్లీ : దేశంలో రూ.2వేల విలువైన కరెన్సీ నోటును రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మే 19, 2023లో ఉపసంహరించుకున్న విషయం తెలిసిందే. అయినా ఇంకా రూ.6400 కోట్ల విలువైన నోట్లు ప్రజల చేతుల్లోనే ఉన్నాయని తాజాగా ఆర్‌బిఐ వెల్లడించింది. చలామణీలో ఉన్న వాటిల్లో 98.18 శాతం నోట్లు (రూ. 2000 నోట్లు) తిరిగి బ్యాంకుల వద్దకు చేరినట్లు కేంద్ర బ్యాంకు తెలిపింది. రూ.2వేల విలువైన నోటును ఉపసంహరణ నిర్ణయం వెలువడే నాటికి రూ.3.56 లక్షల కోట్ల విలువైన నోట్లు చలామణీలో ఉన్నాయి. తొలుత బ్యాంకుల్లో నోట్ల మార్పిడి/డిపాజిట్‌కు ప్రజలకు 2023 సెప్టెంబర్ 30 వరకు అవకాశం ఇచ్చారు. అనంతరం అదే ఏడాది అక్టోబర్ 7 వరకు ఆ గడువును పొడిగించారు. ఆ తర్వాత నుంచి ఆర్‌బిఐ ప్రాంతీయ కార్యాలయాల్లో మాత్రమే ఈ నోట్లను స్వీకరిస్తున్నారు. అలా ఫిబ్రవరి 28, 2025 వరకు 98.18 శాతం నోట్లు బ్యాంకులను చేరినట్లు ఆర్‌బిఐ వెల్లడించింది. ఇంకా రూ.6471 కోట్ల నోట్లు ప్రజల వద్దే ఉన్నట్లు తెలిపింది. ఆర్‌బిఐ ప్రాంతీయ కార్యాలయాల వద్ద నోట్లను మార్పిడి/ డిపాజిట్ చేసుకోవచ్చని కేంద్ర బ్యాంక్ తెలిపింది. రీజనల్ ఆఫీసులకు చేరుకోలేనివారు పోస్టల్ డిపార్ట్‌మెంట్ ద్వారా ఆయా కార్యాలయాలకు పంపొచ్చని పేర్కొంది. హైదరాబాద్, అహ్మదాబాద్, బెంగళూరు, బేలాపూర్, భోపాల్, భువనేశ్వర్, చండీగఢ్, చెన్నై, గువాహటి, జైపుర్, జమ్ము, కాన్పుర్, కోల్‌కతా, లక్నో, ముంబయి, నాగ్‌పూర్, ఢిల్లీ, పట్నా, తిరువనంతపురంలో ఆర్‌బిఐ ప్రాంతీయ కార్యాలయాలు ఉన్నాయి.

పిఆర్‌సి నివేదికను ప్రభుత్వం తెప్పించి
వెంటనే అమలు చేయాలి

టిఎస్‌జిఆర్ఇఎ రాష్ట్ర అధ్యక్షుడు జి.దామోదర్‌రెడ్డి

ప్రజాపక్షం / హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల అపరిష్కృత సమస్యల పరిష్కారం పట్ల సవతితల్లి ప్రేమను ప్రదర్శించడం తగదని, వెంటనే పిఆర్‌సి నివేదికను తెప్పించి వెంటనే అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి.దామోదర్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. దామోదర్‌రెడ్డి అధ్యక్షతన శనివారం హైదరాబాద్‌నగరంలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్రకార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వద్ద గత ప్రభుత్వ కాలం నుండి రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులకు సంబంధించిన పలు సమస్యలు పెండింగ్ లో ఉన్నాయన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ఎన్నో ఆశలు పెట్టుకున్నప్పటికీ ఈ ప్రభుత్వం ఏర్పడి 14 నెలల కాలం పూర్తి అయినా ఏ ఒక్క సమస్యా పరిష్కారం కాని ఫలితంగా విశ్రాంత ఉద్యోగులు తీవ్ర నిరాశా నిస్పృహలలో జీవనం సాగిస్తున్నారని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ స్పందించి పిఆర్‌సినివేదికను వెంటనే తెప్పించి 2023 జూలై నుండి అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా 2023 జనవరి నుండి పెండింగ్‌లో ఉన్న అయిదు డిఆర్‌లు ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర సెక్రటరీ జనరల్ సి.చంద్రశేఖర్ పిఆర్‌సి, డిఎ, నగదు రహిత వైద్యం వంటి పలు సమస్యలతో కూడిన కార్య కలాపాలనివేదికను ప్రవేశపెట్టారు. రాష్ట్ర కమిటీ సభ్యులు, 33 జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు చర్చించిఆమోదించారు.ఆర్థిక నివేదికను రాష్ట్ర కోశాధికారి పి. పెంటయ్య ప్రవేశపెట్టారు. రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను రూపొందించి పలు తీర్మానాలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పిఆర్‌సి నివేదికను తెప్పించి 2023 జూలై నుండి అమలు చేయాలని, 2023 జనవరి నుండి నేటి వరకూ రాష్ట్ర ప్రభుత్వ వద్ద పెండింగ్‌లో ఉన్న అయిదు డిఎలను వెంటనే ప్రకటించాలని, రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులకు 186 జిఒ ప్రకారం ఉద్యోగ ,పెన్షనర్లు, ప్రభుత్వ భాగస్వామ్యం తో కూడిన ట్రస్ట్ ఏర్పాటు చేసి అన్ని ప్రభుత్వ,కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్యం అందించాలని, సివిపి కాలపరిమితిని 15 సంవత్సరాల నుండి 12 సంవత్సరాలకు తగ్గించాలని, 2024 మార్చి నెల నుండి పదవీవిరమణ చేసినవారికి ఇవ్వాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే విడుదల చేయాలని, ఉమ్మడి రాష్ట్రంలో 19841992 మధ్య నియమించ బడిన స్పెషల్ టీచర్లకు వారు స్పెషల్ టీచర్లు గా పని చేసిన కాలానికి ఆంధ్ర ప్రదేశ్ లో ఇచ్చిన విధంగా నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని తీర్మానం చేశారు. ఈ సందర్భంగా కోదాడలో మార్చి 16 నుండి 18 వరకు జరుగనున్న రాష్ట్ర స్థాయి క్రీడా సాంస్కృతిక ఉత్సవాలకు సంబంధించిన బ్రోచర్‌ను రాష్ట్ర కమిటీ సభ్యులు విడుదల చేశారు. రాష్ట్ర సంఘం నిబంధనావళిపై రాష్ట్ర కార్యవర్గం సుదీర్ఘంగా చర్చించి కొన్ని సవరణలను సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్.సీతారామయ్య, విశ్వనాథం ,మోహనరెడ్డి,శ్రీనివాసరెడ్డి,శ్యామ్ రావు,పైడిపల్లి శరత్ బాబుశంకర్ రెడ్డి, గంగా రెడ్డి, బక్కా రెడ్డి ,ప్రహ్లాద రావు, రవీందర్ రెడ్డి, సూర్య ప్రకాష్, 33 జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

నితీశ్‌ది శిథిలమైన ప్రభుత్వం

మార్చాల్సిన అవసరం ఆసన్నం: తేజస్వి యాదవ్

పాట్నా : బిహార్‌లో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వంపై ఆర్‌జెడి నేత తేజస్వి యాదవ్ విరుచుకుపడ్డారు. రెండు దశాబ్దాల నుంచి కొనసాగుతున్న పాతతరం నాయకులను మార్చాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో ఎంతో ఇష్టపడి కొనుగోలు చేసిన వాహనాలను కూడా కాలుష్యం వెదజల్లుతున్నదన్న పేరుతో 15 ఏళ్ల తరువాత వాటిని నిషేధిస్తామని ఎద్దేవా వ్యంగ్యానించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం బిహార్ ప్రజలకు భారంగా మారిందన్నారు. ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ నేతృత్వంలోని 20 ఏళ్ల ఎన్‌డిఎ ప్రభుత్వం ఇప్పుడు శిథిల

విద్యను ఇష్టంతో అభ్యసించాలి

సమాజంలో చదువు ఎలా బతకాలో నేర్పుతుంది

శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు

ప్రజాపక్షం/కొత్తగూడెం టౌన్ : శనివారం సిద్ధార్థ గ్రూప్ ఆఫ్ ఒకేషనల్, పారామెడికల్, నర్సింగ్ కళాశాలలా వార్షికోత్సవం వేడుకలో ముఖ్య అతిథిగా కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యార్థులపై తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా మీ కలలను సాకారం చేసుకునే ప్రయత్నం చేయాలని, నిర్దిష్ట లక్ష్యాన్ని పెట్టుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. చదువు ఎప్పుడైనా కష్టపడి కాదు ఇష్టపడి చదవాలని వారన్నారు. నర్సింగ్ విద్య అభ్యసించి ప్రజల ఆరోగ్యాలపై వారికి అవగాహన అనారోగ్య బారిన పడిన ప్రజలకు సేవ చేసేవి అతి గొప్పదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ శ్రీనివాసరావు, డైరెక్టర్ మూర్తి, ప్రిన్సిపల్ పుల్లారావు, ఒకేషనల్ కాలేజ్ ప్రిన్సిపల్ రవి, పారామెడికల్ ప్రిన్సిపల్ రవి, కళాశాలల ఫ్యాకల్టీ, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు ఆటల పోటీలు

ప్రజాపక్షం/ఖమ్మం : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రెండవ తేదీన ఉదయం తొమ్మిది గంటల నుంచి మహిళా ఉద్యోగులకు సర్దార్ పటేల్ మైదానంలో క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి.బిక్కు, కాంపాటి వెంకట రమణ తెలిపారు. టెన్నికాయిట్, మ్యూజికల్ చైర్స్, స్కిప్పింగ్, టగ్‌ఆఫ్ వార్, రన్నింగ్, కబడ్డీ, పాటల పోటీలు, షాట్‌పుట్, లెమన్ స్పూన్ రేస్ నిర్వహించనున్నామని తెలిపారు. అదే రోజు సాయంత్రం విజేతలకు బహుమతులు ప్రధానం చేయబడతాయని తెలిపారు.

ఒలంపియాడ్‌లో స్మార్ట్‌కిడ్జ్ ప్రతిభ

ప్రజాపక్షం/ఖమ్మం : స్థానిక స్మార్ట్‌కిడ్జ్ పాఠశాల చిన్నారులు ఇంగ్లీష్ ఒలంపియాడ్‌లో గోల్డ్‌మెడల్ సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య తెలిపారు. సైన్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ సంస్థ నిర్వహించిన ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ ఒలంపియాడ్ టెస్ట్‌లో స్మార్ట్‌కిడ్జ్ నుంచి 61 మందిలో40 మంది జోనల్ లెవల్ గోల్డ్‌మెడల్స్, ఎనిమిది మంది బ్రాంజ్ మెడల్స్, స్కూల్ మెడల్ గోల్డ్ మెడల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లో ఎనిమిది మంది విద్యార్థులు బహుమతులు గెలుచుకున్నారని ఆయన తెలిపారు. ప్రతిభ చూపిన పాఠశాల విద్యార్థులకు కృష్ణచైతన్య ప్రతిభా పత్రాలను శనివారం అందజేశారు. విద్యార్థులకు చదువుతో పాటు ఒలంపియాడ్ క్రీడా, సాంస్కృతిక ప్రతిభా పాటవ పోటీలకు సంసిద్ధులను చేసే రీతిలో శిక్షణ ఇస్తున్నామన్నారు. బహుమతులు గెలుచుకున్న విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

'ధీ' షో డ్యాన్సర్ నిర్వాకంతో యువతి బలవన్మరణం

ప్రేమించి మోసం చేయడంతో సెల్ఫీ తీసుకుని ఆవేదన

ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : ప్రేమించిన యువకుడు మోసం చేయడంతో ఓ యువతి సెల్ఫీ తీసుకొని బలవన్మరణానికి పాల్పడిన ఘటన ఖమ్మం రూరల్ మండలంలోని పొన్నెకల్లు గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు, స్తానికులు తెలిపిన వివరాల ప్రకారం... ఖమ్మం నగరంలోని రమణగుట్టకు చెందిన అభిలాష్ ధీ షోలో డ్యాన్సర్‌గా చేస్తుంటాడు. ఇతను ఖమ్మం నగరానికి చెందిన శ్రీ కళ్యాణి అలియాస్ కావ్యను (32) గత ఐదు సంవత్సరాలుగా ప్రేమించి, సహజీవనం చేస్తున్నారు. కాగా అభిలాష్ తన అమ్మమ్మ స్వగ్రామమైన పొన్నెకల్లుకు కావ్యను తీసుకువచ్చి రెండు నెలలుగా ఇక్కడ ఉంటున్నాడు. ఈక్రమంలో నేను మరొక అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకుంటున్నానని, నువ్వు నాకు వద్దు వెళ్లిపోవాలని యువతికి చెప్పాడు. దీంతో మనస్తాపం చెందిన సదరు యువతి ఉదయం ఇంట్లో ఎవరు లేని సమయంలో సెల్ఫీ వీడియో తీసి తన చావుకు అభిలాష్ కారణమని చెప్పింది. అందుకనే తాను ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంటున్నట్టు ఆవేదన చెందింది. గమనించిన కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం తెలియజేయడంతో ఘటన స్థలానికి చేరుకొని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌ఓ ముష్కరాజు తెలిపారు.

సదరం సర్టిఫికెట్‌కు స్వస్తి

నూతన దివ్యాంగులకు యుడిఐడి కార్డు

వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ శ్రీజ

ప్రజాపక్షం/ఖమ్మం : ప్రతి దివ్యాంగుడికి యుడిఐడి నెంబర్ జనరేట్ చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి.శ్రీజ ఆదేశించారు. శనివారం రాష్ట్ర సెర్ప్ సితఈవోడి దివ్య సదరం సర్టిఫికెట్ల నుంచి యూనిక్ డిజెబుల్ ఐడి జారీ, సోలార్ పవర్ ప్లాంట్లపై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించగా అదనపు కలెక్టర్ శ్రీజ పాల్గొన్నారు. దివ్యాంగులకు కార్డు జారీ ప్రక్రియకు తీసుకోవాల్సిన చర్యలు, సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు తదితర అంశాలపై చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా ఆసుపత్రి, జిల్లా గ్రామీణ అభివృద్ధి కార్యాలయ పరిధిలో పనిచేసే డేటా ఎంట్రీ ఆపరేటర్లకు, మీ సేవ కేంద్రాల నిర్వాహకులకు, పంచాయతీ కార్యదర్శులకు, సిసిలకు, ఎంపిడివోలు, ఏడిఎం సంబంధిత అధికారులకు యుడిఐడి దరఖాస్తుల నమోదుపై అవగాహనకు సంబంధించి శిక్షణ ఇవ్వాలని ఆమె అన్నారు. శిక్షణా కార్యక్రమాలు గ్రామీణ అభివృద్ధి అధికారి జిల్లా సంక్షేమ అధికారి నిర్వహించాలని సూచించారు. జిల్లాలో దివ్యాంగులకు ఇక నుంచి సదరం సర్టిఫికెట్లకు బదులుగా యూనిక్ డిజెబుల్ ఐడి కార్డులు జారీ చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ప్రతి దివ్యాంగుడికి వైద్యులతో ధృవీకరించిన అంగవైకల్య శాతంతో కూడిన సదరం సర్టిఫికెట్‌ను పోర్టల్‌లో నమోదు చేయాలని, వివరాలు సంపూర్ణంగా నమోదు చేసినట్లయితే కార్డు స్పీడ్ పోస్టు ద్వారా అందుతుందన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌డివో సన్యాసయ్య, జిల్లా సంక్షేమ అధికారి కె.రాంగోపాల్‌రెడ్డి, డిసిహెచ్ ఎస్ డాక్టర్ రాజశేఖర్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైతులే పంటకు ధర నిర్ణయించుకునే రోజులు రావాలి

రైతుల వలనే కెసిఆర్ ఓడిపోయారు

రాష్ట్ర రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాగం హేమంతరావు

ప్రజాపక్షం/కొణిజర్ల : పారిశ్రామికవేత్తలు వారి పరిశ్రమల్లో తయారుచేసిన వస్తువులకు వారి పెట్టుబడి లాభాలు కలుపుకుని వస్తువు ధర నిర్ణయిస్తారని ఆరుగాలం కష్టపడ్డ రైతులు పండించిన పంటకు మాత్రం రైతులు ధర నిర్ణయించుకునే అవకాశం లేదని దళారులు నిర్ణయించిన ధరకు పంటను అమ్ముకోవాల్సి వస్తుందని రైతులు పండించిన పంటలకు రైతులే ధర నిర్ణయించుకునే రోజులు రావాలని అప్పుడే రైతు బాగుపడతాడని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాగం హేమంతరావు అన్నారు. మండల కేంద్రం కళ్యాణమండపంలో రైతు సంఘం మూడో మండల మహాసభ తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, దడిపిన్ని వెంకటేశ్వర్లు అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ మహాసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రెండు లక్షల రూపాయల వరకు రైతులకు రుణమాఫీ చేస్తామని హామీనిచ్చి ఇంతవరకు పూర్తిస్థాయిలో రైతులకు రుణమాఫీ చేయలేదని ఆరోపించారు. అమలుకు సాధ్యంకానీ హామీలు గుప్పించి గద్దెనెక్కిన తర్వాత అమలు చేయకుండా మొండిచేయి చూపిస్తున్నారని విమర్శించారు. రైతుభరోసా కూడా అమలు చేయలేకపోయారని అన్నారు. బోనస్ రూ.500 రూపాయలు ఇస్తామని అవి కూడా అమలు చేయడం లేదని అన్నారు. రైతులకు రుణాలు రద్దు చేస్తే రైతులు సోమరిపోతులు అవుతారని మోదీ అంటున్నాడని రైతులను చిన్నచూపు చూస్తే ప్రభుత్వాలు మనుగడ సాగించలేవని పేర్కొన్నారు. మొన్నటి ఎన్నికల్లో బిఆర్ఎస్ ఓడిపోవడానికి రైతులే కారణమని రైతులకు రుణమాఫీ చేయకుండా సంవత్సరానికి రూ.25 వేల చొప్పున జమచేశారని అసలు అంతే ఉందని రైతుల వ్యవసాయ పనిముట్లకు సబ్సిడీ ఎత్తేశారని దీనివలనే బిఆర్ఎస్‌కు పట్టణాల్లో ఓట్లు సీట్లు వస్తే కాంగ్రెస్‌పార్టీకి మాత్రం పల్లెల్లోనే ఎక్కువ సీట్లు, ఓట్లు వచ్చాయని దీనికి కారణం రైతులు తిరుగుబాటే అని స్పష్టం చేశారు. కేంద్రంలో నరేంద్ర మోదీ కార్పోరేట్ శక్తులకు కొమ్ముకాస్తు నల్ల చట్టాలను తయారుచేస్తే ఢిల్లీలో 13 నెలల రైతులు, రైతుసంఘాలు పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తే కేంద్రప్రభుత్వం దిగి వచ్చి నల్లచట్టాలను రద్దు చేశారని రైతులు ఉద్యమం చేస్తే ఏ ప్రభుత్వం అయినా దిగిరాక తప్పదని అన్నారు. మిర్చిపంటను కూడా సుగంధ ద్రవ్యాల వాడకంలో వినియోగిస్తున్నారని మిర్చిపంటను ఆహారపంటల జాబితాలోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మిర్చి రైతులు ఖాళీసంచులు రూ.60 కొనుగోలు చేస్తే కమీషన్‌దారులు ఖాళీసంచికి రూ.25లు ఇస్తున్నారని రైతులకు ఖాళీసంచికి రూ.60లు చెల్లించాలని అన్నారు. కమీషన్ కూడా 4 నుంచి 5 శాతం తీసుకుంటున్నారని 2 శాతం మాత్రమే కమీషన్ తీసుకోవాలని స్పష్టంచేశారు. స్వామినాధన్ కమీషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టులు నిర్మించేటప్పుడు నిపుణుల సలహాలు తీసుకోవాలని దానివలన ప్రజాధనం వృధా కాదని పేర్కొన్నారు. ఈనెల 20న వైరాలో తలపెట్టిన జిల్లా రైతుసంఘం మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో రైతుసంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, రాష్ట్ర రైతుసంఘం సీనియర్ నాయకులు అడపా రామకోటయ్య, జమ్ముల జితేందర్‌రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సబ్యులు యర్రా బాబు, తాటి వెంకటేశ్వర్లు, రైతుసంఘం మండల కార్యదర్శి తండు సోమయ్య, పెదమళ్ల రత్తమయ్య, స్వర్ణ రమేష్, తోటపల్లి సీతారాములు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తొలుత రైతుసంఘం జెండాను తాతా బాబు, పెదమళ్ల రత్తమయ్య ఆవిష్కరించారు. అనంతరం రైతుసంఘం మండల అధ్యక్షుడిగా దేరంగుల లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శిగా తండు సోమయ్య తోపాటు 15 మంది కార్యవర్గ సబ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సంక్షేమ బోర్డు ఎత్తివేసే కుట్రలు తిప్పికొట్టండి

బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మహాసభలో ప్రవీణ్‌కుమార్

ప్రజాపక్షం/ఖమ్మం : భవన నిర్మాణ కార్మిక సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన సంక్షేమ బోర్డును ఎత్తివేసే కేంద్ర ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారగోని ప్రవీణ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో శనివారం నిమ్మటూరి రామకృష్ణ అధ్యక్షతన నాల్గవ మహాసభలు జరిగాయి. సభకు ముందు ఎఐటియుసి పతాకాన్ని మారగోని ఆవిష్కరించారు. మహాసభలో ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా భవన నిర్మాణ కార్మికులకు వేతనాలు అందడం లేదన్నారు. ఒకవైపు వేతన ఇబ్బందులతో పాటు మరో వైపు వలస కూలీల వలన బతుకు భారంగా మారుతుందన్నారు. వలస కూలీల కారణంగా స్థానిక కూలీలకు గిట్టుబాటు కూలీ లభించడం లేదన్నారు. సిపిఐకి చెందిన ఇంద్రజిత్ గుప్తా, చతురానన్ మిశ్రా కేంద్ర ప్రభుత్వంలో మంత్రులుగా కొనసాగినప్పుడు అప్పటి ప్రధానమంత్రి ఐకె గుజరాత్‌తో చర్చించి భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయించారని ప్రవీణ్‌కుమార్ తెలిపారు. సంక్షేమ బోర్డు 1996 కేంద్రంలో ఏర్పాటైతే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు కావడానికి 2009 వరకు పట్టిందన్నారు. 2004 నుంచి 2014 వరకు యుపిఏ ప్రభుత్వంలో రూ.7వేల కోట్లు సంక్షేమ బోర్డుకు కేటాయిస్తే 2014 నుంచి ఇప్పటి వరకు బిజెపి పాలనలో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 18 లక్షల మంది సభ్యులు తమ సభ్యత్వ రూపంలో రూ.1000 కోట్లు చెల్లించారన్నారు. ఆ డబ్బులను కూడా గత ప్రభుత్వం కాళేశ్వరానికి మళ్లించిందన్నారు. తిరిగి ఆ డబ్బులను సంక్షేమానికి కేటాయించాలని అదనంగా మరి కొన్ని కేటాయింపులు జరపాలని ప్రవీణ్‌కుమార్ కోరారు. ప్రమాదంలో మరణిస్తే వచ్చే మొత్తాన్ని రూ. 10 లక్షలకు పెంచాలని, సహజ మరణానికి ఇచ్చే మొత్తాన్ని మూడు లక్షలకు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు పెన్షన్ చెల్లించాలని నెలకు ఆరువేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో జరిగే ఆందోళనను కార్మికులు జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సభలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి శింగు నర్సింహారావు, ఎఐటియుసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజి క్లెమెంట్, జిల్లా కార్యదర్శి తోట రామాంజనేయులు, కార్యనిర్వహక అధ్యక్షులు రావి శివ రామకృష్ణ, నాయకులు సిహెచ్ సీతామహాలక్ష్మి, పిల్లి రమేష్, పి. మోహన్‌రావు, మల్లేష్, షేక్ ఇబ్రహీం, ఆహ్వాన సంఘం అధ్యక్షులు పగడాల మల్లేష్, రావుల హన్మంతరావు, ప్రతానపు రామనాథం, జొన్నలగడ్డ వెంకన్న, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక : భవన నిర్మాణ కార్మిక సంఘం ఖమ్మంజిల్లా నూతన కమిటీని మహాసభలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నిమ్మటూరి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి గాదె లక్ష్మి నారాయణ ఎన్నికయ్యారు. 15 మందితో కార్యవర్గం, 61 మందితో జిల్లా కమిటీని ఎన్నుకున్నారు.

కాంట్రాక్ట్ కార్మికులకు తక్షణం కనీస వేతనాల జీవో విడుదల

ఎఐటియూసి రాష్ట్ర కార్యదర్శి శింగు నరసింహారావు డిమాండ్

ప్రజాపక్షం/బూర్గంపాడు: కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాల జీవోను విడుదల చేయాలని ఏఐటియూసి రాష్ట్ర కార్యదర్శి శింగు నరసింహారావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కెవి రావులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బూర్గంపాడు మండలంలోని లక్ష్మీ పురం ఫిమాకెమ్ కంపెనీ కాంట్రాక్ట్ కార్మికుల సమావేశంలో గడ్డం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను 2012 నాటి జీవో నెంబర్ 11 ప్రకారం వీడిఏ కలిపి చెల్లిస్తున్నారని, 15 సంవత్సరాల కాలంలో నిత్యవసర వస్తువుల ధరలు అనేక రేట్లు పెరిగాయని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు కూడా పెంచాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. అన్ స్కిల్డ్ కార్మికులకు కనీస వేతనం నెలకు రూ.26వేలు తగ్గకుండా ఆపై క్యాడర్లకు అంతకంటే ఎక్కువగా నిర్ణయించి జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాలు జీవోలు సాధించేందుకు కార్మికులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో కార్మిక వర్గానికి మొండి చేయి చూపిందని, బడా కార్పొరేట్ పెట్టుబడిదారులకే రాయితీలు కల్పించాలని, పేదల పొట్టలు కొట్టి పెద్దల బొజ్జలు నింపుతున్నారని విమర్శించారు. బిజెపి మోడీ ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని, ఇందు కొరకు కార్మిక వర్గం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. బిజెపి పాలనలో సంపన్నులు మరింత సంపన్నులుగా పేదలు మరింత పేదలుగా మారుతున్నారని అన్నారు. రూపాయి విలువ పడిపోయి నిత్యవసర ధరలు విపరీతంగా పెరిగాయని దేశంలో 100కోట్ల ప్రజల కొనుగోలు శక్తి క్షీణించిందని సంస్థలు వెల్లడించాయని అన్నారు. బిజెపి మత రాజకీయాలు చేస్తూ తక్షణ ప్రజా సమస్యల నుండి ప్రజల దృష్టిని మరల్చుతుందని విమర్శించారు. కార్మిక వర్గం అప్రమత్తంగా ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి బర్ల వెంకటేశ్వర్లు, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

సిఎంఆర్ బియ్యం తరలిస్తే కఠిన చర్యలు

ప్రజాపక్షం/ అశ్వారావుపేట : అక్రమంగా సిఎంఆర్ బియ్యం తరలిస్తే కఠినచర్యలు తప్పవని సివిల్ సప్లయి టాస్క్‌ఫోర్స్ అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ హెచ్చరించారు. ప్రభుత్వం రైతుల నుండి సేకరించిన ధాన్యం సిఎంఆర్ పద్ధతిలో రైస్ మిల్లులకు తరలించటం జరుగుతుందని, నిర్ధేశించిన బియ్యం ప్రభుత్వానికి ఇవ్వకుండా మిల్లర్లు బయట మార్కెట్‌లో విక్రయిస్తే శాఖపరంగా చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. స్థానిక రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టు వద్ద శుక్రవారం రాత్రి నిఘా వేసిన టాస్క్ ఫోర్స్ బృందం శనివారం వరకు 12 బ్యియం లారీలను తనిఖీ చేశారు. నల్గొండ, వరంగల్, ఖమ్మం, కరీంనగర్ జిల్లాల నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాకినాడ పోర్టుకు వెళ్తున్న బియ్యం లారీలను చెక్‌పోస్టు వద్ద ఆపి సోదాలు నిర్వహించారు. ఎక్కడ నుండి బియ్యం లారీలు వస్తున్నాయని, ఎక్కడకు తరలిస్తున్నారనే వివరాలను లారీ డ్రైవర్లను నుండి సేకరించారు. అనుమతి పత్రాలను తనిఖీ చేసి నిర్ధారణ కోసం ఆయా జిల్లాల సివిల్ సప్లయి అధికారులకు సమాచారం ఇచ్చారు. లారీలు బయలుదేరిన మిల్లుల్లో అక్కడ అధికారులు సోదాలు నిర్వహించి 10లారీల అనుమతులు సక్రమంగా ఉన్నాయని చెప్పటంతో వాటిని విడుదల చేశారు. నల్గొండ జిల్లాకు చెందిన మరో రెండు లారీల వివరాల కోసం టాస్క్‌ఫోర్స్ అధికారులు వేచి చూస్తున్నారు. ఈసందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం మిల్లర్లకు ఇచ్చిన ధాన్యంకు బదులు బియ్యం ఖచ్చితంగా తిరిగి అందించాలని, అలా కాకుండా బయట మార్కెట్‌కు తరలిస్తే సహించేది లేదన్నారు. అక్రమంగా సిఎంఆర్ బియ్యం తరలింపుపై సివిల్ సప్లయి టాస్క్‌ఫోర్స్ నిఘా ఉంచినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో సిఐ వసంతరావు, ఎస్సైలు కృష్ణ, జంగయ్య, భాస్కర్, ఇతర సిబ్బంది ఉన్నారు.

పదో తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

కలెక్టర్ జితేష్ వి పాటిల్

ప్రజాపక్షం/భద్రాచలం : పదో తరగతి పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. శనివారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో పదవ తరగతి పరీక్షల నిర్వహణపై జిల్లాస్థాయి సమన్వయ కమటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 21వ తేది నుండి ఏప్రిల్ 4వ తేది వరకు ఉదయం 9.30 గం.ల నుండి మధ్యాహ్నం 12 గం.వరకు జరిగే పదో తరగతి పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని పరీక్షా కేంద్రాల్లో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో 73 పరీక్షా కేంద్రాల్లో 12282 మంది విద్యార్థులు పరీక్షలకు హాజర వుతారని, 73 మంది చీఫ్ సూపరింటెండెంట్‌లు, ఐదు గురు ఫ్లయింగ్ స్కాడ్‌లు, ఏడుగురు రూట్ ఆఫీసర్లు, 26 మంది కస్టోడియన్స్, 73 మంది డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్స్, 73 మంది సిట్టింగ్ స్కాడ్‌లను ఏర్పాటు చేస్తు న్నట్లు చెప్పారు. పోలీస్ స్టేషన్ నుండి పరీక్షా కేంద్రానికి ప్రశ్నాపత్రాల రవాణా, పరీక్ష అనంతరం సమాధాన పత్రాలు పోస్టాఫీస్‌కు తరలింపు భద్రంగా జరిగేలా బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద మౌళిక సదుపాయాలను మున్సిపల్, పంచాయితీ అధికారులు పర్యవేక్షించాలని, పరీక్ష సమయంలో జిరాక్స్ సెంటర్లు మూసేయాలని, అదనపు బస్సులు నడపాలని, పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ సెంటర్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుకోవాలని వైద్య ఆరోగ్య శాఖాధికారులను, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వరచారి, జిల్లా వైద్యాధికారి భాస్కర్ నాయక్, విద్యుత్ శాఖ అధికారి మహేందర్, పోలీస్ శాఖ అధికారులు, ఆర్డిసి అధికారులు పాల్గొన్నారు.

పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు పరిష్కరించాలి

జిల్లా వ్యాప్తంగా భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి దాఖలైన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ పంచాయితీ, నీటిపారుదల, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు జిల్లాలోని సంబంధిత అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొబైల్ యాప్ ద్వారా ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు క్షేత్రస్థాయిలో పరిశీలన ప్రక్రియ నిర్వహించాలన్నారు. నీటిపారుదల శాఖాధికారులు ఆయా సిబ్బందికి ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ కోసం ప్రతీ రోజు లక్ష్యాలను నిర్ధేశించాలన్నారు. నీటిపారుదల శాఖ పరిధిలో తనిఖీల సమ యంలో ఎట్టిపరిస్థితుల్లో నీటి వనరులు బఫర్ జోన్ ఎఫ్‌టిఎలలో ఉండరాదన్నారు. లే అవుట్ క్రమబద్ధీకరణ సమయంలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, అప్రోట్ రోడ్, ప్లాట్ల మధ్య రోడ్లు సరిగా ఉండేలా చూడాలన్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు, పంచాయితీ కార్యదర్శులు ముందుగా పెండింగ్ దరఖాస్తుల లొకేషన్‌ను గుర్తించాలని సూచించారు. అధికారులంతా సమన్వయంతో క్షేత్రస్థాయిలో పర్యటించి రెండు వారాల్లో పని పూర్తి చేయాలన్నారు. ఇందుకు సంబంధించి తగిన చర్యలకు పూనుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాలరావును ఆదేశించారు.

క్రమశిక్షణ, పట్టుదలతో విద్యాభ్యాసం

శ్రీ గ్లోబల్ హైస్కూల్ కరస్పాండెంట్ దివాకర్ రెడ్డి

ప్రజాపక్షం/చింతకాని: విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో కూడిన విద్యనభ్యసించాలని నాగులవంచ శ్రీ గ్లోబల్ హైస్కూల్ కరస్పాండెంట్ ఇనుకుళ్ల దివాకర్ రెడ్డి సూచించారు. శుక్రవారం రాత్రి నాగులవంచ శ్రీ గ్లోబల్ హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలు చిన్నారుల కేరింతల మధ్య పాఠశాల ఆవరణలో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివాకర్ రెడ్డి మాట్లాడుతూ మనిషి జీవితంలో విద్యార్థి దశ ఎంతో కీలకమని, ఈ దశలోనే విద్యార్థులు ఒక నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఏర్పరుచుకుని దానిని సాధించుకోవడానికి నిరంతరం శ్రమించాలని పేర్కొన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యార్థులే దేశానికి ముఖ్యమైన వనరులన్నారు. జీవితాన్ని ధైర్యంగా ఎదుర్కొని సంతోషంగా జీవించగల మానసిక స్థైర్యాన్ని తమ విద్యా సంస్థ అందిస్తుందన్నారు. పిల్లల ముఖాలపై చిరునవ్వు చెదరనీయకుండా జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించేలా పైచదువులలో ఉపయోగపడే ప్రాక్టికల్ నాలెడ

ఓట్ల కౌంటింగ్ కేంద్రం పరిశీలన

ప్రజాపక్షం/కరీంనగర్ప్రతినిధిః కరీంనగర్‌లోని డా.బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో గల ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారి,కలెక్టర్ పమేలా సత్పతి శనివారం సందర్శించారు. కౌంటింగ్ కేంద్రంలో ఏర్పాట్లను పర్యవేక్షించారు. కౌంటింగ్ కోసం ప్రత్యేకంగా తయారు చేయించిన పిజియన్ బాక్సులను, సిసి కెమెరాలను పరిశీలించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ ఈ నెల 3 నుంచి జరగబోయే కౌంటింగ్ కోసం మైక్రో అబ్జర్వర్లు, సూపర్‌వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రాడ్యుయేట్ ఓట్ల కోసం మొత్తం 21 , టీచర్స్ 14 సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి టేపతి వద్ద మైక్రో అబ్జర్వర్, సూపర్‌వైజర్,ఇద్దరుకౌంటింగ్ అసిస్టెంట్లు విధులుంటాయని తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియకు సుదీర్ఘ సమయం పట్టే అవకాశం ఉన్నందున కౌంటింగ్ సిబ్బంది 3 షిఫ్టులలో విధులు నిర్వహిస్తారని వెల్లడించారు. అడిషనల్ కలెక్టర్లు ప్రవుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, ఆర్డీవో మహేశ్వర్ పాల్గొన్నారు.

నాలా ఆక్రమణలపై ఆందోళన

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో అల్గునూర్ మామిడికుంట నాలా ఆక్రమణలకు గురవుతున్న క్రమంలో ముదిరాజ్ సంఘం బాధ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం నాలాలో మట్టి డంపు చేయిస్తుండగా పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్న ముదిరాజ్ సంఘం నాయకులు, సభ్యులు ఆందోళనకు దిగారు. సంవత్సరాల నుంచి నాలా వెళ్తున్నా ఆక్రమణలో నాలా మూసుకుపోతుండడంతో వర్షాలతో వచ్చే నీరు ఇండ్లలోకి వెళ్తున్నదని నిరసన తెలిపారు. పనులు వెంటనే ఆపేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రోడ్డుపై ఆందోళన చేపడతామని తేల్చి చెప్పడంతో మట్టి డంపు చేయకుండా వెనుదిరిగారు. ఈ విషయంలో అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరించడంతో గంగపుత్ర సంఘం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యను పరిష్కరించడంలో కార్పోరేషన్ అధికారులు వెంటనే స్పందించాలని డిమాండ్ చేస్తున్నారు.

సిఎం రేవంత్‌ను కలిసిన ఎమ్మెల్యే

ప్రజాపక్షం/చొప్పదండిః రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌తో కలిసి శనివారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్సీ ఎన్నికలపై ముఖ్యమంత్రి ఆరా తీసినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేయగా సీఎం సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు.

కమ్యూనిటీ హాలులో మహిళా దినోత్సవం

ప్రజాపక్షం/రామగిరి ః రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో ఈ నెల 8నస్థానిక కమ్యూనిటీ హాలు నందు సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రామగుండం3 ఏరియా సేవా అధ్యక్షురాలు ఎన్.అలివేణి సుధాకరరావు కోరారు.శనివారం సెంటినరీ కాలనీలోని సేవా భవనంలో సేవా సభ్యులతో మహిళా దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో వారు మాట్లాడారు. పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డిపియం గుర్రం శ్రీహరి, కోఆర్డినేటింగ్ అధికారి పి.రాజేశం, సేవా కార్యదర్శి మల్లీశ్వరి, సంయుక్త కార్యదర్శి ఉమాదేవి, సేవా కోఆర్డినేటర్ కె.సుధాకర్, సేవా సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయికి 'ఐపిఎస్' విద్యార్థులు

ప్రజాపక్షం/సుల్తానాబాద్ ః ఇటీవల హైదరాబాదులో విశ్వం ఎడ్యూ గామా అధ్వర్యంలో నిర్వహించిన అబాకస్, వేదిక్ గణిత, స్పెల్ బి రాష్ట్ర స్థాయి పోటీల్లో సుల్తానాబాద్ పట్టణంలోని ఇండియన్‌పబ్లిక్ పాఠశాల విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. సుల్తానాబాద్ స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు హాజరవ్వగా కే.మాన్ వీక్ మూడవ తరగతి విద్యార్థి,ఎం రితన్య ఐదో తరగతి విద్యార్థిని,ఎం సంచిత్ రెండవ తరగతి విద్యార్థి ఉత్తమ ప్రతిభకనబరిచి ఈ నెల రెండవ తేదీన హైదరాబాద్ లో జరిగే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారని పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించి మాట్లాడుతూ అబాకస్, స్పెల్ బి పోటీలతో విద్యార్థుల్లో నైపుణ్యత,ఆలోచన విధానం, గణితంపై మక్కువ పెరుగుతుందన్నారు. ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పొదుపు సంఘం బీమా డబ్బు అందజేత

ప్రజాపక్షం/శంకరపట్నంః మండల కేంద్రంలోని కేశవపట్నం గ్రామానికి చెందిన బొంగోని చక్రపాణి (55) ఇటీవల మృతి చెందారు. కేశవపట్నం పురుషుల పొదుపు సంఘంలో సభ్యునిగా ఉన్న బీమా పొదుపు డబ్బులు శనివారం సామూహిక నిధి బీమా 1, 2, కింద రూ.60 వేలు, అభయనిధి విపత్ సహాయం రూ. 10 వేలు మొత్తంగా రూ.70 వేలు మృతుడి భార్య బొంగోని కళావతి, కుమారుడు బన్నీలకు పురుషుల సంఘం పాలకవర్గం అందజేశారు. సంఘ అధ్యక్షుడు రాచర్ల మల్లేశం,ఉపాధ్యక్షుడు వెంకటేషం,పాలకవర్గ సభ్యుడు మేకల రమేష్, ఘనకుడు రాజేష్, సంఘం సభ్యుడు బుర్ర సత్యనారాయణగౌడ్ ఉన్నారు.

కోదండరామ్‌ను కలిసిన జెఏసి నాయకులు

ప్రజాపక్షం/ధర్మపురిః ఎమ్మెల్సీ ప్రొ.కోదండరాంను శనివారం ఉద్యమకారుల జెఏసి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంజయ్ ఆధ్వర్యంలో నాయకులు హైదరాబాద్‌లోకలిశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించిన ఉద్యమకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఉద్యమకారుల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వివరించి సానుకూల ప్రకటన చేయించే దిశగ చొరవ చూపాలని వారు కోరారు.

ఇసుక లేక కార్మికులకు పని కరువు

భవన నిర్మాణ కార్మిక సంఘం సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు

ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ః కార్మికులకు ఇసుక లేక పని దొరకడం లేదని, ప్రతి రోజు ఇసుకకు, మొరానికి పర్మిషన్ ఇవ్వాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం తంగళ్లపెల్లి మండలం బద్దెనపల్లి, నేరేళ్ల సుతారి సంఘాల సమావేశాలు నిర్వహించారు. ఆయన మాట్లాడారు. ఈ నెల 28న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 44 కార్మిక చట్టాలను ఎత్తివేసి, కార్మికుల పొట్టలు కొట్టే విధానానికి పాల్పడుతుందని కనీస వేతనాల చట్టం నిత్యవసరాల ధరలకు అనుగుణంగా కూలీరేట్లు పెరిగే విధంగా ఉండాలని అన్నారు. బ్రిటీష్ సామ్రాజ్య వాదులతో సైతం కొట్లాడి సాధించుకున్న కార్మిక చట్టాలను బిజెపి అధికారంలోకి వచ్చి ఎత్తివేసే కుట్ర చేస్తుందని, ప్రభుత్వంఈనిర్ణయాన్ని మానుకోవాలని అన్నారు. లేబర్ కార్డుకు థంబ్ సిస్టం విధానాన్ని రద్దు చేయాలని మెడికల్ క్లెయిమ్‌లు అవడం లేదని వెంటనే, కార్మికులకు బెనిఫిట్స్ అం దించాలని ఆన్లైన్ విధానంరద్దు చేయాలని డిమాండ్ చేశారు. 55 సంవత్సరాలు నిండితే 5వేలపెన్షన్ ఇవ్వాలని, కార్మికులు సహజ మరణం చెందితే 5లక్షలు, ఆక్సిడెంట్‌కు గురైతే 10లక్షలు ఇన్సురెన్స్ కల్పించాలన్నారు.ఎఐటియుసి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గాజుల పోశెట్టి, బాలయ్య, రవీందర్, వెంకటేషం, నరసింహ, మల్లేశం, దేవరాజు పాల్గొన్నారు.

'బండలవాగు'కు 'ఎల్లంపల్లి' నీరు

ప్రజాపక్షం/అంతర్గాంః 'తలాపున పారుతుంది గోదారి... మన చేను... మన చెలక ఏదారి...' అనే పాటలను రైతన్నలు నాడు పాడుకున్నారు. అయితే నేడు పాడుకునే రోజులు పోయ్యాయి. ఎందుకంటే రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పాదయాత్ర, పట్టుదల, కృషితో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నీరు నియోజకవర్గంలోని పాలకుర్తి మండలం కుక్కలగూడూర్ బండలవాగు ప్రాజెక్టు చెరువులోకి చేరాయి. ఇది అక్షరాల నిజం. శనివారం ఎల్లంపల్లిరామగుండం ఎత్తిపోతల పథకం డెలివరీ ఛాంబర్ ద్వారా ఎల్లంపల్లి నీటిని బండలవాగు ప్రాజెక్టు చెరువులోకి ఎత్తిపోసి పంట పొలాలకు అందించినట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, ఉమ్మడి రామగుండం మండల మాజీ ఎంపీపీ ఉరిమెట్ల రాజలింగం తెలిపారు. ప్రయోగాత్మకంగా ఇది విజయవంతం కావడంతో త్వరలో ఎత్తిపోతలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. దీంతో బండలవాగు చెరువు సాగు భూముల రైతన్నల కష్టాలు దూరం కానున్నాయన్నారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు పూర్తయి ఏళ్లు గడుస్తున్న గత భారాస ప్రభుత్వం చేపట్టని ఎల్లంపల్లిబండలవాగు ఎత్తిపోతల పథకాన్ని ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ ఎట్టకేలకూ పూర్తి చేయడం ఈ ప్రాంతానికే గర్వకారణమని ఉరిమెట్ల రాజలింగం అన్నారు.

మోడల్‌వార్డులుగా తీర్చిదిద్దాలి

పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీహర్ష

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి ః విధులను పారదర్శకంగా నిర్వహిస్తూ మన పరిధిలోని వార్డులను మోడల్ వార్డులుగా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం ఎన్టిపిసి లోని మిలీనియం ఆడిటోరియం లో నూతనంగా గ్రూప్ 4 ద్వారా ఎంపికైన వార్డ్ అధికారులు జూనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అకౌంట్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె. అరుణశ్రీతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ మున్సిపల్ చట్టం పై నూతనంగా ఎంపికైన వార్డు అధికారులు, ఇతర గ్రూప్ 4 ఉద్యోగులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలనిసూచించారు. వార్డులో పారిశుధ్య పనులను ప్రతి రోజు పర్యవేక్షించాలని, వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణ, వీధి దీపాలు, త్రాగు నీటి సరఫరా, వివిధ రకాల సేవలు ప్రజలకు త్వరితగతిన అందేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పట్టణంలో గ్రీనరీ పెరిగేందుకు అవసరమైన చర్యలు పటిష్టంగా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. పబ్లిక్ ప్లేసెస్ లో పారిశుధ్యం పకడ్బందీగా ఉండేలా చూడాలని, రోడ్లపై ఎక్కడ చెత్త ప్లాస్టిక్ ఉండకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ తెలిపారు. వార్డులలో చేపట్టే అభివృద్ధి పనులలో నాణ్యత తగ్గకుండా పర్యవేక్షించాలని అన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

శిక్షణకు రిజిస్ట్రేషన్లు ప్రారంభం

టాస్క్ ద్వారా వివిధ కోర్సులు శిక్షణకు రిజిస్ట్రేషన్లు ప్రారంభం అవుతున్నాయని కోయ శ్రీ హర్ష శనివారం తెలిపారు.పెద్దపెల్లి జిల్లాలోని నిరుద్యోగ విద్యార్థిని విద్యార్థులు ఇటీవల రాష్ట్ర ఐటీ శాఖమంత్రి ప్రారంభించినటువంటి నైపుణ్యాభివృద్ధి కేంద్రం టాస్క్ ద్వారా వివిధ కోర్సులకు సంబంధించి శిక్షణ తరగతులను ప్రారంభిస్తున్నామని తెలిపారు.వెబ్ అప్లికేషన్స్, జావా ప్రోగ్రామింగ్, పైతాన్ ప్రోగ్రామింగ్, సి ప్రోగ్రాం సి ప్లస్ ప్రోగ్రామింగ్ టాటా ప్లస్ ప్రోగ్రామింగ్, అర్థమెటిక్ అండ్ రీజనింగ్, ప్రజెంటేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్,టాలీ,జిఎస్టిపై కోర్సులలో విద్యార్థులు ముఖ్యంగా ఇంజనీరింగ్ డిగ్రీ ఎంసీఏ పాలిటెక్నిక్ చదువుతున్న లేదా పూర్తి చేసిన విద్యార్థులు శిక్షణ తీసుకోవడానికి అర్హులన్నారు. ఇటీవల యాక్సిస్ బ్యాంక్ నిర్వహించిన జాబ్ మేళాలో మా సెంటర్లో శిక్షణ తీసుకున్న విద్యార్థులు భవాని రసజ్ఞ హేమంత్‌లకు 2.4 లక్షల ప్యాకేజీతో ఉద్యోగాలు లభించాయని టాస్క్ మేనేజర్ గంగ ప్రసాద్ తెలిపారు. ఆసక్తి కల విద్యార్థులందరూ తమ పేర్లను నమోదు చేసుకోవాలని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

శ్రీచైతన్య, నారాయణ విద్యాసంస్థలపై చర్యలేవి?

ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ః ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న శ్రీ చైతన్య, నారాయణ ప్రయివేట్ కార్పోరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంగూరి రంజిత్ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా డిఈవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ చైతన్య నారాయణ విద్యాసంస్థలు ముందస్తు అడ్మిషన్లకు ప్రభుత్వం అరికట్టాలని ఆయన అన్నారు. ఈ విద్యాసంవత్సరం ముగియకముందే తమ విద్యాసంస్థల్లో అడ్మిషన్లుప్రారంభం అయ్యాయని, విద్యార్థులు ప్రవేశం పొందాలని పట్టణాల్లో, గ్రామాల్లో ప్రచారం చేస్తున్నారని అన్నారు. వెంటనే విద్యాహక్కు చట్టం పూర్తి స్థాయిలో అమలు చేయాలని ప్రయివేటు, కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేశారు. నాయకులు దొబ్బల ప్రవీణ్, జాషువా, నివాస్ తదితరులు పాల్గొన్నారు.

అన్నింటా రాణించాలి

ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ః చిన్నారులకు పాఠశాల వాతావరణంలో చదువుతోపాటు సాంస్కృతిక తదితర అన్ని అంశాలపై అవగాహన కలిగి ఉండాలని వికాస్ హైస్కూల్ ప్రిన్సిపాల్ మధుమోహన్ అన్నారు. శనివారం వికాస్ హైస్కూల్‌లో గ్యాడ్యుయేషన్ డేను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుండే సమాజంలో విలువైన వ్యక్తులు,సాంస్కృతిక అంశాలపై అవగాహన కలిగి ఉండేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడుతాయని అన్నారు. సిబిఎస్ఈ ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమ,డైరెక్టర్ పత్యూష, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణ అమలైతేనే అమరుల ఆత్మకు శాంతి

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః ఆగస్టు 1 న ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుతో వర్గీకరణ పోరాటం విజయం సాధించిందని, అది మాదిగ అమరవీరులకు అం కితమిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్ మాదిగ అన్నారు. కరీంనగర్ కోర్టు వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల సంస్మరణ కా ర్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ మందకృష్ణ మాది నాయకత్వంలో ఎస్సీల వర్గీకరణ కోసం జరుగుతున్న పో రాటంలో మాదిగ బిడ్డలు తమ ప్రాణాలు జాతి భవిష్యత్తుకోసంఅర్పించారని, ఆ అమరుల త్యాగాల ఫలితంగా నేడు వర్గీకరణ సాధించామన్నారు. ప్రాణత్యాగం చేసిన అమరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం మార్చి 1 న మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుతామనితెలిపారు.మాదిగ అమరవీరుల చావుకు కారణం కాంగ్రెస్ పార్టీ అని ఆరోపించారు. తక్షణమే వర్గీకరణ లోపాలను సవరించి ఎస్సీలను ఏబిసిడిలుగా వర్గీకరించాలని డిమాండ్ చేశారు. ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు బోయిని కొమురన్న,దప్పుకళామండలి జిల్లా అధ్యక్షుడు అంబాల ప్రభాకర్,జిల్లాఅధికార(ప్రతినిధి దండు అంజయ్య, సముద్రాల అజయ్, చెంచాల నవీన్, గోష్కి శంకర్, తాండ్ర శంకర్ బాబు, అలువాల సంపత్, దండు వరలక్ష్మి, గడ్డం కొమురక్క, ఎలుకపెల్లి పౌలు, గసికంటి కుమార్, సంపత్తి అశోక్, బోయిని దివాకర్ తదితరులున్నారు.

గెలుపు సంబరాలకు సిద్ధం కండి : నరేందర్‌రెడ్డి

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధిః పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వార్ వన్ సైడ్ జరిగిందని, గెలుపు కాంగ్రెస్ పార్టీదేనని, కార్యకర్తలంతా సంబరాలకు సిద్ధం కావాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం కలెక్టర్ వద్ద గల ఓ హోటల్ వద్ద కార్యకర్తలతో సరదాగా చాయ్ తాగుతూ చిట్ చాట్ చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ రాకముందు నుంచే తన ప్రచారం ఉమ్మడి నాలుగు జిల్లా పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లోని ఉద్యోగ, నిరుద్యోగ పట్టభద్రులను ప్రత్యక్షంగా కలిసి తాను ఎమ్మెల్సీగా గెలిస్తే ఎలాంటి ప్రణాళికతో ముందుకెళ్తానో చెప్పడం జరిగిందని, వారంతా తన అభ్యర్థనను జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత వేశారని తెలిపారు. రేపటి కౌంటింగ్‌లో తాను మొదటి ప్రాధాన్యత ఓటుతోనే గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ లేనంతగా శాతం పెరిగిందని, బిజెపి బిఎస్పీ పార్టీల అభ్యర్థులు సోషల్ మీడియా వేదికగా తనపై చేసిన ఆరోపణలను, విష ప్రచారాన్ని పట్టభద్రులు నమ్మలేదని, ఓటరు సైలెంట్‌గా ఓటు వేసి తన పని తాను చేసుకుని వెళ్లాడన్నారు. తన గెలవును జీర్ణించుకోలేని వారే ఓడిపోతున్నారని, మూడో స్థానానికి వెళ్తున్నాడని గ్లోబల్ ప్రచారానికి తెరలేపారని మండిపడ్డారు. కోట్ల రూపాయాలతో పట్టుబడ్డ, ప్రతిపక్షాలకంటే చేసింది నేరం కాదని, తాను ఫోన్ లిస్ట్ చేయనని, తన కళాశాలలో ఫీజులు తక్కువ చేయడని విష ప్రచారం చేస్తున్నారని, అవన్నీ పట్టభద్రులు పట్టించుకోలేదన్నారు. తన ప్రచారంలో అల్ఫోర్స్ కుటుంబ సభ్యులతో పాటు కాంగ్రెస్ శ్రేణులంతా కష్టపడి తనకు మద్దతుగా నిలిచారని, వారందరికీ తాను రుణపడి ఉంటానని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన సోనియాగాంధీకి విజయాన్ని బహుమతి ఇస్తానన్నారు.

బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలివే

ప్రజాపక్షం/రామగిరి ః ఫిబ్రవరి నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.వారు మాట్లాడుతూ ఫిబ్రవరి నెలలో రామగుండం3 ఏరియాకు నిర్దేశించిన 5.44 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 5.64 లక్షల టన్నులు అనగా 104 శాతం బొగ్గు ఉత్పత్తితో పాటు, నిర్దేశించిన 40.30 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి(మట్టి)వెలికితీత లక్ష్యానికి గాను, 37.05 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 92 శాతం ఓ.బి (మట్టి) వెలికితీయడం జరిగిందని, అదేవిధంగా 5.92 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. తదుపరి గనులవారిగా ఉత్పత్తి వివరాలను తెలియజేస్తూ ఫిబ్రవరి నెలలో ఓ.సి.పి1 గనికి నిర్దేశించిన 2.74 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 2.93 లక్షల టన్నులు అనగా 107 శాతం, ఓ.సి.పి2 గనికి నిర్దేశించిన 2.70 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 2.70 లక్షల టన్నులు అనగా 100 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు.అందుకు కృషి చేసిన ఉద్యోగులందరికి వారు అభినందనలు తెలియజేశారు. భవిషత్తులో కూడా లక్ష్యానికి అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయడానికి తగిన చర్యలు తీసుకుంటూ విధులు నిర్వహించాలని కోరారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఇంకా కొద్ది రోజులు మాత్రమే ఉన్నాయని, ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించడానికి కృషి చేయాలన్నారు. సమష్టి కృషితోనే సత్ఫలితాలు చేకూరుతాయని ఆయన వివరించారు.

నేరాల నియంత్రణలో జాగిలాలు కీలకం

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి ః నేరాల నియంత్రణలో, నార్కోటిక్, ఎక్సప్లోసివ్ గుర్తింపు లో పోలీస్ జాగిలాల పాత్ర చాలా కీలకమని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్‌అన్నారు. శనివారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కు రంగారెడ్డి జిల్లా మొయినాబాద్‌లోని ఇంటిగ్రేటెడ్ ఇంటెలిజెన్స్ ట్రైనింగ్ అకాడమీలో ఏడాది పాటు శిక్షణ పొందిన 24వ బ్యాచ్‌కి చెందిన జాగిలాలు శుక్రవారం పాసింగ్ అవుట్ పూర్తి చేసుకొని మూడు జాగిలాలు అందులో మూడు డాగ్స్ నార్కొటిక్ డాగ్ (జెస్సి) గంజాయి, మత్తు పదార్థాల గుర్తింపు లో, స్నిపర్ డాగ్ (రైడర్) ఎక్స్ ప్లోజివ్ గుర్తింపు లో, ట్రాకర్ డాగ్ (టైసన్) వివిధ రకాల నేరాలకు పాల్పడిన నిందితులను గుర్తించడంలో సంవత్సరకాలం శిక్షణ పొంది కమిషనరేట్‌కు రావడం జరిగిందనీ తెలిపారు. సీపీ మాట్లాడుతూ..నేరాల నియంత్రణలో పోలీసులకు జాగిలాలు ఎంతో సహకరిస్తాయన్నారు.అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి రాజు, ఎఆర్‌ఎసిపి ప్రతాప్, ఆర్‌ఐలువామనమూర్తి,శ్రీనివాస్,మల్లేశం, సంపత్, సిసి హరిష్‌ఉన్నారు.

క్యాటగిరి వేతనాలు అమలు చేయాలి

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి ః సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె 2,2ఏ ఇంక్లైన్‌లలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను ఇబ్బందులకు గురి చేయవద్దని, వారికి క్యాటగిరి వేతనాలు అమలు చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. శనివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన క్యాంటీన్ వర్కర్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి జిడికె 2వ ఇంక్లైన్,2ఏ ఇంక్లైన్ క్యాంటీన్‌లలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులను గత 20 రోజులుగా మస్టర్లు తక్కువగా ఉన్నాయని యాజమాన్యం వారిని పక్కకు పెట్టడం సరైంది కాదని ఆయన ఆరోపించారు. చాలీచాలని జీతంతో తమ కుటుంబాలను పోషించుకుంటున్న క్యాంటీన్ వర్కర్స్ ను పర్చేస్ డిపార్ట్మెంట్ నుంచి సివిల్ డిపార్ట్మెంట్ కు మార్చకుండా ఇబ్బందులకు గురి చేయడం సరైంది కాదని, వారిని వెంటనే పర్చేస్ డిపార్ట్మెంట్ నుంచి సివిల్ డిపార్ట్మెంట్ కు మార్చాలని అదేవిధంగా క్యాటగిరి వేతనాలు అమలు చేయాలని, వారిని క్యాంటీన్ లలో కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు, లేనిచో ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆర్జీ వన్ అధ్యక్షులు ఎం.ఎ.గౌస్ తో పాటు క్యాంటీన్ వర్కర్స్ పాల్గొన్నారు.

ఎస్ఐ తీరుపై రామగుండం సిపికి ఫిర్యాదు

ప్రజాపక్షం/గోదావరిఖని: ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా గత నెల 27న పెద్దపల్లి జిల్లా అంతర్గాం జడ్పీ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రం వద్ద విధులు నిర్వహించిన అంతర్గాం ఎస్.ఐ. బోయ వెంకటస్వామి అధికార కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలా వ్యవహరించ

కష్టపడితే ఏదైనా సాధ్యమే

ములుగుజిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి: ప్రతి విద్యార్థి లక్ష్యాలను ఏర్పార్చుకొని లక్ష్య సాధనదిశగా కృషి చేస్తూ జీవితంలో ఉన్నత శిఖరాలను అధి గామించి సమాజం అభివృద్ధికి తోడ్పడాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ మాట్లాడుతూ, విద్యాశాఖ ములుగు సమన్వయంతో జిల్లాలోని 6మండలాలలోని20 పాఠ శాలలో 10వ తరగతి చదువుతున్న బాలబాలి కలకు కెరీర్ ఫెయిర్ నిర్వహించనున్నట్లు తెలిపారు. బాలబాలికలకు ఉన్న ంత చదువు కెరీర్ ప్రాముఖ్యతను వివరించినట్లు తెలి పారు. విద్యార్థి దశలో పదవ తరగతి కీలకమని, జీవితంలో ఎద గాలంటే కమిట్మెంట్, కాన్ఫిడెన్స్, ఫ్లక్సీ బుల్టి ఈ మూడు విషయాలు దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగాలని కష్టపడితే ఏదైనా సాధించవచ్చన్నారు. ప్రతి విద్యార్థి లక్ష్యాలను ఏర్పా ర్చు కొని లక్ష్య సాధనదిశగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్స్ నేహారానా, ప్రతినిధులు టీచర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులకు నష్టపరిహారం ఇప్పిస్తాం

వ్యవసాయ శాఖ జిల్లా అధికారి సురేష్

ప్రజాపక్షం/ములుగుప్రతినిధి : జిల్లా కలెక్టర్ ఆదే శాల మేరకు మొక్కజొన్న విత్తన ఉత్పత్తికి సంబం ధించి సింజంట హైటెక్ కంపెనీలకు సంబంధిం చిన రైతులు నష్టపోయిన రైతులను క్షేత్రస్థాయి పరి శీలన చేస్తామని, మూడు వాజేడు, కన్నాయిగూ డెం, వెంకటాపురం మండలాల్లో ఏడు టీమ్స్ ఏర్పాటు చేసి రైతు వారి వివ రాలు సేకరించడం జరుగుతున్నదని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతానికి 414 మంది రైతు లకు సంబంధించి 838 ఎకరాలు వరకు మొక్కజొన్న విత్తన ఉత్పత్తి సంబం ధించివారు నష్టపోయినట్టుగా గుర్తించినట్లు తెలిపారు. ఇంకనూ క్షేత్ర పరి శీలన సోమవారం వరకు కూడా కొనసాగుతుందన్నారు. తదుపరి ఎవరైనా మిగిలిన రైతులు సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారికి వారి వివరాలు అందిస్తే 5వ తేదీ వరకు పూర్తిస్థాయిలో క్షేత్ర పరిశీలన చేసి జిల్లా కలెక్ట ర్‌కు నివేదిక సమర్పించనున్నటుల వారు తెలిపారు.

అదనపు రుసుం తీసుకుంటే చర్యలు

తహసీల్దారు శ్రీనివాసులు

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : మీ సేవా కేంద్రాల ద్వారా అందించు సేవలకు నిర్దేశించిన రుసుం కంటే అదనంగా తీసుకుంటే చర్యలు తీసుకుంటామని భూపాలపల్లి తహసీల్దార్ శ్రీనివాసులు, ఇడిఎం శ్రీకాంత్ తెలిపారు. శనివారం భూపాలపల్లి మండల కేంద్రంలోని మీ సేవా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. సేవల అందుబాటు, ప్రజలకు అంది స్తున్న సౌకర్యాలు తదితర అంశాలను పరిశీలించారు. ప్రజలు ఏవైనా సమ స్యలు ఎదురైతే సంబంధిత అధికారులను సంప్రదించాలని, ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని నిర్వాహకులకు సూచించారు. ప్రజ లకు అంతరాయం లేకుండా సేవలు అందిం చాలన్నారు. మీ సేవా కేంద్రాల ద్వారా అందించు సేవలకు సంబంధించి ధరల పట్టిక ఏర్పాటు చేయాలని మీ సేవా కేంద్రం నిర్వహకులను ఆదేశించారు.

ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సహజం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ సహజమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి కమ్యూనిటీ హాల్లో జిల్లా సంక్షేమ అధికారిగా పని చేసిన కొట్టే చిన్నయ్య పదవీ విరమణ మహోత్సవానికి శనివారం ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా కొట్టే కస్తూరి చిన్నయ్య దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పదని డిడబ్ల్యూగా చిన్నయ్య జిల్లాకు అనేక సేవలు చేశాడని, చిన్నయ్యను జిల్లా అధికారులు ఆదర్శంగా తీసుకొని ముం దుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, పీసీసీ సభ్యులు చల్లూ రి మధు, టిఎన్‌జిఒ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు బూరుగు రవి, వర్ధమాన కవి గాయకుడు బహుజన వాది మచ్చ దేవేందర్, ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి జిల్లా ఇంచార్జ్ అంబాల చంద్రమౌళి, ఐసిడిఎస్ అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

నాటుసారా స్థావరాలపై దాడులు

ఐదుగురిపై కేసు నమోదు

ప్రజాపక్షం/నెక్కొండ: వరంగల్ జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పై శిరీష ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో దాడులు పలు నాటుసార స్థావరాలపై శనివారం ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈ దాడులలో నాటు సార అమ్ముతున్న వారు, నాటు సారా తయారీకి ముడి సరుకు అమ్ముతున్న దుబ్బ పార్వతి సత్యాల వెంకటలక్ష్మి, రాయపురపు లావణ్య, రాయపురపు సారయ్య, అల్లకొండ సాయమ్మల వద్ద నుండి నాటు సారాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం వారిని అదుపులోకి తీసుకున్నా ఎక్సైజ్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు నర్సంపేట ఎక్సైజ్ అధికారులకు వారిని అప్పగించారు. నర్సంపేట ఎక్సైజ్ అధికారులు వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

భార్యాభర్తల ఘర్షణ : భర్త ఆత్మహత్య

ప్రజాపక్షం/నెక్కొండ: వరంగల్ జిల్లా నెక్కొ ండ మండలం లోని వెంకట్ నాయక్ తండ ధా రావత్ శ్రీను, ధారావత్ పద్మ ఇరువురు భార్యా భర్తలు గొడవపడ్డారు. భర్త శ్రీను (42) సంవత్సరాలు, మనస్థాపంతో పురు గుల మందు తాగాడు. విషయం తెలు సుకున్న శ్రీను అన్న, వదిన, హుటాహుటిన వరం గల్ ఎంజిఎం తరలించారు. చికిత్స పొం దుతూ మృతి చెందినట్లు మృతుడి భార్య పద్మ నెక్కొండ పోలీసులకు ఫిర్యాదు చేశారని, విచారణ జరుగుతున్నామని పోలీస్ అధికారులు మహేంద్ర తెలిపారు.

లేబర్ ఆఫీసు ఉన్నా సంక్షేమం సున్నా?

లేబర్ అడ్డాలు లేక కార్మికులకు ఇబ్బందులు
రెండు అడ్డాలకు రూ.40 లక్షలు మంజూరు
కానీ పనులు..ముందుకు జరగని వైనం
జిల్లాలో సుమారు లక్ష మంది కార్మికులు
కార్మిక భవనం కలేనా..

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : జయ శంకర్ భూపాలపల్లి జిల్లాలో సుమారు లక్షమంది అసం ఘటిత రంగాల్లో పనిచేసే కార్మికులు ఉన్నారు. వీళ్ళు వివిధ రంగాలలో పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. ఇదిలా ఉంటే పట్ట ణంతో పాటు 11 మండలాల్లో లేబర్ అడ్డాలను కార్మిక శాఖ ఏర్పాటు చేయాలి. జిల్లా ఏర్పడి సుమారు పది సంవత్సరాలు కావస్తున్న ఇప్పటివరకు భూపాలపల్లి మున్సిపాలిటీతో పాటు 12మండలాల్లో ఒక్క లేబర్ అడ్డ కూడా ఏర్పాటు చేయలేదు. లేబర్ కార్యాలయం భూపాలపల్లి జిల్లాలో ఏర్పాటు చేయ కుండా ఎఎల్ఓ ములుగు కేంద్రంగా లేబర్ కార్యా లయం ఏర్పా టు చేయడం జరిగింది. ఆ తర్వాత జిల్లా కేంద్రంలోని లేబర్ కార్యాలయం ఉండాలని ప్రజలు, కార్మిక సంఘాల కోరికతో భూపాలపల్లి సమీకృత కలెక్ట రేట్ కార్యాలయంలో లేబర్ ఆఫీస్ ఏర్పాటు చేయడం జరిగింది. అప్పటినుండి ఇప్పటివరకు జిల్లా లేబర్ ఆఫీ సర్ ములుగు భూపాలపల్లి జిల్లాకు ఒక్కరినే నియమించి పరిపాలన కొనసాగిస్తున్నారు. భూపాలపల్లి పారిశ్రా మిక ప్రాంతంలో వీరి యొక్క అవసరతలను సంక్షే మాన్ని జిల్లా లేబర్ కార్యాలయం నుండి ఏర్పాటు చేయడం , జిల్లాలో కేవలం రెండు లేబర్ అడ్డాల షెల్టర్లు మాత్రమే మంజూరు చేశారు. దానికిగాను రూ.40 లక్షలు ప్రభుత్వం కార్మిక శాఖ ఆధ్వర్యంలో కేటాయిం చడం జరిగింది. ఒకటి భూపాలపల్లి బస్టాండ్ వద్ద, రెండ వది కాటారం అంబేద్కర్ సెంటర్‌లో ఈ అడ్డాలకు ప్రతి పాదనలు వచ్చాయి. ఇప్పటివరకు 40 లక్షల డబ్బులు కేటాయించిన వాటిని లేబర్ అడ్డాల నిర్మాణం కాకపో వడం జిల్లాలో లేబర్ కార్యాలయం ఉన్న కార్మిక సంక్షేమం మాత్రం కొరవడిందని చెప్పవచ్చు. జిల్లాలో భూపాలపల్లి మున్సిపల్ పరిధిలో సుమారు ఆరు నుంచి ఏడు అడ్డాలను ఏర్పాటు చేసుకోవచ్చు అందులో అంబే ద్కర్, రాజీవ్ సెంటర్ అట్లాగే మంజూరు నగర్ లోని పుల్లూరు రామయ్య పల్లి, చెల్పూర్, రాజీవ్ చౌరస్తా ఏర్పాటు ప్రతిపాదనలు చేయవలసిన కార్మిక శాఖ మాత్రం ఎలాంటి ప్రతిపాదనలు చేయకుండానే నామ మాత్రంగా రెండు మాత్రమే మంజూరు చేసి చేతులు దులుపుకున్నారు. అవి ఇప్పటివరకు కూడా ఆచరణలో మాత్రం ముందుకు సాగడం లేదు.

సౌకరాలు లేక కార్మికులకు ఇబ్బందులు

భూపాలపల్లి పారిశ్రామిక ప్రాంతం లాంటి పట్టణంలో వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులు ఉన్నారు. ఎండాకాలం సమీపిస్తున్న తరుణ ంలో వారికి లేబర్ అడ్డాలతో పా టు ఎండాకాలం వారి కి కావల సిన మంచినీటి చలివేంద్రాలు ఏర్పాటు లేబర్ శాఖ నుండి చే యడం జరుగుతుంది. ఇప్పటివ రకు ఎండాకాలం ప్రారంభమైన జి ల్లాలో లేబర్ అడ్డాలో చలి వేం ద్రా లు ఏర్పాటుకు ప్రాణాలిక కూడా తయారు చేయలేదు. గతంలో ఎప్పుడైనా నామమాత్రంగా చలి వేంద్రాలు ఏర్పాటు చేసి వాటికి బిల్లు పెట్టుకుంటున్నారు. ప్రతి సంవత్సరం ఇదే దాటవేత ధోరణి అవలంబిస్తూ ఉండటంతో అనేక మంది కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు.

కార్మిక భవనం ఏర్పాటు కలేనా..?

భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కార్మిక భవనం కట్టించి ఇవ్వాల్సిన అవస రం దాని ప్రతిపాదనలు కార్మిక శాఖ నుండి చేయవలసి ఉండేది. అనేక కార్మిక సంఘాలు ప్రతిపాదనలు చేసిన ఇప్పటివరకు జిల్లా కేంద్రంలో కార్మిక శాఖ భవనానికి ఎలాంటి చర్యలు చేపట్టకపో వడం శోచనీయం. సుమారు లక్ష మంది కార్మికులు ఉన్న ఈ ప్రాంతంలో వారి అవసరాలను తీర్చుకోవడం కోసం కార్మిక భవనం ఏర్పాటు చేయకపోవడం అత్యంత బాధాకరమైన విషయం. కార్మిక భవనం ఏర్పాటు కల గానే మారనుందని కార్మిక వర్గాల్లో చర్చ జరుగుతుంది.

జిల్లాలో 2 లేబర్ షెల్టర్లు మంజూరు

జిల్లాలో రెండు లేబర్ అడ్డాలు మంజూరు అయ్యాయని వాటికి రూ.40 లక్షలు కార్మిక శాఖకు కేటాయించడం జరిగిందని, భూపాలపల్లి పట్ట ణంలో బస్టాండ్ వద్ద, ఇంకోటి కాటారం అంబేద్కర్ సెంటర్లో ఏ ర్పాటుకు ప్రతిపాదనలు చేయ డం జరిగింది. రెవెన్యూ శాఖ ల్యా ండ్ పర్మిషన్ ఇవ్వాలని అందుకోసమే సరిపడ లేబర్ అడ్డాలు ఏర్పాటు చేయలేదు. త్వరలోనే ఎన్నికల కోడ్‌అయిపోగానే లేబర్ అడ్డాల షెడ్డులను నిర్మి స్తామని ఎండాకాలంలో కార్మికులు దాహార్తిని తీర్చేం దుకు చలివేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. వేసవిలో కార్మికులు జాగ్రత్తలు పాటించాలన్నారు

వినోద, జిల్లా అసిస్టెంట్ లేబర్ అధికారి
జయశంకర్ భూపాలపల్లి జిల్లా

చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి

జిల్లాలో ఎండాకాలం ప్రా రం భమవుతున్న సంద ర్భంగా లేబర్ అడ్డాల వద్ద కార్మికుల దాహా ర్తిని తీర్చడం కోసం కార్మిక శాఖ నుండి చలి వేంద్రాలు ఏర్పాటు చేయాలి. అట్లాగే కార్మిక శాఖ నుండి మధ్యాహ్నం భోజ నం ఏర్పాటు చేయాలి. జిల్లాలో ఇప్పటి వరకు ఏ ఒక్క లేబర్ ఆడ నిర్మాణం ఏర్పాటు కాకపోవడం సోచనీయం. కార్మి క భవనం కోసం కృష్ణ కాలనీ లో భూమి కేటా యించడం జరిగింది. భవన నిర్మాణం కోసం డబ్బులు కేటాయించాలి.

చిలకాని రాజయ్య,ఎఐటియుసి జిల్లా గౌరవ
అధ్యక్షుడు బిల్డింగ్ రంగం.

ముందస్తు అడ్మిషన్లపై కఠిన చర్యలు తీసుకోవాలి

ఎఐఎస్ఎఫ్ డిమాండ్

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : హనుమకొండ జిల్లా కేంద్రంలో నారాయణ, శ్రీ చైతన్య ఇతర కా ర్పొరేట్ కళాశాలలు రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా శాఖ నిబంధనలను ఉల్లంఘిస్తూ కళాశాలకు సం బంధించిన పిఆర్ఒలతో ముందస్తు అడ్మిషన్లు చేప డుతున్నాయని, పదవ తరగతి పరీక్షలు పూర్తికాక ముందే తల్లిదండ్రులపై ఒత్తిడి తెచ్చి విద్యార్థుల్ని అడ్మిషన్ల కోసం బలవంత పెడుతున్నాయని, ఈ వ్యవహారాన్ని అరికట్టాలని, నిబంధనలను పాటించ కుండా వ్యవహరిస్తున్న కళా శాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఊట్కూరి ప్రణీత్ గౌడ్ డిమాండ్ చేశారు. ఎఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో శనివారం జిల్లా విద్యాధికారి (డిఐఇఒ) ఆఫీస్ సిబ్బంది వికాస్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కార్పొరేట్ కళాశాల దోపిడీ రోజురోజుకు పెరిగిపో తుందన్నారు. పరీక్షల సమ యంలో విద్యార్థులకు హాల్ టికెట్లు ఇవ్వకుండా ఫీజులు కడి తేనే హాల్ టికెట్లు ఇస్తామని వేధిం పులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. అదేవిధంగా కార్పొరేట్ శ్రీ చైతన్య, నారాయణ కళాశాలలో ఫీజులకు అడ్డుకట్ట వేయాలని తెలిపారు. లేనిచో రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వ హిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్య క్షులు కుక్కల కుమార్, జిల్లా సమితి సభ్యులు శ్రీపతి వినయ్ , రాజు తదితరులు పాల్గొన్నారు

దశాబ్దాల ఎయిర్‌పోర్టు కల సాకారం

సిఎం రేవంత్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఉమ్మడి జిల్లా ఎంపిలు, ఎంఎల్ఎలు

పజాపక్షం/హనుమకొండ: మామూనూరు ఎయి ర్ పోర్ట్ నిర్మాణానికి ప్రత్యేక చొరవతో అనేక సార్లు కేంద్ర మంత్రులకు వినతి పత్రా లు ఇచ్చి, అథారిటీ అధికారులతో చర్చలు జరిపి ఏయిర్ పోర్ట్ నిర్మాణానికి ఉన్న అడ్డం కులను తొలగించి, వరంగల్ ప్రజల చిరకాల కల సాకారం కానుంది. ఈ కలను సాకారం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వరంగల్ పార్ల మెంట్ సభ్యురాలు డాక్టర్ కడి యంకావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మె ల్యే కడియం శ్రీహరి పుష్ప గుచ్చం అం దజేసి కృత జ్ఞతలు తెలిపారు. అనంతరం పలువు రు ఎంపి లు, ఎంఎల్ఎలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మామూనూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి అవసర మైన భూసేకరణ త్వరిత గతిన పూర్తి చేసి వెంటనే ఎయిర్ పోర్ట్ నిర్మాణ పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపిలు, ఎమ్మెల్యేలు సిఎంని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందిం చిన సిఎం వీలైనంత త్వరితగతిన ఎయిర్ పోర్ట్ నిర్మాణాన్ని పూర్తిచేసి ప్రజలకు విమానయా న సర్వీసులను అందుబాటులోకి తీసుకువస్తామ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు దొమ్మటి సాంబయ్య, మహబూబా బాద్ డిసిసి అధ్యక్షుడు భరత్ చందర్‌రెడ్డితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రంజాన్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : రంజాన్ మాసంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధి కారులను ఆదేశించారు. మార్చి 2వ తేదీ నుండి ప్రారంభం కానున్న రంజాన్ మా సం ఏర్పాట్లుపై శనివారం ఐడిఓసి కార్యాల యంలో మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ, పోలీస్, పంచాయతి రాజ్, మున్సిపల్, విద్యుత్, ముస్లిం మత పెద్దలతో సమావేశం నిర్వ హించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ,అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ఎటువంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని మసీదుల వద్ద పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వ హించి పరిశుభ్రం చేయాలని మున్సిపల్, పంచా యతీ అధికారులను ఆదేశించారు. సురక్షిత మం చినీటిని సరఫరా చేయాలని తెలిపారు. రంజాన్ మాసంలో నిర్వహించే ప్రత్యేక ప్రార్థనా సమ యాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర సరఫరా అయ్యేలా చర్యలు చేపట్టాలని విద్యుత్తు అ ధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అద నపు కలెక్టర్లు అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, మైనార్టీ సంక్షేమ అధికారి శైలజ, డిఎస్పి సంపత్ రావు, విద్యుత్ శాఖ ఎస్ ఈ మ ల్చూర్ నాయక్, డిపిఓ నారాయణ రావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్వీయ అవగాహన అవసరం

జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి

ప్రజాపక్షం/నెక్కొండ: మార్చి మాసంలో జరగ బోయే పదవ తరగతి పరీక్షలలో భాగంగా విద్యార్థు లలో జీవన నైపుణ్యా లను పెంపొందించాలనే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి ఆదేశాను సారం వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని స్థానిక జెడ్పి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యా యులు రంగారావు అధ్యక్షతన జరిగిన సమావే శంలో జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారిని రాజమణి పాల్గొ న్నారు. అమె మాట్లాడుతూ, పదవ తరగతి చదువు తున్న విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే వారి జీవితంలో మంచి జీవన నైపుణ్యాలు, అనగా స్వీయ అవగాహన, సహాను భూతి, సమస్య పరిష్కార, నిర్ణయాలు తీసుకునే ప్రతిభాపూ ర్వక, భావవ్యక్తీకరణ, విమర్శనాత్మక ఆలోచన పరస్పర వ్యక్తి గత సంబంధాలు ఉద్వేగాలను, ఎదుర్కొనేటట్లు ఒత్తిడి నియం త్రణ వంటి నైపుణ్యాలను అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు చిన్నతనము నుండే ఒక నిర్దేశిత లక్ష్యాన్ని ఎంచుకొని చక్కగా చదువుకొని మంచి ఫలితాలు సాధించాలని మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంటూ వారి తల్లి దండ్రులకు చదువు నేర్పిన ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని విద్యార్థినీ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ప్రధానోపా ధ్యాయుల రంగారావు మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞా నాన్ని మీ జీవితాలలో మంచిగా వినియోగించుకోవాలని అంతే తప్ప చెడు పనులకు ఉపయోగించరాదని సూచిం చారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి కోఆర్డినేటర్ హరీష్, పాఠ శాల ఉపాధ్యాయులు, మీర్ ఇక్బాల్ ఖాన్, శ్రీదేవి, లక్ష్మణ్, వినయ్ కుమార్, వెంకటేశ్వర్లు, పూర్ణిమ, కుబ్ర ఉమా, నర సయ్య, ఐలయ్య, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులలో జీవననైపుణ్యాల పెంపునకు 'స్ఫూర్తి'

జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, డిఆర్‌డిఒ కౌసల్యదేవి

ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి : విద్యార్థు లలో జీవన నైపుణ్యాలు పెంపొందించేందుకు స్ఫూర్తి కార్యక్రమమని వరంగల్ జిల్లా విద్యా శాఖ అధికారి జ్ఞానేశ్వర్, డిఆర్‌డిఓ కౌసల్యదే విలు అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆలోచన మేరకు విద్యార్థులలో జీవన నైపుణ్యాలు పెంపొందించేందుకు వి నూత్నంగా స్ఫూర్తి కార్యక్రమాన్ని జిల్లాలో చేపట్టడం జరిగింది. అందులో భాగంగా ప్రభు త్వ ఆదేశాలు, కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచ నల మేరకు నాల్గొవవ విడత స్ఫూర్తి కార్యక్రమా లను శనివారం సాయంత్రం జిల్లాలోని 9 మండ లాలైన చెన్నారావుపేట, దుగ్గొండి, గీసుకొండ, నల్లబెల్లి, నర్సంపేట, నెక్కొండ, పర్వతగిరి, సం గెం, వర్ధన్నపేట మండలాలలోని 106 ప్రభుత్వ పాఠశాలలు, వివిధ ప్రభు త్వ సంక్షేమ శాఖల వసతి గృహాల్లో 6 నుండి 12 తరగతుల్లో విద్య నభ్యసిస్తున్న విద్యార్థులకు ఆయా పాఠశాలల్లో జి ల్లా స్థాయి అధికారి పర్యవేక్షణలో, అపార అను భవం కలిగిన విశ్రాంత ఉపాధ్యాయులు, సీని యర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసి యేషన్ ప్రతినిధులు నిష్ణాంతులు,సంబంధిత పాఠశాలల ప్రధానోపా ధ్యాయులతో కలిసి స్ఫూర్తి కార్యక్రమాన్ని నిర్వ హించడం జరిగింది. జిల్లాలోని ఉపాధ్యాయులు, సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతిని ధులు నిష్ణాంతులు, సంబంధిత పాఠశాలల ప్రధా నోపాధ్యాయులతో కలిసి స్ఫూర్తి కార్యక్రమాలు నిర్వహిం చారు. యూనిసెఫ్ ప్రపంచ ఆరో గ్య సంస్థ విద్యార్థుల అభి వృద్ధికి జారీచేసిన అంశాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్ర భుత్వ సూచనల మేరకు జిల్లా కలెక్టర్ సత్య శారద విద్యా ర్థుల్లో స్వీయ అవగాహన సా నుభూతి నైపుణ్యాలు, సమస్య పరిష్కార నైపుణ్యాలు నిర్ణయం తీసుకునే నైపుణ్యాలు, ప్రభావంతమైన కమ్యూని కేషన్, భావోద్వేగ సమతుల్యత నైపుణ్యాలు, ఒత్తి డిని జయించే నైపుణ్యం విద్యా ర్థులలో కల్పిస్తూ జీవన నైపుణ్యాలపై ప్రత్యేక అవగాహన తరగ తులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్ర మాలలో జిల్లా, మండల స్థాయి అధి కా రులు మండల ప్రత్యేక అధికారులు,106 ప్రభుత్వ పాఠ శాలలు, వసతి గృహాల ప్రిన్సిపాల్లు, రిటైర్డ్ ఉపా ధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యతో ఉజ్వల భవిష్యత్తు

డిఎస్‌పి రామ్మోహన్‌రెడ్డి

ప్రజాపక్షం/మహాదేవపూర్ : విద్యతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కాటారం డిఎస్‌పి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రం లోని గ్రీన్ వుడ్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్ర మాన్ని పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాటారం డిఎస్‌పి ముఖ్య అతి థిగా హాజ రై మాట్లాడారు. విద్యార్థులు ఉన్నతంగా చదివి అన్నిరంగాల్లో రాణించి ఉన్నతంగా ఎదగాలని అన్నారు. రాబోయే పదవ తరగతి పరీక్షలకు ప్రత్యే క ప్రణాళికతో చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యనందిచి ఉన్నతంగా ఎదగడానికి కరస్పాం డెంట్ చీర్ల శ్రీనివాస్‌రెడ్డి,ప్రధానోపాధ్యాయుడు చీర్ల శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ రాజ్‌కుమార్‌ల కృషి అభినందనీయమన్నారు. విద్యార్థులు మత్తు పదార్థా లకు దూరంగా ఉండాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని,విద్యా ర్థుల లక్ష్యంతో చదవి ఉన్నతంగా ఎదగాలన్నారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివా స్‌రెడ్డి మా ట్లాడుతూ ప్రతి సంవత్సరం పాఠ శాల ఉత్తమ ఫలితాలు సాధించడం గర్వ ంగా ఉందన్నారు. పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు చూప రులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యా ర్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలి

తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్

ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముం దు రైతులకు ఇచ్చిన వాగ్దానాలను వెంటనే నెరవేర

ఫోకస్

క్రీడ

‘ఫిఫ్త్ గ్రాండ్‌శ్లామ్’ ఇండియన్ వెల్స్

నేటి నుంచి ప్రారంభం

కార్లోస్ అల్కరజ్

డిఫెండింగ్ చాంపియన్స్

ఇగా స్వియాతెక్

టెన్నిస్‌లో నాలుగు గ్రాండ్ శ్లామ్ టోర్నీలు (ఆస్ట్రేలియా ఓపెన్, ఫ్రెంచ్ ఓపెన్, వింబుల్డన్, అమెరికన్ ఓపెన్) ఉంటే, అదే స్థాయిలో ఆదరణ పొందిన ఇండియన్ వెల్స్ (బిఎన్‌పి పరిబాస్ ఓపెన్) టోర్నీని ఫిఫ్త్ గ్రాండ్ శ్లామ్‌గా పేర్కొంటారు. గత ఏడాది జరిగిన ఈ ఈవెంట్‌కు 4,93,440 మంది ప్రేక్షకులు హాజరయ్యారంటే, ఈ టోర్నీకి ఎంతటి ఆదరణ ఉందో స్పష్టమవుతుంది.

1974లో మొదలైన ఇండియన్ వెల్స్ రెండు సంవత్సరాలపాటు నాన్ టూర్ ఈవెంట్‌గా కొనసాగింది. పురుషుల విభాగంలో ఎటిఎఫ్, మహిళల విభాగంలో డబ్ల్యుటిఎ ఈ టోర్నమెంట్‌ను 1000 ఈవెంట్స్ జాబితాలో చేర్చలేదు. అయితే, 1979–1989 మధ్యకాలంలో గ్రాండ్ ప్రీ టెన్నిస్ టూర్‌గా దీనిని నిర్వహించారు. 128 మంది ప్లేయర్స్ గ్రిడ్ నుంచి 96 మందిని ఎంపిక చేసేవారు. 32 మంది సీడెడ్ ప్లేయర్లకు మొదటి రౌండ్ ఆడకుండానే, నేరుగా రెండో రౌండ్‌లోకి ప్రవేశం దక్కేది. ఆ తర్వాత ఇది ఎటిఎఫ్, డబ్ల్యుటిఎ అధికారిక వార్షిక ఈవెంట్‌గా మారింది. అమెరికాలోని పామ్ స్ప్రింగ్స్ ప్రాంతంలోగల కొచెల్లా వ్యాలీలో ఇండియన్ వెల్స్ ఉంది. లాస్ ఏంజిల్స్‌కు ఇది 201 దూరంలో నెలకొంది. ఇక్కడి ఇండియన్ వెల్స్ టెన్నిస్ గార్డెన్స్‌లో మొత్తం 29 కోర్టులు ఉన్నాయి. మెయిన్ స్టేడియంలో 16,100 మంది ప్రేక్షకులు మ్యాచ్‌ని తిలకించవచ్చు. ప్రపంచంలోని అతిపెద్ద టెన్నిస్ స్టేడియంలలో దీనికి రెండో స్థానం దక్కుతుంది. ప్రొఫెషనల్ టెన్నిస్ క్రీడాకారులు చార్లీ పసారెల్, రేమండ్ మూర్ ప్రారంభించారు. ఆరంభంలో వివిధ కంపెనీలు స్పాన్సర్‌షిప్ అందించాయి. 2009లో టైటిల్ హక్కులను ఫ్రాన్స్‌కు చెందిన పిఎన్‌బి పరిబాస్ సంస్థ దక్కించుకుంది. అధికారికంగా ఇదే పేరుతో టోర్నమెంట్ కొనసాగుతున్నప్పటికీ, ఇండియన్ వెల్స్ టోర్నమెంట్ అనే పేరు స్థిరపడిపోయింది.

బాయ్‌కాట్ చేసిన విలియమ్స్ సిస్టర్స్

‘విలియమ్స్ సిస్టర్స్’ వీనస్, సెరెనా ఈ టోర్నమెంట్‌ను 2001లో బాయ్‌కాట్ చేశారు. ఆ టోర్నీ సెమీ ఫైనల్స్‌లో వీరిద్దరూ పరస్పరం తలపడాల్సి వచ్చింది. అయితే, అనారోగ్యం పేరుతో వీనస్ వైదొలగ్గా, సెమీస్‌లో సెరెనాకు వాకోవర్ లభించింది. మరో సెమీ ఫైనల్‌లో మార్టినా హింగిస్‌ను 6–2, 2–6, 6–1 తేడాతో ఓడించిన కిమ్ క్లిజ్‌స్టర్స్‌తో ఫైనల్‌ను ఖాయం చేసుకుంది. కాగా, మ్యాచ్ ఫిక్సింగ్ కారణంగానే వీనస్ సెమీస్ నుంచి తప్పుకొందన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. అందుకే, ఫైనల్ జరుగుతున్నంత సేపూ ప్రేక్షకులు సెరెనాను గేలి చేశారు. ‘మ్యాచ్ ఫిక్సింగ్’ అంటూ కేకలు వేశారు. సెరెనా పొరపాటు చేసి పాయింట్లు పోగొట్టుకున్నప్పుడు కేరింతలు కొట్టి, క్లిజ్‌స్టర్స్ పాయింట్ సంపాదించినప్పుడు నిరాశ వ్యక్తం చేసి అవమానించారు. చివరికి, ఫైనల్‌లో క్లిజ్‌స్టర్స్‌ను 4–6, 6–4, 6–2 స్కోరుతో ఓడించినప్పుడు, టైటిల్ అందుకుంటున్నప్పుడు కూడా ప్రేక్షకులు సెరెనాను వెక్కిరిస్తునే ఉన్నారు. ఈ ఘటన జరిగిన వారం రోజుల తర్వాత వీనస్, సెరెనా తండ్రి రిచర్డ్ విలియమ్స్ మీడియాతో మాట్లాడుతూ, వారిద్దరూ ఇకపై ఇండియన్ వెల్స్‌లో పాల్గొనబోరని ప్రకటించారు. ఆ మాటకు కట్టుబడి, వీనస్, సెరెనా ఈ టోర్నీలో భాగస్వాములు కాలేదు. ప్రపంచ ర్యాంకింగ్ పాయింట్లలో కోతపడుతుందని డబ్ల్యుటిఎ హెచ్చరించినా, స్పాన్సర్‌షిప్ రద్దు చేసుకుంటామని కంపెనీలు బెదిరించినా వారు తమ నిర్ణయాన్ని మార్చుకోలేదు. అమెరికాలో జాత్యహంకాన్ని నిరసిస్తూ తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉంటామని వారు స్పష్టం చేశారు. మొత్తానికి ఈ ఘటన పిఎన్‌బి పరిబాస్ ఇండియన్ వెల్స్ టెన్నిస్ టోర్నమెంట్‌లో ఒక చీకటి అధ్యాయంగా మిగిలిపోయింది.

రికార్డుల మోత..

బెన్ డకెట్

ఉత్కంఠ భరితంగా సాగుతున్న చాంపియన్స్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్‌లో రికార్డుల మోత మోగుతున్నది. ఇంగ్లాండ్ బ్యాట్స్‌మన్ బెన్ డకెట్, తన జట్టు ఆడిన తొలి మ్యాచ్‌లో ఆస్ట్రేలియాపై 165 పరుగులు సాధించాడు. చాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లో ఒక ఆటగాడి అత్యధిక స్కోరు ఇదే. ‘ది ఓవల్’ మైదానంలో అమెరికాపై వెస్టిండీస్ స్టార్ బ్యాట్స్‌మన్ క్రిస్ గేల్ 145 (నాటౌట్) పరుగులతో నెలకొల్పిన రికార్డును డకెట్ బద్దలు చేశాడు. కొలంబోలో 2002 సెప్టెంబర్‌లో భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో జింబాబ్వే ఆటగాడు ఆండీ ఫ్లవర్ కూడా 145 పరుగులు చేశాడు. అయితే, అతను అవుటయ్యాడు. ఇలా వుంటే, డకెట్ రాణించడంతో, ఆస్ట్రేలియాపై ఇంగ్లాండ్ 50 ఓవర్లలో 8 వికెట్లకు 351 పరుగుల భారీ స్కోరు సాధించింది. చాంపియన్స్ ట్రోఫీలో ఒక జట్టు అత్యధిక స్కోరును నమోదు చేసింది. అంతకు ముందు 2004 సెప్టెంబన్ 10న అమెరికాతో జరిగిన మ్యాచ్‌లో న్యూజిలాండ్ 4 వికెట్లకు 347 పరుగులు చేసి, సృష్టించిన రికార్డును అధిగమించిన ఆనందం ఇంగ్లాండ్‌కు ఎక్కువ సేపు నిలవలేదు. పరుగుల వేటను సమర్థంగా ముగించిన ఆస్ట్రేలియా, 5 వికెట్లకు 356 పరుగులు సాధించి, 5 వికెట్ల తేడాతో విజయభేరి మోగించింది. చాంపియన్స్ ట్రోఫీలో అత్యధిక స్కోరును ఛేజ్ చేసిన జట్టుగా రికార్డు పుస్తకాల్లో చోటు సంపాదించింది. 2017 జూన్‌లో భారత్‌పై శ్రీలంక 3 వికెట్లకు 322 పరుగులు చేసి, నెలకొల్పిన రికార్డును ఆస్ట్రేలియా తిరగరాసింది. టోర్నమెంట్ ముగిసేలోగా ఇంకెన్ని రికార్డులు నెలకొంటాయో చూడాలి.

ఫెదరర్ ‘ది గ్రేట్’

ఫెదరర్

పిఎన్‌బి పరిబాస్ ఇండియన్ వెల్స్ టెన్నిస్ టోర్నమెంట్‌పై స్విట్జర్లాండ్ మాజీ స్టార్ రోజర్ ఫెదరర్ తనదైన ముద్ర వేశాడు. పురుషుల సింగిల్స్‌లో అత్యధికంగా 9 పర్యాయాలు ఫైనల్ చేరుకొని అతను సృష్టించిన రికార్డు ఇప్పటికీ చెక్కుచెదరలేదు. ఐదు టైటిళ్లను సాధించి, ఎక్కువ పర్యాయాలు విజేతగా నిలిచిన రికార్డును నొవాక్ జొకొవిచ్‌తో పంచుకుంటున్నాడు. వరుసగా ఫైనల్ చేరిన ఆటగాడిగా, మూడుసార్లు టైటిల్ పోరుకు అర్హత సంపాదించాడు. జొకొవిచ్ కూడా ఫెదరర్ మాదిరిగానే వరుసగా మూడుసార్లు ఈ టోర్నమెంట్ ఫైనల్ చేరాడు. వరుస టైటిళ్ల విషయంలోనూ చెరి మూడు విజయాలతో ఫెదరర్, జొకోవిచ్ రికార్డును పంచుకుంటున్నారు. కాగా, ఈ టోర్నమెంట్‌లో ఫెదరర్ అత్యధికంగా 79 మ్యాచ్‌లు ఆడాడు. మరే ఇతర ఆటగాడు కూడా ఈ ఫీట్‌కు సమీపంలో కూడా లేడు. అదే విధంగా 66 మ్యాచ్‌లు గెల్చుకొని, అత్యధిక విజయాల రికార్డును సైతం ఫెదరర్ నెలకొల్పాడు. ఒకానొక దశలో వరుసగా 19 మ్యాచ్‌లు నెగ్గి అతను సృష్టించిన రికార్డు పదిలంగానే ఉంది. ఏకంగా 18 పర్యాయాలు ఈ టోర్నమెంట్‌ను ఆడిన ఏకైక ఆటగాడు ఫెదరర్. తక్కువ వయసులో ఈ టైటిల్‌ను అందుకున్న క్రీడాకారుడిగా బోరిస్ బెకర్ పేరిట రికార్డు ఉంది. 1987లో టైటిల్ అందుకున్నప్పుడు అతని వయసు 19 సంవత్సరాల, 2 నెలల, 26 రోజులు. అయితే, విజేతగా నిలిచిన ఎక్కువ వయసుగల ఆటగాడిగా రికార్డు ఫెదరర్ తన ఖాతాలో వేసుకున్నాడు. 2017లో అతను తన 35 సంవత్సరాల, 7 నెలల, 11 రోజుల వయసులో ఇండియన్ వెల్స్ పురుషుల సింగిల్స్ టైటిల్ సాధించాడు. దటీజ్ ఫెదరర్ ‘ది గ్రేట్’.

పురుషుల సింగిల్స్:

కార్లోస్ అల్కరజ్/ స్పెయిన్ (ఫైనల్‌లో రష్యా ఆటగాడు డానియల్ మెద్వెదెవ్‌పై 7–6, 6–1 తేడాతో గెలుపు)

మహిళల సింగిల్స్:

ఇగా స్వియాతెక్/ పోలాండ్ (ఫైనల్‌లో గ్రీస్ క్రీడాకారిణి మరియా సక్కారీపై 6–4, 6–0 ఆధిక్యంతో విజయం)

పురుషుల డబుల్స్:

వెస్లే కల్‌హాఫ్, నికోలా మెక్టిక్ (ఫైనల్‌లో మార్సెల్ గ్రాండ్‌లెక్స్, హోరాషియా జెబలోస్ జోడీపై 7–6, 7–6 స్కోరుతో గెలుపు)

మహిళల డబుల్స్:

హియే సు వెయ్, ఎలిసా మెర్టిన్స్ (ఫైనల్‌లో స్టోర్మ్ హంటర్, కాటేఫినా సినియా కొవా జోడీపై 6–3, 6–4 తేడాతో విజయం)

కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

సింగరేణి సి అండ్ ఎండికి వినతి పత్రాన్ని ఇచ్చిన గుర్తింపు సంఘం ఎఐటియుసి నాయకులు

ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గుర్తింపు సంఘం ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అక్బర్ అలీ, అధ్యక్షులు బుర్ర తిరుపతి, సహాయ కార్యదర్శి అప్రోజ్ ఖాన్‌లు సింగరేణి సి అండ్ ఎండికి ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరికీ కోల్ ఇండియా లాగా హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని, హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించే వరకు జిఒ నెంబర్ 22 ప్రకారం వేతనాలు చెల్లించాలనీ, కాంట్రాక్టు కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు వైద్య సౌకర్యం కల్పించాలని, మైన్స్ యాక్ట్ ప్రకారం ప్రతి కాంట్రాక్టు కార్మికునికి పండుగ సెలవులు, లీవులు, సిక్కులు ఇవ్వాలని, నాగాల పేరిట కార్మికుల వద్ద నుంచి కాంట్రాక్టర్లు వసూలు చేస్తున్న పెనాల్టీ సిస్టం వెంటనే రద్దు చేయాలని, ఓపెన్ కాస్ట్ లలో పని చేసే డ్రైవర్లను వోల్వో ఆపరేటర్లుగా గుర్తించి హై స్కిల్డ్ వేతనాలు చెల్లించాలని వారు అన్నారు. సింగరేణి కార్మికులకు చెల్లించే విధంగా అలవెన్సుల ను కాంట్రాక్ట్ కార్మికులకు చెల్లించాలని, ఓవర్ టైం అలవెన్స్ మరియు ఆదివారం డ్యూటీ చేస్తే అదనంగా వేతనం చెల్లించాలని తదితర సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందని వారు పేర్కొన్నారు, చైర్మన్ గారు సానుకూలంగా స్పందించారని వారు తెలియజేశారు.

హాల్ టికెట్లు ఇవ్వకుంటే చర్యలు

ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ల్యాదల్ల శరత్ విజ్ఞప్తి

ప్రజాపక్షం / వరంగల్ ప్రతినిధి : పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, పరీక్షల సమయంలో విద్యార్థులకు హాల్ టికెట్స్ ఇవ్వని కళాశాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎఐఎస్ఎఫ్ వరంగల్ జిల్లా కార్యదర్శి ల్యాదాల్ల శరత్ ప్రభుత్వాన్ని కోరారు. శని వారం వరంగల్ శివనగర్ తమ్మర భవన్‌లో జరిగిన ఎఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఈనెల 5 నుండి మార్చ్ 24వ తేదీ వరకు జరుగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటర్ పరీక్షలలో మొదటి, రెండవ సంవత్సరాలకు సంబంధించి సుమారు వేలాది మంది విద్యార్థులు హాజరవుతున్నారని, పరీక్ష కేంద్రాలలో మాస్ కాపీయింగ్ జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో ఉన్న పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేయాలి అన్నారు. పరీక్షా కేంద్రాలకు హాజరయ్యే విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఆర్‌టిసి బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఏవిధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. ఈకార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు జిల్లా సహాయ హరీష్, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలి

సిపిఐ జాతీయ సమితి సభ్యుడు బాగం

ప్రజాపక్షం/చింతకాని : గ్రామీణ క్రీడలకు ప్రభుత్వం ప్రోత్సాహమివ్వాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు అన్నారు. గ్రామీణ క్రీడలను ప్రోత్సహిస్తున్న నేతాజీ యువజన సంఘం కృషి అభినందనీయమని కొనియాడారు. మహాశివరాత్రి జాతర పురస్కరించుకుని మండల పరిధిలోని నేరడ గ్రామంలో నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన రెండురాష్ట్రాలస్థాయి కబడ్డీ పోటీల విజేతలకు స్థానిక ఎస్ఐ నాగుల్ మీరాతో కలిసి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 43 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా కబడ్డీ పోటీలు నిర్వహించడం అభినంధనీయమని, ప్రతి ఒక్కరూ గ్రామీణ క్రీడలకు ప్రోత్సాహమివ్వాలన్నారు. అనంతరం మొదటి బహుమతి రూ.50 వేలు సూర్యాపేట నేతాజీ యూత్, రెండవ బహుమతి రూ.40 వేలు కొత్తగూడెం అకాడమీ, మూడవ బహుమతి రూ. 30వేలు ఖమ్మం అకాడమీ, నాలుగవ బహుమతి రూ.20వేలు గుంటూరు , ఐదవ బహుమతి రూ. 15వేలు రంగారెడ్డి , ఆరవ బహుమతి రూ. 10వేలు వరంగల్ , 7వ బహుమతి రూ.8 వేలు నాగిరెడ్డి మెమోరియల్ చిలుకూరు, ఎనిమిదవ బహుమతి రూ.7 వేలు కృష్ణక్లబ్ విజయవాడ , తొమ్మిదవ బహుమతి రూ. 6 వేలు బయ్యారం టీంలుకు ప్రైజ్‌మనీతో పాటు దూసరి స్వామి గౌడ్ జ్ఞాపకార్థం షీల్డ్ ఇవ్వడం జరిగింది. క్రీడాకారులకు మూడు రోజుల పాటు ఉచిత భోజనసదుపాయం కల్పించిన భవానీ హిస్పిటల్ రవికుమార్, వశిష్ట హాస్పిటల్ లక్ష్మణ్ రాయ్, మేడా నరసయ్య కు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, కొండపర్తి గోవిందరావు, వేపూరి రవీంద్రబాబు, చింతకాని మండల పార్టీ కార్యదర్శి పావులూరి మల్లిఖార్జున్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మదుపల్లి భాస్కర్, నేతాజీ యూత్ అధ్యక్షులు నేతాజీ, కార్యదర్శి గోపాలరావు, ఉపాధ్యక్షులు ఆది, కమిటీ సభ్యులు పెరిక ప్రభాకర్, దస్తగిరి, మట్టా రవి, బాబి, వెంకట్రావ్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయం కోసం ఉద్యమాలు

మారుపాక అనిల్ కుమార్

ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి: దేశానికి స్వతంత్రం వచ్చి 77 ఏళ్లు పూర్తి చేసుకున్న అట్టడుగు వర్గాలైన దళితుల అభ్యున్నతి కోసం భారత రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు నేటికి దళితుల దరి చేరడం లేదని డిహెచ్ పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ అన్నారు. డిహెచ్ పిఎస్ నల్లగొండ జిల్లా సమావేశం మగ్దుమ్ భవన్ లో జరిగింది. సమావేశంలో అనిల్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి మనిషికి ఓటు హక్కు కల్పించడం మహత్తరమైనది. సమన్యాయకల్పనలో మన ప్రభుత్వాల కృషిలో లోపం కనిపిస్తున్నది. తరతరాలుగా అంచివేత, అంటరానితనం, వివేక్షత, దోపిడి పీడనాల కింద నలిగిపోతున్న అట్టడుగు వర్గాలైన అశేష శ్రామిక దళితుల అభివృద్ధి లక్ష్యంగా దేశవ్యాప్తంగా దళిత సామాజిక న్యాయంకోసం, విద్యా, వైద్య వ్యాపారాన్ని రద్దు చేయాలని, అవినీతికి వ్యతిరేకంగా, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ప్రకృతి సంపద ప్రజలకే దక్కాలని పోరాడుతున్న సంఘం అన్నారు. దేశవ్యాప్తంగా దళితులకు కనీస రక్షణ కరువవుతున్నది. మోదీ ప్రధాని అయ్యాక దళితులపై సుమారు రెండు లక్షల దాడులు జరిగినట్టు కేంద్ర సామాజిక న్యాయ శాఖలే ప్రకటించిందన్నారు. ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లోని బిజెపి 11ఏండ్ల పాలనలో దళితుల జీవితాలు అభద్రతలో దుర్భర దారిద్రంలోకి మారాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్‌లో 20 ఉన్న దళితులకు కేవలం ఐదు శాతం మాత్రమే బడ్జెట్ కేటాయింపు చేశారని ఇది దళితుల పట్ల వివక్ష కాదా అని ప్రశ్నించారు. అంబేద్కర్ అభయహస్తం అమలుకు చర్య లు ప్రారంభించాలన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ సామజిక న్యాయం, ఆత్మగౌరం కోసం దళితులు చేస్తున్న పోరాటంలో డిహెచ్‌పిఎస్ భాగస్వాములు కావాలని సూచించారు. సమావేశానికి మాజీ జెడ్పిటిసి గోస్కుకొండ లింగయ్య అధ్యక్షత వహించగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్గురి నరసింహ,డి హెచ్ పి ఎస్ నాయకులు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ రద్దుకు ఎఐటియుసి పోరాటానికి సిద్ధం

రాష్ట్ర అధ్యక్షులు యూసుప్

ప్రజాపక్షం / బాన్సువాడ : రాష్ట్రంలో కార్మికుల హక్కులను కాపాడుకునేందుకు కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ విధానం రద్దు కోసం ఎఐటియుసి పోరాటానికి సిద్ధంగా ఉందని రాష్ట్ర మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు యూసుఫ్ అన్నారు. శనివారం బాన్సువాడ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఎఐటియుసి ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షులు దుబాస్ రాములు అధ్యక్షతన మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి కార్మిక వ్యతిరేక నాలుగు కోడ్‌లను ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి అమలు చేయడానికి ప్రయత్నిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేయకుండా చూడాలన్నారు. ఈనెల రెండో వారం నుండి ఏఐటియుసి నిర్వహించే కార్యక్రమాలలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఓమయ్య, హసీనాబేగం, డివిజన్ కార్యదర్శి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు అడ్మిషన్లు చేస్తే విద్యాసంస్థలపై ప్రత్యక్ష దాడులే

ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్ బకాయిలు విద్యాసంవత్సరం ముగింపు దశకు చేరుకున్నా విడుదల చేయకుండా విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి అన్నారు. రాష్ట్రంలో ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్న విద్యాసంస్థలపై ప్రత్యక్ష దాడులు తప్పవని హెచ్చరించారు. కరీంనగర్‌లోని స్థానిక బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. అధికారుల వత్తాసు వల్లే విద్యాసంస్థల వారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థలపై విచారణకు సిఎం రేవంత్‌రెడ్డి ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. వచ్చే రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఫీజు రీయింబర్స్‌మెంట్ రూ.7650 వేల కోట్లు విడుదల చేయకపోవడంతో 13 లక్షల మంది విద్యార్థులు అనేక ఆర్థిక పరమైన అవస్థలు ఎదుర్కొంటున్నారని వాపోయారు. పాలకులు మారినా విద్యార్థుల జీవితాలు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కొన్ని ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థలు నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్నాయని, ప్రత్యక్ష భౌతిక దాడులు తప్పవని హెచ్చరించారు. ఆయా కళాశాలలు, విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం అలసత్వం ప్రదర్శించడం సరికాదని, వారితో రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి ఉన్న సంబంధం ఏమిటని ప్రశ్నించారు. ఫీజుల దోపిడీ, విద్యార్థుల ఆత్మహత్యలపై, మౌలిక సౌకర్యాలపై, అనుమతులపై శ్రీచైతన్య, నారాయణ కళాశాలలపై విచారణకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించాలని డిమాండ్ చేశారు. ముందస్తు అడ్మిషన్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. సమావేశంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్, నగర కార్యదర్శి మామిడిపల్లి హేమంత్, నగర నాయకులు సందీప్‌రెడ్డి, వినయ్ తదితరులున్నారు.

బిసి కార్పొరేషన్లకు బడ్జెట్ కేటాయింపు

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ్ నాయుడు డిమాండ్

ప్రజాపక్షం/హుజూర్‌నగర్ : త్వరలో ప్రవేశపెట్టనున్న రాష్ట్ర బడ్జెట్‌లో బిసి కార్పోరేషన్‌కు బడ్జెట్ కేటాయించాలని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ్ల ధనుంజయ్ నాయుడు డిమాండ్ చేశారు. శనివారం హుజూర్ నగర్ పట్టణంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. రాష్ట్రంలో బిసిల అభ్యున్నతి కోసం ఏర్పాటు చేసిన బిసి కార్పోరేషన్‌లకు నిధులు కేటాయించకుండా నిర్వీర్యం చేశారని, రాష్ట్ర ఉత్పత్తి కులాలైన బిసిల వారి వెనుకబాటు తనం అంతం కావాలంటే వారికి ప్రభుత్వం ఆర్థికంగా,రాజకీయంగా అండగా నిలవాలని, అందుకు ఏకైక మార్గం దేశ వ్యాప్తంగా కుల గణన చేపట్టి ఆయా జనాభా నిష్పత్తుల ప్రకారం వారికి చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించడంతోపాటు విద్య,వైద్య ఉపాధి రంగాల్లో బడ్జెట్‌లో జనాభా నిష్పత్తి ప్రకారం నిధులు కేటాయించాలని ఆయన కోరారు. ఇటీవలె కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ కులం ఏమిటో చెప్పాలని డిమాండ్ చేస్తున్నారని,దేశ వ్యాప్తంగా కుల గణన చేపడితే రాహుల్ గాంధీ కులం ఏమిటో ఆయనే చెపుతారని ఇప్పుడు రాహుల్ గాంధీ కుటం ఏమిటన్నది సమస్యకాదని ఉన్న సమస్యల్లా కుల గణన చేపట్టడమేనని ఆయన అన్నారు. కులగణన చేపడితే తమ పార్టీ మద్దతు ఇస్తుందని రాజ్‌నాద్ సింగ్ యూపీఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రకటించారని ఇప్పుడు మీప్రభుత్వమే అధికారంలో ఉంది కదా ఇప్పుడు కులగణన ఎందుకు చేపట్టడంలేదని ఆయన ప్రశ్నించారు. కేంద్రంలో ఉన్న ఎన్‌డీఏ ప్రభుత్వం కుల గణన చేపట్టేందుకు రాష్ట్ర వ్యాప్తంగా బిసి జెఎసి ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి కుల గణన చేయిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యల్లావుల రమేష్,చిలకరాజు శ్రీను,జక్కుల రమణ తదితరులు పాల్గొన్నారు.

వీధి వ్యాపారస్థులను తరలించేందుకు అందరు సహకరించాలి

సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: పట్టణంలోని సాగర్‌రోడ్డులో వీది వ్యాపారస్థులను ఇతర ప్రదేశాలకు తరలించేందుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్, డీఎస్పీ రాజశేఖర్ రాజులు కోరారు. శనివారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో వీది వ్యాపారస్థులు, మాజీ ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. పట్టణంలో రోజురోజుకు ట్రాఫిక్ రద్దీ పెరుగుతుందని దీన్ని అరికట్టేందుకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న వీది దుకాణాదారులను ఇతర ప్రదేశాలకు తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మిర్యాలగూడ మున్సిపల్ కమీషనర్ ఆధ్వర్యంలో ఇప్పటికే పలు చోట్ల వీది విక్రయదారుల కోసం స్థలాలను ఎంపిక చేశామని తెలిపారు. వీటిని విక్రయదారులు, నాయకులు అందరు కలిసి పరిశీలించి వారికి అనుకూలమైన ప్రదేశానికి తరలి వెళ్లేందుకు అన్ని విధాలుగా సహకరిస్తామన్నారు. పట్టణంలో ఒక ప్రధానమైన రోడ్డు సాగర్‌రోడ్డు అని దీనికి ఇరువైపులా వీది విక్రయదారులు ఉండడం వల్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని, దీన్ని దృష్టిలో ఉంచుకోని వీరిని ఇతర ప్రదేశాలకు తరలించి వారి ఉపాది మార్గాలు ఎప్పటిలాగే ఉండేవిధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో సీఐలు నాగార్జున, వీరబాబు, తహసీల్దార్ హరిబాబు, ఎంపీడీవో శర్మ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కౌలురైతులను గుర్తించడంలో ప్రభుత్వాలు విఫలం

కౌలుదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి సూర్యనారాయణ

ప్రజాపక్షం/హుజూర్‌నగర్: కౌలు రైతులను గుర్తించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభ్వులు విఫలం చెందాయని తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం కౌలుదారుల రాష్ట్ర కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ అన్నారు. శనివారం హుజూర్ నగర్‌లోని సిపిఐ కార్యాలయంలో జరిగిన కౌలు రైతుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కౌలు రైతుల సమస్యలను చర్చించడానికి మార్చి 3వ తేధీన బాలాజీనగర్‌లోని ఎల్ఐసీ ఏజెంట్ ఫెడరేషన్ భవన్లో కౌలు రైతుల రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలియజేశారు. రాష్ట్రంలో ఉన్నటువంటి దేవాదాయ,ధర్మదాయ కౌలు రైతుల సమస్యలను గురించి చర్చించి భవిషత్తు పోరాట కార్యక్రమాలను నిర్వహించేందుకు నిర్మాణ కౌన్సిల్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ నిర్మాణ కౌన్సిల్‌లో రాష్ట్ర నలుమూలల నుండి ప్రతినిధులు పాల్గొంటారని వారు తెలిపారు. అలాగే తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు భాగం హేమంతరావు,రాష్ట్రప్రధాన కార్యదర్శి పశ్య పద్మలు పాల్గొంటారని చెప్పారు. కౌలు రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కారం కావాలంటే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వారిని గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్,నాయకులు యల్లావుల రాములు,మామిడి నర్సయ్య,యాల్లావుల రమేష్,బంటు శ్రీనివాస్,కుడితొట్టి స్వామి,జక్కుల రమణ తదితరులు పాల్గొన్నారు.

ఎపి ఇసుక తెలంగాణలోకి అర్ధరాత్రి దొంగచాటుగా తరలింపు

ప్రజాపక్షం/ఉండవెల్లి: తుంగభద్ర నది ఇసుక రెండు సరిహద్దు రాష్ట్రాల మధ్యన ఇసుక దందా జోరుగా కొనసాగుతుంది. అర్ధరాత్రి వేళలో టిప్పర్లు ట్రాక్టర్లతో రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు మూడు పూలు ఆరుకాయలుగా ఇసుక దందా పరమలేస్తుంది. పోలీసు రెవెన్యూ శాఖ అధికారులకు నెల నెల మామూలు అప్పగిస్తూ వ్యవహరిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. దీంతో ఇసుక దందా జోరుగా సాగుతుందని చెప్పవచ్చును. నడిగడ్డ ప్రాంతమైన అలంపూర్ నియోజకవర్గం సమీపంలో తుంగభద్ర నది ఉన్నందున ఇక్కడ తుంగభద్ర నది సమీప గ్రామాల్లోని ప్రజలకు ఇసుక వ్యాపారమే జీవనోపాధిగా మారిందని చెప్పవచ్చు. ఇసుక టిప్పర్ 30 వేల వరకు టాక్టరు 5000 వరకు డిమాండు ఉండడంతో అధికారులకు కనపడకంగా కనుసైగల్లోనే అక్రమ ఇసుక రవాణా కొనసాగుతుంది. ప్రభుత్వానికి లక్షలు ఆదాయం రాకుండా గండి పడుతుంది. అధికారులు అనుమతులు ఇస్తే తుంగభద్ర నది నుంచి నేరుగా అనుమతులు ఇవ్వాల్సిన అవసరం ఉన్నదని వినియోగదారులు కోరుతున్నారు. లేనిపక్షంలో యధావిధిగా రాత్రి వేళల్లో దొంగచాటుగా ఇసుక వ్యాపారం కొనసాగుతూనే ఉంటుందని చెప్పవచ్చు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రభుత్వం చొరవ తీసుకుని వెంటనే అక్రమంగా కొనసాగుతున్న ఇసుక రవాణాన్ని అరికట్టాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని స్థానికులు పేర్కొన్నారు.

హరితహారం చెట్ల నరికివేత

ప్రజాపక్షం/మోతె: ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తేనే మాన మనుగడ అని పెద్ద ఎత్తున ప్రచారం చేస్తుంటే అందురు విరుద్ధంగా హరితహారం చెట్లు నరికివేతకు గురవుతున్నాయి. వివరాల ప్రకారం మండలంలోని సిరికొండ నుండి మండల కేంద్రానికి వెళ్లే దారిలో గొందరు గుర్తు తెలియని వ్యక్తులు హరితహారం చెట్లను నరికి చెట్ల కొమ్మలను రోడ్డు పక్కన పడేశారు. విషయం తెలుసుకున్న స్థానికులు నరికివేతకు గురైన చెట్లను పరిశీలించి చెట్లను నరికిన వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం

పల్లా దేవేందర్ రెడ్డి డిమాండ్

ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్: భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు లో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని ఎఐటియుసి భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నల్లగొండలో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం నల్లగొండ పట్టణ ఏడవ మహాసభలో అయన మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న సంక్షేమ బోర్డు ఈరోజు సమస్యల నిలయముగా మారిందని ఆరోపించారు. కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఎఐటియుసి నిరంతరం అండగా నిలిచి పోరాడుతుందని అన్నారు. గత కొన్ని నెలలుగా కార్మికులకు డబ్బులు ఇవ్వడం లేదని ఆన్‌లైన్‌లో తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పరిష్కరించడంలో లేబర్ డిపార్ట్మెంట్ వైఫల్యం చెందిందని ఆరోపించారు. ఆన్‌లైన్ అప్డేట్ పేరుతో కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. కార్మికులు రోజుల తరబడి లేబర్ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆన్‌లైన్ అప్‌డేట్ పేరుతో గత ఆరు నెలలుగా కార్మికులను ఆఫీస్ చుట్టూ తిప్పుకుంటూ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కార్మిక సంక్షేమ బోర్డులో జమ కావాల్సిన సెస్సు సక్రమంగా వసూలు చేయకపోవడం వల్ల కార్మిక సంక్షేమ నిధులు పెరగడం లేదని అన్నారు. సంక్షేమ బోర్డులో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు మెడికల్ చెకప్ ల పేరుతో జరుగుతున్న ఆర్థిక దోపిడి పై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన కార్మిక చట్టాలు వలన కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కార్మిక వ్యతిరేక విధాలు తిప్పికొట్టేందుకు పోరాటాలు తీవ్రతరం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ మహాసభ లో ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు కె ఎస్ రెడ్డి,ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి వి లెనిన్, భవనిర్మాణ కార్మిక సంఘం నల్లగొండ పట్టణ అధ్యక్షులు గుండె రవి కార్యదర్శి రేవెల్లి యాదయ్య కోశాధికారి. జి నరసింహా నాయకులు గండోజీ యాదయ్య జి నరేందర్,మునుకుంట్ల లింగయ్య, నార శెట్టి రాములు, వెంకన్న, గాలి మల్లేష్, హరి కృష్ణ, కట్ట లవకుశ,బొడ్డిపల్లి యాదయ్య, ఏం చిరంజీవి,జోగి గోవింద్, నాగార్జున,పి శ్రీనివాస్, లక్ష్మినారాయణ కే అంజయ్య ,గోపు నర్సి రెడ్డి పాండు లింగయ్య, ఎల్లయ్య పాల్గొన్నారు.

పేదల నాయకుడు కురుమిద్ద లింగయ్య

ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం : యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కోతులాపురం గ్రామంలో అమరజీవి కురుమిద్ద లింగయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన రెండవ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై న సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, సిపిఐ నల్గొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యంలో మాట్లాడుతూ నిరంతరం ప్రజల్లో ఉంటూ అనునిత్యం పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రతిక్షణం ప్రజల కోసం పరితపించే పేదల నాయకుడు కురిమిద్ధ లింగయ్య, లింగన్నగా పేరు పొందారని మాట్లాడారు. లింగయ్య హాస్టల్లో ఉంటూ ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘ నాయకుడిగా, సుదీర్ఘకాలం మండల పార్టీ కార్యదర్శిగా అనేక హోదాలలో పనిచేశారని గుర్తు చేశారు. ప్రజానాట్యమండలి కళాకారులు అమరవీరుల గేయాలను అలపించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కే.శ్రీనివాస్, సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య, సిపిఐ మండల కార్యదర్శులు దుబ్బాక భాస్కర్, పల్లె శేఖర్ రెడ్డి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి చిలువేరు అంజయ్య, పొట్ట శంకరయ్య, ప్రజానాట్యమండలి నల్గొండ జిల్లా అధ్యక్షుడు బుడిగపాక జగన్, కలకొండ సంజీవ, కొండూరు విప్లవ్ పాల్గొన్నారు.

బస్వాపురం ప్రాజెక్టు కాల్వ పనుల పరిశీలన

ప్రజాపక్షం/భువనగిరిరూరల్ : భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి బస్వాపురం ప్రాజెక్టు నుండి గచ్చుబాయి చెరువు, కేసారం చెరువు బాలంపల్లి చెరువు, చందుపట్ల చెరువు, కుమ్మరిగూడెం చెరువు, వీరవెల్లి చెరువులు నింపడానికి ఉన్న సమస్యలపై కాలువ వెంట పర్యటించారు. ముత్తిరెడ్డిగూడెం దగ్గర రైతులతో మాట్లాడి రైతుల యొక్క సమస్యను త్వరలో పరిష్కరిస్తామని చెప్పి తాత్కాలిక మరమ్మతులు చేస్తాము అని చెప్పి గచ్చుబాయు చెరువు నింపడానికి రైతులందరూ సహకరించాలని చెప్పి ఎమ్మెల్యే రైతులందరూ కూడా కోరారు. మా యొక్క భూములకు వెళ్లడానికి బ్రిడ్జి నిర్మాణం చేయాలని కోరారు. ఆట్టి దాన్ని తాను త్వరలో వీలైనంత త్వరలో అట్టి బ్రిడ్జి నిర్మాణం చేపిస్తానని చెప్పి వారికి హామీ ఇచ్చారు. అక్కడి నుండి చెరువు దగ్గర రైతులతో మాట్లాడి అక్కడ కూడా రోడ్డు కటింగ్ చేసి గచ్చుబాయ్ చెరువుకు నీళ్లు వెళ్ళడానికి రైతులతో మాట్లాడి వారిని కూడా ఒప్పించారు. వెంటనే అక్కడ ఉన్న అధికారులను పిలిచి కాలువ పనులు ప్రారంభించి గచ్చుబాయ్ చెరువుకు నీళ్లు వచ్చేలాగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు చెప్పి వారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, గ్రంధాలయ చైర్మన్ అవేస్ ఛీస్తి, టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కూర వెంకటేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశ్, ఎంపీటీసీ రాంపల్లి కృష్ణ, ఎండి.మాజహర్ భాయ్ అలాగే షాగంటి రామచంద్ర, పల్లెర్ల యాదగిరి పాల్గొన్నారు.

రైతు సమస్యల పరిష్కారానికి పోరాటాలు

జిల్లా రైతుసంఘం అధ్యక్షులు కంబాల శ్రీనివాస్

ప్రజాపక్షం/హుజూర్‌నగర్(గరిడేపల్లి): రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని,పోరాటాలు నిర్వహించడం ద్వారానే రైతుల సమస్యలు పరిష్కార మౌతాయే తప్ప వేరే మార్గం లేదని సూర్యాపేట జిల్లా రైతుసంఘం అధ్యక్షులు కంబాల శ్రీనివాస్ అన్నారు. శనివారం గరిడేపల్లి మండలంలోని గానుగబండలో జరిగిన గ్రామరైతుసంఘం మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఆరుగాలం రైతు ఎంతో శ్రమించి ఎండనకా,వాననకా కష్టపడి పనిచేస్తున్నా రైతులకు కనీసం గిట్టుబాటు ధర ఇవ్వకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను మోసం చేస్తున్నాయని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం,రాష్ట్ర ప్రభుత్వం విఫలమయ్యాయని అన్నారు. స్వామినాధన్ కమిషన్ సిఫారసులను అమలు చేస్తామని రైతులను నమ్మించి అధికారంలోకి వచ్చిన నరేంద్రమోడీ ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చినా కూడా ఆసిఫారసులను నేటికీ ఆమోదించడం కానీ, అమలు చేయడం కానీ చేయలేదని గుర్తు చేశారు. రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలని డిల్లీ నడిబొడ్డున సంవత్సరాలు తరబడి పోరాటాలు చేస్తున్నా, కేంద్ర ప్రభుత్వం రైతులతోగానీ, రైతుసంఘాల నాయకులతో గానీ ఎటువంటి చర్చలు జరపలేదని,కనీసం గిట్టుబాటు ధరను కూడా ఇవ్వలేదని రైతుల పట్ల కేంద్రప్రభుత్వానికి చుకలన భావం ఉందనేందుకు ఇవే నిదర్శనాలని అన్నారు. అంబానీ, ఆదానీలకు వేలకోట్లు సబ్సిడీ ఇస్తున్న కేంద్ర ప్రభుత్వం అందరికీ అన్నం పెట్టే రైతుల పట్ల ఇటువంటి విధానాన్ని అవలంభించడం దారుణమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు,రైతుసంఘం నాయకులు మెండే వెంకటేశ్వర్లు,పోకల ఆంజనేయులు,షేక్. నభిసాహెబ్,గోధుమల అచ్చయ్య, ముండ్ల కోటయ్య,పోకల నర్సింహారావు,పంగ సైదయ్య,కీసర శేషమ్మ, నందిపాటి కాశయ్య,పోకల సాంబయ్య,జానపాటి శ్రీను,రెబ్బా పెంటయ్య, ఈదా నాగరాజు,ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష,కార్యదర్శులు పంగ సైదులు,మెండే లింగరాజు,మచ్చా పాల్గొన్నారు.

ఆత్మ న్యూనత వీడాలి : డిఎస్‌పి

ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్: విలువైన విద్యార్థి జీవితాన్ని ఆత్మన్యూనతకు బలిపెట్టవద్దని ఆత్మ న్యూనతను విడనాడి అంకితభావంతో లక్ష్యసాధనకు కంకణ బద్ధులు కావాలని సూర్యాపేట డిఎస్పీ గొల్లూరి రవి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో వ్యవస్థాపకతపై రెండు రోజుల అవగాహన సదస్సును మినిస్ట్రి ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ఎంటర్నైషిఫ్ డెవలప్‌మెంట్ వారు పీపుల్స్ పౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని, శిక్షణలో ప్రొగ్రాంలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేతలో పౌండేషన్ చైర్మన్ యాతాకుల సునీల్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో డిఎస్పీ ముఖ్య అతిధిగా పాల్గొని పంపిణీ చేశారు. ఈసందర్భంగా డిఎస్పీ రవి మాట్లాడుతూ ప్రతి యువత ఎదో ఒక నైపుణ్యంలో శిక్షణ పొందాలని, స్వయం ఉపాది చేసుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ సునీల్ సుక్కి, నీస్‌బర్డ్ ప్రాజెక్టు సమన్వయకర్త ఎర్ర శివరాజు, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిక్షంనాయక్, డాక్టర్ బంటుకృష్ణ, సక్రు నాయక్, పెరుమాళ్ల అశోక్‌రావు, వైస్ ప్రిన్సిపాల్ ప్రవళ్లిక, రమేష్‌గౌడ్ పాల్గొన్నారు.

ఓట్ల లెక్కింపు పూర్తి వరకు అప్రమత్తం

జిల్లా కలెక్టర్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి

ప్రజాపక్షం/ నల్లగొండ: వరంగల్,ఖమ్మం,నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు లో ఏలాంటి పొరపాట్లకు తావు ఇవ్వకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి ఆదేశించారు.శనివారం జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న ఆర్జాలభావి వేర్ హౌసింగ్ గోదాములో ఏర్పాటుచేసిన ఓట్ల లెక్కింపు కేంద్రంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు నియమించిన అధికారులు, సిబ్బందికి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఓట్ల లెక్కింపు కు నియమించిన సిబ్బంది కౌంటింగ్ ప్రారంభమైనప్పటి నుండి చివరి వరకు పూర్తి అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ముఖ్యంగా ఫామ్ 16 సరిపోల్చుకోవటం , బ్యాలెట్ బాక్స్ లను అభ్యర్థులు, వారి ఏజెంట్ల ఎదురుగా సీలు తీయడం, సంబంధిత ఫారాలలో సంతకం చేయడం వంటి అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు . ఓట్లు చెల్లని ఓట్లు విషయంలో సందేహాలు వచ్చినట్లయితే ఏ ఆర్ ఓ లేదా రిటర్నింగ్ ఆఫీసర్ దగ్గర నివృత్తి చేసుకోవాలని, అలాగే మొదటి ప్రాధాన్యత ఓటు విషయంలో ఏమైనా సందేహాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఏఆర్ఓ జె. శ్రీనివాస్ ,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఇన్చార్జి డిఆర్ఓ అశోక్ రెడ్డి, ఆర్డీవోలు రమణారెడ్డి, శ్రీదేవి, స్ట్రాంగ్ రూమ్ ఇన్చార్జులు, రో ఆఫీసర్లు, అసిస్టెంట్ రో ఆఫీసర్లు , డ్రం ఇన్చార్జులు, పీజియన్ హాల్ ఇన్చార్జిలు,రిపోర్టింగ్ ఆఫీసర్లు తదితరులు ఉన్నారు.

వక్ఫ్ బిల్లును ఉపసంహరించుకోవాలి

ప్రజాపక్షం/జోగులాంబ గద్వాల ప్రతినిధి: మైనార్టీల హక్కులను కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని ఇన్సాఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , ఫయాజ్ డిమాండు చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని స్థానిక వాల్మీకి కమిటీ హాల్‌లో అఖిల పక్షం ఆధ్వర్యంలో నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణ వక్ఫ్ బిల్లుపై పౌర చర్చ అనే అంశం పై నిర్వహించిన సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీల హక్కులను కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండు చేశారు. పార్లమెంటు నియమించిన జేపీసీలో ప్రతిపక్ష సభ్యులు సూచించిన ఒక్క సవరణను కూడా ఆమోదించకుండా నియంతృత్వంగా ఆమోదించడం సరైనది కాదన్నారు. అనంతరం జోగులాంబ గద్వాల జిల్లా సిపిఐ కార్యదర్శి బి.ఆంజనేయులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ ధోరణిని ప్రజాస్వామిక వాదులు మేధావులు ఖండించాలని కోరారు. భిన్నత్వంలో ఏకత్వం గల దేశాన్ని ఏకపక్ష విధానాలతో రాతి యుగాలలోకి నెడుతున్న కేంద్ర ప్రభుత్వ ధమన నీతిని ఖండించాలని కోరారు. విభజన, విద్వేష రాజకీయాలు పెంచి పోషించే ఉద్దేశంతో తీసుకువచ్చిన వక్ఫ్ బిల్లును వెనక్కి తీసుకునేంతవరకు జరిగే పోరాటాలలో సమాజంలో అన్ని వర్గాలు కలిసి రావాలని కోరారు. రాజ్యాంగ పరిరక్షణకు తిలోదకాలు ఇచ్చి ప్రజాతంత్ర హక్కులు కాలరాస్తూ చట్టబద్ధ రాజ్యాంగబద్ధ సంస్థలను నిర్వీర్యం చేస్తూ అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమాన్ని విస్మరిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానానికి వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని కోరారు. వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని కోరారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం వక్ఫ్ బిల్లును వెనక్కి తీసుకునేంతవరకు జరిగే పోరాటాలలో కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆవాజ్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు ఎండి జబ్బార్, ఇన్సాఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఫయాజ్, అఖిలపక్ష నాయకులు నాగర్‌దొడ్డి వెంకట్రాములు, మధుసూదన్ బాబు, న్యాయవాది షఫీ ఉల్లా, సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు ఏ.వెంకటస్వామి, తెలంగాణ ప్రజ్రాఫంట్ ప్రభాకర్, ఇసాక్, ముస్లిం రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు రహమతుల్లా ,నసురుల్లా, మహబూబ్ ఆలీ, కుర్వ పల్లయ్య, గోపాల్‌రెడ్డి, సాదుతుల్లా, భాష, టవర్ మక్బూల్ తాహేర్, జమాలుద్దిన్ పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో నిర్లక్ష్యం వద్దు

జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్

ప్రజాపక్షం/సూర్యాపేటకలెక్టరేట్: ఎన్ఆర్ఇజిఎస్ కింద గ్రామాల్లో పనికోరిన వా రందరికి వెంటనే పని దినాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. శనివారం కలెక్టర్ సమావేశ మందిరంలో ఎంపీడీవోలు, ఎంపీలు, ఎపీవోలు, ఎపిఎంలు, టిఎలు, ఎఫ్ఎలతో వెబ్ ఎక్స్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందిరమ్మ ఇల్లు, ఐహెచ్ఎల్స్, నర్సరీలు, తాగునీరు, శ్రీనిధి, బ్యాంకు లింకేజీలతో పాటు పలు అంశాలపై కలెక్టర్ మాట్లాడారు. ఎన్ఆర్ఇజిఎస్ పనులలో పని కావాల్సిన కూలీల అందరికి పనులు కల్పించాలని, ఈ పనుల విషయంలో నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆరు కేటగిరిల ఉపాధి హామీ పనులను పూర్తి చేసి చెల్లింపులు చేయాలని సూచించారు. ఎస్‌బిఎంలో భాగంగా మరుగుదొడ్లు నిర్మాణాలను త్వరగా ఊర్తి చేసి ఎస్‌బిఎం యాప్‌లో అప్లోడ్ చేయాలన్నారు. నర్సరీలలో 100 శాతం జర్మినేషన్ ఉండాలని, అన్ని చోట్ల షెడ్ నెట్స్ వేయాలని, మొక్కల సంరక్షణ చేపట్టాలని తెలిపారు. శ్రీనిధి బ్యాంకు లింకెజీ జిల్లాలో మండలాల వారిగా లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. మార్చి 5వ కల్లా ఇచ్చిన లక్ష్యాలను సాధించాలని ఏపిఎంలకు అదేశించారు. ఇందిరమ్మ ఇళ్లను గ్రౌండ్ చేసేందుకు అవగాహన కల్పించాలన్నారు. మండలాలలో నిర్మాణం చేసిన మోడల్ హౌస్‌లను చూపించాలన్నారు. మున్సిపాలిటి, మండలాల్లో తాగునీటి సరఫరాలో పైపులైన్లు లీకేజీలు, మోటార్ల సామర్థ్యాలను పరిశీలించి వెంటనే మరమ్మతులు చేపట్టాలన్నారరు. వీధులలో నిర్లక్ష్యం వహించిన వారిపై ఉపేక్షించేది లేదన్నారు. ఈ వెబ్ ఎక్స్ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ వెంట డిఆర్డీఎ పిడి జడ్పి సిఇవో అప్పారావు, డిపివో నారాయణ రెడ్డి, ఎంపీడీవోలు, ఎంపీలు, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

పంటపొలాలకు సాగునీరు ఇవ్వండి

మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి

ప్రజాపక్షం/సూర్యాపేటప్రతినిధి: చేతులెత్తి మొక్కుతున్నా ప్రభుత్వం పంట పొలాలకు సాగునీరు ఇవ్వాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట నియోజకవర్గంలోని పెన్‌పహడ్ మండలం గాజులమాల్కాపురం, చిన్న గారకుంట తండాలో ఆయన శనివారం తమ పార్టీ నాయకులతో కలిసి ఎండిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలను ఎండబెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ఉసురు తీసుకుంటుందన్నారు. పంటసాగుకు ఇచ్చేందుకు నీరు ఉన్నా, ఇసుక వ్యాపారం కోసం రైతుల పంటలను ఎండబెడుతున్నారని అన్నారు. కృష్ణా, గోదావరి ఆయకట్టు పరిధిలో వరి పొలాలు ఎండిపోవడం కాంగ్రెస్ పాపమేనని అన్నారు. ప్రభుత్వ మాటలను నమ్మి పంటలు వేసి నష్టపోయిన రైతులు కన్నీళ్లు పెట్టుకుంటున

పదవ తరగతి పరీక్షల్లో లోటు పాట్లు ఉండొద్దు

ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి: మెదక్ జిల్లా వ్యాప్తంగా మార్చ్ 21 నుండి జరగబోయే పదవ తరగతి వార్షిక పరీక్షలను సమర్థవంతంగా ఎలాంటి లోటు పాట్లు లేకుండా నిర్వహించాలని చీఫ్ సూపర్డెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులను మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన చీఫ్ సూపర్డెంట్లు, డిపార్ట్ మెంటల్ అధికారులు, కస్టోడియన్ల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 68 సెంటర్లలో 10388 మంది విద్యార్థులు రాయబోవుచున్నారని, అన్ని సెంటర్లలో ఏర్పాట్లు ముందుగానే చేసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి బెంచీలపై పరీక్షలు రాయాలన్నారు. పరీక్ష హాల్లో సరిపడా వెలుతురు ఉండే విధంగా లైటింగ్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రక్షిత మంచి నీటిని ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున వైద్యశాఖ అధికారుల సహకారంతో ఓఆర్ ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉంచాలన్నారు. ప్రశ్నపత్రాల బండిల్స్ ను సీసీ కెమెరాల ఉన్న చీఫ్ సూపర్డెంట్ హాల్లో ఓపెన్ చేయాలని వివరించారు. ఎక్కడైనా ప్రహరీ గోడ లేకుంటే సంబంధిత పోలీస్ స్టేషన్ నుండి అదనపు సిబ్బందిని నియమించుకోవాలన్నారు. పరీక్షా సమయంలో ప్రతి ఒక్కరు ఫోటోతో కూడిన గుర్తింపు కార్డులను ధరించాలన్నారు.ఎట్టి పరిస్థితుల్లో మొబైల్ ఫోను వాడకూడదని పేర్కొన్నారు. ఈ సంవత్సరం పదవ తరగతి వార్షిక పరీక్షలలో 24 మరియు12 పేజీల బుక్లెట్ లోపరీక్షలు రాయలన్నారు. అదనపు జవాబు పత్రాలు ఉండవని తెలిపారు. దీనిపై ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన చేయాలన్నారు. వార్షిక పరీక్షల నిర్వహణలో నిర్వహణలో చీఫ్ సూపర్డెంట్లు డిపార్ట్మెంటల్ అధికారుల పాత్ర కీలకమైనదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ప్రొఫసర్ రాధా కిషన్, ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ రామేశ్వర ప్రసాద్, అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శన మూర్తి, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టులోకి బాబ్లీ నీరు విడుదల

ప్రజాపక్షం/బోధన్:మహారాష్ట్రలోని బాబ్లీ ప్రాజెక్టు నీరును శనివారం అధికారులు తెలంగాణ రాష్ట్రంలోని శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టులోకి విడుదల చేశారు. గోదావరి నదిపై మహారాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన బాబ్లీ ప్రాజెక్టు గేట్లను సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఎత్తివేసి శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి 0.6టీఎంసీల నీటిని విడుదల చేశారు. సిడబ్ల్యుసీ మహారాష్ట్ర తెలంగాణ ఇంజనీర్ల సమాక్షంలో దిగువకు నీటిని విడుదల చేశారు. 0.6టీఎంసీల నీరు విడుదల తరువాత గేట్లను మూసివేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. గోదావరి నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

ఎస్పి డివి శ్రీనివాసరావు

ప్రజాపక్షం/ఆసిఫాబాద్ ప్రతినిధి: శాంతిభద్రతల పరిరక్షణకు జిల్లా వ్యాప్తంగా మార్చి 1 నుండి 31 వరకు 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పి డివి శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డిఎస్పి లేదా పోలీస్ ఉన్నతాధికారుల అనుమతి లేకుండా ప్రజా సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు నిర్వహించకూడదని సూచించారు. అనుమతి లేకుండా ర్యాలీలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కోడి పందేల వద్ద యువకుడిపై దాడి

మనస్తాపానికి గురై ఆత్మహత్య

ప్రజాపక్షం/చెన్నూరు: అధికారుల కళ్లుగప్పి గుట్టుచప్పుడు కాకుండా ఆడుతున్న కోడిపందాలు ఓ యువకుడి ప్రాణాలు బలి తీసుకున్నాయి. చెన్నూరు మండలం నాగపూర్ గ్రామ సమీపంలో రహస్యంగా ఆడుతున్న కోడిపందాల ఆటలో కొమ్మెర గ్రామానికి చెందిన జోగురు మధు(21) అనే యువకుడిపై నాగపూర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి దాడి చేయగా, మనస్థాపానికి గురైన మధు శనివారం రోజున పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లిన మధును గమనించిన కుటుంబ సభ్యులు చెన్నూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించగా, కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. విషయం తెలుకొని తండ్రి శంకరయ్య చెన్నూరు పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా, మధు మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి, విచారణ నిర్వహించి దాడికి పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని పోలీసులు పేర్కొన్నారు. గత కొంత కాలంగా గుట్టుచప్పుడు కాకుండా ఆడుతున్న కోడి పందాలను పసిగట్టక పోవడంపై ప్రజలు అధికారులపై తీవ్ర విమర్శలు గుప్పిస్తూ, నిర్వాహకులపై మధుపై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్‌కు తీవ్ర గాయాలు

ప్రజాపక్షం/నెన్నెల : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న భాగాల సంతోష్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని ఎస్ఐ ప్రసాద్ తెలిపారు. వివరాల్లోకి వెళ్తే... కన్నెపల్లి మండలం ఎల్లారం గ్రామానికి చెందిన సంతోష్ శుక్రవారం రాత్రి విధులు ముగించుకుని స్వగ్రామానికి వెళ్తుండగా బొప్పారం అటవీ ప్రాంతంలో బెల్లంపల్లి నుంచి నెన్నెల వైపు వస్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆయన తలకు, కాళ్లకు తీవ్ర గాయాలై అధిక రక్తస్రావం జరిగింది. తీవ్ర గాయాల పాలైన సంతోష్ ను స్థానికులు ఆస్పత్రికి తరలించారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్ఐ ప్రసాద్, బాధితుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

ట్రాక్టర్‌పై నుంచి పడి యువకుడు మృతి

ప్రజాపక్షం/ఎడపలి:ట్రాక్టర్‌పై నుంచి పడి ఓ యువకుడు మృతి చెందిన ఘటన నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామ శివారులో చోటుచేసుకుంది. డస్ట్ ఫౌడర్‌తో వెళ్తున్న ట్రాక్టర్ పై వెళ్తున్న మిట్టపల్లికి చెందిన తెడ్డు శ్రీకాంత్(23) యువకుడు ప్రమాదవశాత్తు ట్రాక్టర్‌పై నుంచి కింద పడిపోయాడు. దీంతో అదే ట్రాక్టర్ ఆ యువకునిపై నుంచి వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారంతో ఎడపల్లి పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతుని తల్లి తెడ్డు సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వంశీ కృష్ణ రెడ్డి తెలిపారు. ఇదిలా ఉండగా మృతుడు సదరు ట్రాక్టర్ అటుగా వెళ్తుండగా లిఫ్ట్ అడిగి ట్రాక్టర్ ఎక్కినట్లు ట్రాక్టర్ డ్రైవర్ సిరివేణి రవి పేర్కొన్నారని ఎస్సై తెలిపారు.

23 కేంద్రాలలో ఇంటర్ పరీక్షలు

మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

ప్రజాపక్షం/మంచిర్యాల ప్రతినిధి: జిల్లాలో ఈ నెల 5 నుండి 25వ తేదీ వరకు జరుగనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్యలతో కలిసి ముఖ్య పర్యవేక్షకులు, సంబంధిత అధికారులతో ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కొరకు 23 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 4 వేల 965 మంది జనరల్, 935 మంది ఒకేషనల్, ద్వితీయ సంవత్సరంలో 5వేల 625 మంది, 1వేయి 15మంది ఒకేషనల్ విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు సరిపడా ఫర్నిచర్, త్రాగునీరు, ఫ్యాన్లు, వెలుతురు ఉండేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. విద్యార్థుల పరీక్ష కేంద్రంలోనికి వెళ్ళే సమయంలో తనిఖీలు నిర్వహించాలని, విద్యార్థినులను తనిఖీ చేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, పరీక్షా కేంద్రంలోని మొబైల్, ఇతర ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించకూడదని, తనిఖీ ప్రక్రియ సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల సమీపంలో 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని, పరీక్ష సమయంలో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా జరిగే విధంగా పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పత్తి పైసల కోసం రైతుల పాట్లు

రోజుల తరబడి కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా స్పందించని అధికారులు

ప్రజాపక్షం/చెన్నూరు: చెన్నూరులో పత్తి రైతులను పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. రైతులు అమ్ముకున్న పత్తి పైసలు రాక రోజుల తరబడి తాము మార్కెట్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా అధికారులు కనికరం చూపెట్టడం లేదంటూ పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పత్తికి సంబందించిన పత్రాలు మార్కెట్ కార్యాలయ సిబ్బందికి అందించినప్పటికీ, పత్రాల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ పత్రాలను అధికారులకు చేరవేయకుండా తమను ఆట బొమ్మల్లా ఆటలాడుకుంటున్నారని, మూడేసి సార్లు పత్తికి సంబంధించిన పత్రాలు అందించినా అదే తీరుగా వ్యవహరిస్తున్నారని రైతులు మార్కెట్ సిబ్బంది తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. పంట డబ్బులు ఆలస్యం కావడంతో అప్పులు తీర్చలేక తీవ్ర అవస్థలు పడుతున్నామని, ఇప్పటికైనా తమ ఆవేదనను అధికారులు అర్థం చేసుకొని, పంట డబ్బులు త్వరగా వచ్చేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

సాగునీటి సమస్య తలెత్తితే అధికారులదే బాధ్యత

ప్రజాపక్షం/బోధన్: జిల్లాలో ఎక్కడైనా సాగునీటి సమస్య ఉత్పన్నమైతే సంబంధిత శాఖ అధికారులను బాధ్యులుగా పరిగణిస్తామని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు స్పష్టం చేశారు. బోధన్ పట్టణంలోని నీటి పారుదల శాఖ అతిథి గృహంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో కలిసి కలెక్టర్ శనివారం ఇరిగేషన్, రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గతేడాదితో పోలీస్తే ప్రధాన జలాశయాల్లో చెరువులలో నీటి నిల్వలు ఈసారి ఒకింత ఎక్కువ మొత్తంలోనే అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ గుర్తు చేశారు. జిల్లాలో ఎక్కడ పంటలకు సాగునీటి విషయంలో ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళిబద్ధంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తకుండా జాగ్రతలు తీసుకోవాలని ఆదేశించారు. యాసంగిలో ఎరువుల కొరత రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశించారు.

బ్యాంక్ అధికారులు భద్రతా చర్యలు తీసుకోవాలి

ప్రజాపక్షం/ ఆసిఫాబాద్: బ్యాంక్ అధికారులు తమ బ్యాంకుల వద్ద పకడ్బందీ భద్రతా చర్యలు చేపట్టాలని ఆసిఫాబాద్ ఎఎస్పి చిత్తరంజన్ సూచించారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆసిఫాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని బ్యాంకు అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఇటీవల బ్యాంకుల్లో జరిగిన దొంగతనాల నేపథ్యంలో మరిన్ని అప్రమత్తత చర్యలు తీసుకోవాలని సూచించారు. బ్యాంకుల లోపల, వెలుపల సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి నిరంతరం పనిచేసేలా చూసుకోవాలని తెలిపారు. సెక్యూరిటీ అలారంల ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. సామాజిక బాధ్యతలో భాగంగా సైబర్ క్రైమ్స్ పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిఐలు రవీందర్, రమేష్, సత్యనారాయణ, ఎస్ఐలు చంద్రశేఖర్, సాగర్, శ్రీకాంత్, విజయ్, ప్రశాంత్, బ్యాంక్ కంట్రోలర్స్, బ్యాంకు మేనేజర్లు పాల్గొన్నారు.

తాళ్లపల్లి కొమురయ్య చిరస్మరణీయుడు

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల దాసు

ప్రజాపక్షం/నస్పూర్: సిపిఐ మాజీ ఉప సర్పంచ్ తాళ్లపల్లి కొమురయ్య 16వ వర్ధంతి సభ పోస్టర్‌ను శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల దాసు, మండల కార్యదర్శి జోగుల్ మల్లయ్య మాట్లాడుతూ సింగపూర్ గ్రామానికి మాజీ ఉప సర్పంచ్‌గా సేవలందించిన కొమురయ్య ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన చిరస్మరణీయుడని పేర్కొన్నారు. వర్ధంతి సభ ఈనెల 4వ తేదీ మంగళవారం సాయంత్రం 5 గంటలకు శ్రీరాంపూర్ లోని బాను సెంటర్ (సూపర్ మార్కెట్) ప్రాంగణంలో జరగనుందని, ఈ సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్, సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, ప్రజా నాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ ముఖ్య అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. తాళ్లపల్లి కొమురయ్య కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలను పాటిస్తూ ప్రజా, కార్మిక ఉద్యమాలకు నాయకత్వం వహించారని, ఆయన అమరజీవి కామ్రేడ్ పి. నర్సయ్య శిష్యుడిగా అనేక ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నారని వివరించారు. ప్రజా సమస్యల పరిష్కారం ధ్యేయంగా సిపిఐ నాటి నుంచి నేటి వరకు ప్రజలకు అందుబాటులో పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కారుకూరి నగేష్, లింగం రవి, శ్రీరాంపూర్ శాఖ కార్యదర్శి పూజారి రామన్న, జిల్లా సమితి సభ్యులు రవీందర్, బొడ్డు లక్ష్మన్, శ్రీనివాస్, రాజయ్య, కూన సాయి కిరణ్, యాదగిరి రావు, చిలుక రమేష్, సదానందం, మూడ సుధాకర్, వెంకన్న, రమేష్, సాంబయ్య పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే

నూతన హాస్టల్ భవన నిర్మాణానికి రూ. 2.45 కోట్లు మంజూరు



G.O.Rt.No.59, Dated:24.02.2025
Read the following:-
1. G.O.Ms.No.32, SCD (Edn.1) Dept., dt:03.06.2013
2. From the Commissioner, SCDD, Hyderabad,Lr.No.C1/2227150 /2023, Dt:17.08.2024.
***
ORDER:
In the reference 2nd read above, the Commissioner, Scheduled Caste Development, Hyderabad has submitted the proposal of District Collector, Nizamabad to the Government for issue of necessary orders for the construction of SCDD Boys Hostel, Alapoor in Nizamabad District in existing location by dismantling the old building with current SSR rates for an amount of Rs. 245.00 lakhs under the head of account: 2225-01-277-25-74, are as follows:

Name of the Existing hostel	Description	Total Amount (Rs in lakhs)	Total Estimated cost for re-construction (Rs. in lakhs)
Govt. SC Pre matric Boys Hostel, Alapur(V), Nandipet (M) Nizamabad District	Ground floor, 1st floor, 2nd floor, Electrification, Water and Septic tank	181.96	245.00 Lakhs
	Provision for Sewerage charges, GHMT, SHMT, MC and G.C	186.63	
	Provision for GST, IC, Tender publication, Steel & Cement & Add. 15 for unforeseen items of works	59.37	

2. After careful examination of the proposal, Government, hereby accord administrative sanction for an amount of Rs. 245.00 lakhs with current SSR rates for construction of SCDD Boys Hostel buildings, Alapoor (V), Nandipet Mandal in Nizamabad District in existing location by dismantling the old building under the head of account: 2225-01-277-25-74.
3. The Commissioner (FAC), SCDD., Hyderabad, shall take further necessary action in the matter.

ప్రజాపక్షం/నందిపేట్: ఆర్మూర్ శాసనసభ్యులు పైడి రాకేష్ రెడ్డి అయిలాపూర్ వసతి గృహం నూతన భవన నిర్మాణానికి రూ. 2.45 కోట్లు మంజూరు చేయించి తన మాట నిలబెట్టుకున్నారు. ఆర్మూర్ ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన దృష్టికి అయిలాపూర్ ఎస్సి బాలుర వసతి గృహం గురించి శిథిలావస్థలో కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న దీని గురించి పిల్లల బాదలపై ప్రజాపక్షం పతాక శీర్షికలతో ప్రచురించింది. రాకేష్ రెడ్డి ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి నందిపేట్ మండలంలోని గ్రామాలకు వచ్చినప్పుడు అయిలాపూర్ గ్రామంలో 1974 సంవత్సరంలో నిర్మించిన ప్రభుత్వ హరిజన బాలుర వసతి గృహంను చూసి అవాక్కయ్యారు. స్లాబ్ పెచ్చులు ఊడి స్లాబ్‌కు వేసిన ఇనుపచువ్వలు తుప్పు పట్టడం, పిల్లర్ సిమెంట్ ఊడి చువ్వలు తేలి తుప్పు పట్టి ఉండడం చూసి ఆయన కంట నీరుపెట్టారు. ఇలాంటి వసతి గృహంలో పిల్లలు చదువుకుంటున్నారని బాధని వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ఆయన రాష్ట్ర మొదటి శాసనసభ సమావేశంలో తన గళం ఎత్తారు. 50 సంవత్సరాల క్రితం నిర్మించిన చిన్న పిల్లల వసతి గృహం శిథిలావస్థలో ఉండి పిల్లర్ ఇనుప చువ్వలు తుప్పు పడుతున్న అదే గదులలో ఉంటు చదువుకు వెళుతున్న ఈ భవనం చూస్తే నిజమైన బంగారు తెలంగాణ ఎక్కడ అంటు శాసనసభలో తన ఆవేదనను స్పీకర్, సిఎం, మంత్రుల ముందు గళమెత్తారు. అక్కడ చదువుతుంది చిన్న పిల్లలని ఈ విషయం గురించి మీ అందరికి విడియో పెట్టానని వెంటనే అవసరమైన నిదులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ వసతి గృహాన్ని సందర్శించి వాస్తవాలు నివేదిక ప్రభుత్వానికి పంపారు. ఈనెల 24న జివో 59 ప్రకారం 2.45 కోట్లు మంజూరు చేస్తు షెడ్యూల్ క్యాస్ట్ డిపార్టుమెంటు కమిషనర్ ఆదేశాలు రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, జివో కాపీ విడుదల చేశారు. ఈ విషయం తెలుసుకొని అయిలాపూర్ గ్రామస్తులు, బిజెపి నాయకులు ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపారు.

పత్తి రైతు ఆత్మహత్యాయత్నం

ప్రజాపక్షం/చెన్నూరు టౌన్: పత్తిమిల్లు నిర్వాహకులు తూకంలో మోసం చేస్తున్నారని ప్రశ్నించిన రైతుపై దాడి చేసి, అతని వాహనాన్ని ఒకరోజంతా నిర్భంధించిన ఘటన చెన్నూరు మండలంలోని ఎల్లక్కపేట గ్రామంలో చోటుచేసుకుంది. ఆదిశంకరాచార్య పత్తిమిల్లు నిర్వాహకులు కొద్ది నెలలుగా కాంటాలో మార్పులు చేసి రైతులను మోసం చేస్తున్నారని బాధిత రైతులు ఆరోపిస్తున్నారు. రైతు జక్కుల రామన్న తూకం పట్ల అనుమానం వ్యక్తం చేయడంతో మిల్లు నిర్వాహకులు అతనిపై దాడి చేసి, రెండు రోజులుగా ట్రాక్టర్‌ను మిల్లులో నిర్భందించారు. అధికారులు స్పందించకపోవడంతో రైతు తండ్రి జక్కుల పుల్లయ్య మిల్లులోనే పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. దీనిని గమనించిన పోలీసులు వెంటనే ఆయనను అడ్డుకుని సిఐ రవీందర్‌కు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న సిఐ రవీందర్ రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనపై రైతులు అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని, పత్తిమిల్లు నిర్వాహకుల దోపిడీకి అంతం చెప్పాలని డిమాండ్ చేశారు.

వైద్యుల నిర్లక్ష్యంతో మహిళ మృతి

ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధి: సంగారెడ్డి పట్టణంలోని వెల్నెస్ హాస్పిటల్ వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. కోహీర్ మండలం మదిరి గ్రామానికి చెందిన మహానంది అనే మహిళా చికిత్స కోసం వెల్నెస్ హాస్పిటల్ చికిత్స కోసం వస్తే వైద్యుల నిర్లక్ష్యంతోనే మహిళా మృతి చెందిందని కుటుంబ సభ్యులు, బంధువులు ఆందోళన వ్యక్తం చేశారు. మృతిరాలి బంధువులు ఆగ్రహంతో ఆసుపత్రి వద్ద ఉన్న పూల తొట్టెలను ధ్వంసం చేసి యాజమాన్యాన్ని నిలదీశారు, పోలీసులకు, బందువులకు మధ్య తీవ్ర తోపులాట జరిగింది. అధిక డబ్బులు వసూలు చేసుకొని వైద్యంలో నిర్లక్ష్యం చేయడం వలన మహిళ మృతి చెందిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. హస్పిటల్ రద్దు చేయాలని మృతి చెందిన కుటుంబానికి రూ.50 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని ఆసుపత్రి ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేటపట్టారు.

సాలూర పిహెచ్‌సిని తనిఖీ చేసిన కలెక్టర్

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి: సాలూర మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని ఆయా విభాగాలను సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవల తీరును పరిశీలించారు. అందుబాటులోని మందుల స్టాక్, వైద్యులు, సిబ్బంది హాజరును తనిఖీ చేశారు. ఇన్‌పేషంట్ వార్డును సందర్శించి అందుబాటులోని సదుపాయాలను గమనించారు. రోగులను పలకరించి వారికి అందుతున్న వైద్య సేవలపై వాకబు చేశారు. జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి ఇటీవల కాలంలో పీహెచ్‌సీని సందర్శించారా అని ఆరా తీశారు. సమయపాలన పాటిస్తూ అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని అన్నిరకాల ఔషధాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. కాగా శిథిల దశకు చేరుకున్న పీహెచ్‌సీ పాత భవనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ కొత్త భవనం మంజూరి వివరాలపై ఆరా తీశారు. వైద్య సేవలకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కలెక్టర్ వెంట మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజ్‌కుమార్ తదితరులున్నారు.

'అలీసాగర్' రిజర్వాయర్‌ను నింపాలి: ఎంఎల్ఎ సుదర్శన్ రెడ్డి

ప్రజాపక్షం/ఎడపల్లి: అలీసాగర్ లిఫ్ట్ కింద ఉన్న 53వేల ఎకరాలకు నీటి ఎద్దడి లేకుండా చూడాలని అలాగే అలీ సాగర్ రిజర్వాయర్ ను నేటితో నింపుకొని ఉంచాలని బోధన్ ఎంఎల్ఎ సుదర్శన్ రెడ్డి ఇరిగేషన్ అధికారులకు సూచించారు. శనివారం నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని డి ఫార్టీ సిక్స్ కెనాల్ ను ఆయన నాయకులతో కలిసి పరిశీలించారు. అలీసాగర్ రిజర్వాయర్ కింద డిస్ట్రిబ్యూటరీ కెనాల్ ద్వారా 12ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఈ క్రమంలో చివరి ఆయకట్టుకు సాగునీరు అందడం లేదని రైతుల అభ్యర్థన మేరకు ఎంఎల్ఎ సుదర్శన్ రెడ్డి క్షేత్ర స్థాయిలో కెనాళ్లను పరిశీలించి చివరి ఆయకట్టు వరకు నీరందే విధంగా చూడాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. అంతేగాకుండా నీటి ఎద్దడి తలెత్తకుండా ముందుగానే నిజాంసాగర్ ద్వారా అలీ సాగర్ రిజర్వాయర్‌ను నింపి పెట్టుకోవాలని రైతులకు సాగునీరు అవసరం ఉన్నప్పుడు అలీ సాగర్ ద్వారా డిస్ట్రిబ్యూటర్ కెనాల్‌ను నీటిని వదలాలని సూచించారు. నిజాంసాగర్ నుంచి వచ్చే నీటిని రైతులు పొదుపుగా వాడుకోవాలని సూచించారు. నీటిని వృధా చేయవద్దని సూచించారు. ఎంఎల్ఎ వెంట ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్ బిన్ హుందాన్, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, రైతు కమీషన్ సభ్యుడు గడుగు గంగాధర్, ఎడపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పులి శ్రీనివాస్, ఎల్లయ్య యాదవ్, ఈరంటి లింగం, సోసైటీ ఛైర్మన్ సత్యనారాయణ, బంజకామప్ప, ఇరిగేషన్ సిబ్బంది డీఈ లోక్యనాయక్, ఈఈ బలరాం, గోపాల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు నాయకులు, నాయకులు పాల్గొన్నారు.

'షెడ్యూల్ కులాల' బాలికల వసతి గృహం తనిఖీ

కలెక్టర్ క్రాంతి వల్లూరు

ప్రజాపక్షం/సంగారెడ్డిప్రతినిధి: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని వాటి సాధన కోసం నిరంతరం శ్రమించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. సంగారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ స్టేడియం సమీపంలోని శివాజీ నగర్‌లో ఉన్న షెడ్యూల్ కులాల బాలికల వసతి గృహాన్ని జిల్లా కలెక్

క్రీడ

కుప్పకూలిన ఇంగ్లాండ్!

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో ఇంగ్లాండ్ నిరాశజనక ప్రదర్శన కొనసాగుతోంది. వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఓడి సెమీస్ చేరకుండానే ఇంటిదారి పట్టిన ఇంగ్లీష్ టీమ్.. సౌతాఫ్రికాతో జరుగుతున్న ఆఖరి లీగ్ మ్యాచ్‌లోనూ తేలిపోయింది. సౌతాఫ్రికా స్టార్ పేసర్ మార్కో జాన్సెన్(3/39), వియాన్ ముల్డర్(3/25) నిప్పులు చెరగడంతో ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ 38.2 ఓవర్లలో 179 పరుగులకే కుప్పకూలింది. జోరూట్(44 బంతుల్లో 4 ఫోర్లు, సిక్స్‌తో 37) టాప్ స్కోరర్‌గా నిలవగా మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు.

ఓపెనర్లు ఫిల్ సాల్ట్(8), బెన్ డకెట్(24) తీవ్రంగా నిరాశపర్చగా.. జెమీ స్మిత్(0) డకౌటయ్యాడు. క్రీజులో నిలదొక్కుకునే ప్రయత్నం చేసిన హ్యారీ బ్రూక్(19), జోస్ బట్లర్(21), జోరూట్(37)తో

పాటు లియామ్ లివింగ్ స్టోన్(9), జేమీ ఓవర్టన్(11) తీవ్రంగా నిరాశపరిచారు. జోఫ్రా ఆర్చర్(25) కాసేపు పోరాడి జట్టుకు గౌరవప్రదమైన స్కోర్ అందించాడు. ఆదిల్ రషీద్(2) ఆఖరి వికెట్‌గా వెనుదిరిగాడు.

సౌతాఫ్రికా బౌలర్లలో మార్కో జాన్సెన్, వియాన్ ముల్డర్‌లు మూడేసి వికెట్లతో ఇంగ్లాండ్ పతనాన్ని శాసించగా.. కేశవ్ మహరాజ్(2/35) రెండు వికెట్లు పడగొట్టాడు. లుంగి ఎంగిడి, కగిసో రబడా తలో వికెట్ తీసారు. మార్కో జాన్సెన్ బౌలింగ్ ప్రదర్శనపై పంజాబ్ కింగ్స్ ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఐపీఎల్ 2025 సీజన్‌లో మార్క్ జాన్సెన్‌ను పంజాబ్ కింగ్స్ రూ. 7 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే.

అద్భుతమైన బౌలింగ్ ప్రదర్శనతో సౌతాఫ్రికా.. ఈ మ్యాచ్ ఫలితంతో సంబంధం లేకుండా గ్రూప్‌బీ నుంచి సెమీస్ బెర్త్ దక్కించుకుంది. బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉన్న వికెట్‌పై ఇంగ్లాండ్ బ్యాటర్లు చెత్త షాట్లతో పెవిలియన్‌కు క్యూ కట్టారు. కెప్టెన్‌గా జోస్‌బట్లర్‌కు ఇది చివరి మ్యాచ్ కాగా.. అతనికి నిరాశే ఎదురయ్యే అవకాశం ఉంది. అసాధారణ బౌలింగ్ ప్రదర్శన చేస్తే తప్పా ఈ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ గెలిచే అవకాశం లేదు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ చరిత్రలోనే వరుసగా మూడు మ్యాచ్‌ల్లో ఓడిన జట్టుగా ఇంగ్లాండ్ చెత్త రికార్డ్ నమోదు చేయనుంది.

భారత్ X న్యూజిలాండ్ మ్యాచ్‌కి

వర్షం ముప్పు?

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 టీమిండియా మరో ఆసక్తికర పోరుకు సిద్ధమైంది. ఆదివారం న్యూజిలాండ్‌తో దుబాయ్ వేదికగా జరిగే గ్రూప్‌ఏ చివరి లీగ్ మ్యాచ్‌లో టీమిండియా అమీతుమీ తేల్చుకోనుంది. ఇప్పటికే వరుస విజయాలతో భారత్, న్యూజిలాండ్ సెమీఫైనల్ బెర్త్‌లను ఖరారు చేసుకున్నాయి. అయితే గ్రూప్‌ఏ టాపర్ ఎవరు? అనేది ఈ రెండు జట్ల మధ్య జరిగే మ్యాచ్ ఫలితం తేల్చనుంది. దాంతో ఇరు జట్లు విజయమే లక్ష్యంగా బరిలోకి దిగుతున్నాయి. బలాల పరంగా ఇరు జట్లు సమంగా ఉండటంతో పాటు వరుస విజయాలతో ఉత్సాహంగా ఉన్నాయి. దాంతో ఆ పోరు ఆసక్తికరంగా సాగనుంది.

అయితే ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో ఇప్పటికే వరణుడు మూడు మ్యాచ్‌లను మింగేసాడు. కీలకమైన ఆస్ట్రేలియా–సౌతాఫ్రికా, పాకిస్థాన్–బంగ్లాదేశ్, ఆస్ట్రేలియాఅఫ్గానిస్థాన్ మ్యాచ్‌లు వర్షంతో రద్దయ్యాయి. ఆస్ట్రేలియాసౌతాఫ్రికా, పాకిస్థాన్–బంగ్లాదేశ్ మ్యాచ్‌లు అయితే ఒక్క బంతి పడకుండానే తుడిచిపెట్టుకుపోయాయి. దాంతో ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కళ తప్పింది. ఆతిథ్య పాకిస్థాన్‌తో పాటు బ్రాడ్ కాస్టర్స్‌కు భారీ నష్టాలను తెచ్చి పెట్టింది.

దుబాయ్ వెదర్ రిపోర్ట్:

ఈ క్రమంలోనే భారత్ వర్సెస్ న్యూజిలాండ్ మ్యాచ్‌కు వర్షం ముప్పు పొంచి ఉందా? అనే భయం క్రికెట్ ప్రేక్షకుల్లో నెలకొంది. అయితే రద్దయిన మ్యాచ్‌లన్నీ పాకిస్థాన్ వేదికగా జరగాల్సినవి. కానీ భారత్–న్యూజిలాండ్ మ్యాచ్‌కు దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా ఉంది. ఇక్కడ ఇప్పటి వరకు భారత్ రెండు మ్యాచ్‌లు ఆడి గెలిచింది. ఎలాంటి అంతరాయం కలగలేదు. ఆదివారం కూడా ఎలాంటి వర్షం ముప్పు లేదు. వాతావరణం కూడా సాధారణంగా ఉండనుంది.

ఆక్యూ వెదర్ రిపోర్ట్ ప్రకారం గరిష్టంగా 25 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదవ్వనుంది. వాతావరణం చల్లగా ఉండటనుండటంతో డ్యూ ప్రభావం కూడా ఉండకపోవచ్చు. దాంతో టాస్ గెలిచే టీమ్ ముందుగా బ్యాటింగ్ ఎంచుకునే ఛాన్స్ ఉంది. అయితే టీమిండియా గత రెండు మ్యాచ్‌ల్లో ముందుగా ఫీల్డింగ్ చేసే విజయం సాధించింది. ఈ రెండు మ్యాచ్‌ల్లోనూ టీమిండియా టాస్ ఓడింది.

పిచ్ రిపోర్ట్:

దుబాయ్ పిచ్ నెమ్మదిగా ఉండనుంది. స్పిన్నర్లు కీలక పాత్ర పోషించనున్నారు. డ్యూ వస్తే మాత్రం ఛేజింగ్ టీమ్‌కు అనుకూలంగా మారుతోంది. మంచు ప్రభావం లేకుంటే మాత్రం పిచ్ బ్యాటింగ్‌కు కష్టంగా మారుతోంది. మ్యాచ్ సాగుతున్నా కొద్ది వికెట్ల స్లోగా మారుతోంది. డ్యూ లేకుంటే టాస్ గెలిచిన జట్టు బ్యాటింగ్ ఎంచుకోనుంది.

రీల్

'కన్నప్ప' నుంచి రెండో టీజర్ రిలీజ్

మంచు కుటుంబం నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప. ఈ సినిమాలో మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తుండగా.. దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తున్నాడు. ఏప్రిల్ 25న వరల్డ్ వైడ్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది ఈ చిత్రం. ఇప్పటికే వరుస ప్రమోషన్స్ చేస్తున్న ఈ చిత్రం తాజాగా మరో టీజర్‌ను వదిలింది. నాస్తికుడిగా ఉన్న కన్నప్ప శివ భక్తుడిగా ఎలా మారాడు అనే కథతో ఈ సినిమా రాబోతున్నట్లు టీజర్ చూస్తే అర్థమవుతుంది. ఇక టీజర్ చివరిలో రుద్రుడిగా ప్రభాస్ లుక్స్ గూజ్ బంప్స్ తెప్పించాయి. హిస్టారికల్ కం మైథాలాజీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్ కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్నారు. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు.

ఆ విషయాన్ని రహస్యంగా ఉంచాలనుకున్నా

దీపికా పదుకొణె

మానసిక ఆరోగ్యంపై తరచూ అవగాహన కల్పిస్తుంటారు బాలీవుడ్ నటి దీపికా పదుకొణె . కెరీర్‌లో దూసుకెళ్తోన్న సమయంలో ఆమె మానసికంగా కుంగుబాటుకు గురై ఇబ్బందిపడిన విషయం తెలిసిందే. తాజాగా ఇంటర్వ్యూ ఇచ్చిన ఆమె.. ఆనాటి రోజులను గుర్తుచేసుకున్నారు. ఏం జరుగుతుందో అర్థంకాక ఎంతో ఆవేదనకు గురైనట్లు చెప్పారు. ఆ సమయంలో కుటుంబసభ్యులు తనకెంతో అండగా నిలిచారని వివరించారు. ''2014.. కెరీర్ పరంగా నేను మంచిస్థాయిలో ఉన్నాను. నాకు నచ్చిన సినిమాలు చేసుకుంటూ, నచ్చినవిధంగా జీవితాన్ని కొనసాగిస్తూ సంతోషంగా ఉన్నా. ప్రతి విషయంలోనూ ఆనందంగా ఉన్నా. ఆ సమయంలో ఓసారి తీవ్ర అలసటకు గురయ్యా. వృత్తిలో ఇవన్నీ భాగమే అనుకున్నా. ఓరోజు ఉదయం కళ్లు తిరిగిపడిపోయా. వెంటనే కావాల్సిన స్కానింగ్‌లు అన్నీ చేయించా. నా పరిస్థితి సాధారణంగా లేదని కొన్ని వారాలకు అర్థమైంది. ఏదో అయిపోతున్నట్లు భయపడేదాన్ని. అనవసరమైన వాటికి కూడా విపరీతంగా ఏడ్చేసేదాన్ని. నేను నాలా ఉండలేకపోయా. నన్ను చూడటానికి ఓసారి అమ్మ వాళ్లు ముంబయి వచ్చారు. థెరపిస్ట్‌ను కలవమని అమ్మ సూచించింది. అక్కడికి వెళ్లాక నేను మానసిక కుంగుబాటుకు లోనైనట్లు తెలిసింది'' అని దీపిక చెప్పారు. థెరపిస్ట్ వద్దకు వెళ్లిన విషయాన్ని ఎవరితోనూ చెప్పకపోవడం గురించి మాట్లాడుతూ.. ''ఆ సమయంలో నా పరిస్థితి గురించి ఎవరికీ చెప్పాలనుకోలేదు. రహస్యంగా ఉంచాలనుకున్నాం. అందుకే ఎవరికీ తెలియకుండా సీక్రెట్‌గా థెరపీ తీసుకొని వచ్చేదాన్ని. దానినుంచి కోలుకుంటున్న సమయంలో మానసిక ఆరోగ్యం గురించి అందరికీ అర్థమయ్యేలా చెప్పాలనుకున్నా. నాకు ఎదురైన సమస్యను అందరితోను పంచుకున్నా'' అని తెలిపారు.

కుమార్తె ఫొటోలు తొలగించిన అలియా..

సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే నటీమణుల్లో అలియా భట్ ఒకరు. తాజాగా ఆమె తీసుకున్న నిర్ణయం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. తన కుమార్తె ఫొటోలన్నిటినీ ఇన్‌స్టా నుంచి తొలగించారు. ప్రస్తుతం ఈ విషయం బాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. రాహాను పుట్టిన ఏడాది తర్వాత రణ్‌బీర్‌అలియా అందరికీ పరిచయం చేశారు. 2023 క్రిస్మస్ రోజు రాహాను బయటకు తీసుకొచ్చి అభిమానులకు చూపారు. అప్పటినుంచి ఆమె ఫొటోలను తరచూ షేర్ చేస్తూనే ఉన్నారు. విహారయాత్రలకు వెళ్లినప్పుడు, విమానాశ్రయాల్లోనూ రాహా చేసే సందడిని పంచుకున్నారు. తాజాగా ఆమె వాటన్నిటినీ డిలీట్ చేశారు. గతేడాది క్రిస్మస్ రోజు దిగిన ఫ్యామిలీ ఫొటో మాత్రమే ఉంచారు. అందులోనూ రాహా ముఖం కనిపించడం లేదు. అలియా నిర్ణయాన్ని నెటిజన్‌లు గౌరవిస్తున్నారు. మద్దతు తెలుపుతూ కామెంట్స్ పెడుతున్నారు. రాహా మేలు కోసమే ఒక తల్లిగా అలియా ఈ నిర్ణయం తీసుకున్నారని అంటున్నారు. మంచి నిర్ణయం తీసుకున్నారని సమర్థిస్తున్నారు. ఇటీవల కూడా రాహాను ఫొటోలు తీయొద్దని అలియా ఫొటోగ్రాఫర్లకు సూచించిన విషయం తెలిసిందే. 2022లో ప్రేమ వివాహం చేసుకున్న అలియా రణ్‌బీర్‌లకు అదే ఏడాది నవంబర్‌లో రాహా పుట్టింది. రాహా రాకతో తమ జీవితం ఆనందంగా మారిందని పలు సందర్భాల్లో ఈ జంట పేర్కొంది.

సాంకేతికత అభివృద్ధితో నిరుద్యోగ హననం కావద్దు

టెక్నాలజీని బాధ్యతాయుతంగా వాడుకోవాలి

శాస్త్రవేత్త, సామాజిక కార్యకర్త కృష్ణప్రసాద్

మేడ్చల్ : టెక్నాలజీని బాధ్యతాయుతంగా వాడుకోవాలని, సాంకేతికత అభివృద్ధి వల్ల నిరుద్యోగ హననం కాకూడదని శాస్త్రవేత్త, సామాజిక కార్యకర్త ఎం.కృష్ణప్రసాద్ పిలుపునిచ్చారు. అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్) ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇసిఐఎల్‌లోని లయన్స్ క్లబ్ హాల్‌లో సిపిఐ శతజయంతి వార్షికోత్సవాల సందర్భంగా 'సాంకేతికత అభివృద్ధి, నిరుద్యోగ సమస్య' అనే అంశంపై సదస్సు ఎఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వలి ఉల్లా ఖాద్రీ అధ్యక్షతన జరిగింది. సదస్సుకు ప్రధాన వక్తగా ఎం.కృష్ణప్రసాద్ హాజరయ్యారు. సదస్సుకు ఎఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ వందనసమర్పణ చేశారు. కాగా, కృష్ణప్రసాద్ మాట్లాడుతూ టెక్నాలజీ ప్రపంచాన్ని మలచడంలో ఉన్న అవకాశాలను వినియోగించుకునే విధంగా నూతన ఆవిష్కరణలు సాగాలని, సాంకేతికత అభివృద్ధి అవసరమే కాని నిరుద్యోగ అవకాశాలు అందరికీ అందినప్పుడే టెక్నాలజీ అభివృద్ధి కాంక్షిస్తుందని వారు అభిప్రాయపడ్డారు. అయితే అది సమాజానికి మేలు చేయాలన్నారు. మానవ మేధస్సుతో అవసరం లేకుండా టెక్నాలజీ సాధ్యం కాదన్నారు. సాంకేతికత చాలా వేగంగా అభివృద్ధి చెందుతున్నదన్నారు. కానీ ప్రతి సాంకేతిక ఆవిష్కరణ వెనుక మానవ అవసరాలు, నైతిక విలువలు నిలకడగా ఉండాలన్నారు. ఆర్టిఫిషియల్ జనరల్ ఇంటెలిజెన్స్ (ఎజిఐ), క్వాంటమ్ కంప్యూటింగ్, ఎక్స్టెండెడ్ రియాలిటీ ఇంటర్నెట్ ఆఫ్ బాడీస్ వంటి సాంకేతిక పరిణామాలు ఎలా ప్రపంచాన్ని మార్చగలవో వివరించారు. 'రేడియోలు మాయమయ్యాయి, టీవీలు వచ్చాయి. ఇప్పుడు

పాడ్కాస్టుల హవా.. ఫార్మాట్ మారుతుండొచ్చు, కానీ మానవ అవసరాలు ఎప్పటికీ మారవని అన్నారు. సాంకేతికతను బాధ్యతగా ఉపయోగించకపోతే అది ప్రమాదకరమవుతుందని వారు హెచ్చరించారు. భవిష్యత్తు నిర్మాణం అంటే కేవలం రేపటి రోజుల్లో జీవించడం కాదు అని.. రేపటిని నిర్మించడం అని వారు ఉద్ఘటించారు. ఇదే స్ఫూర్తితో సామాజిక ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకొని టెక్నాలజీ అభివృద్ధి జరగాలన్న ఆవశ్యకత ఉందన్నారు. డ్రోన్లను వ్యవసాయాన్ని సమర్థవంతంగా మార్చగలవని, అదే డ్రోన్స్ విధ్వంసానికి ఉపయోగిస్తే అది ప్రమాదకరమని హెచ్చరించారు. సాంకేతిక ప్రగతి పెరుగుతున్న కొద్దీ.. సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్రలు సంయుక్తంగా మాట్లాడుతూ సాంకేతిక అభివృద్ధిలో పర్యావరణ పరిరక్షణ అంశాన్ని అనుసంధానం చేయాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా వారు ప్రస్తావించారు. 'ప్రతి రోజూ భారీ డేటా సెంటర్లను ఏర్పాటు చేస్తున్నారు. వాటి విద్యుత్, వాటర్ వినియోగంపై ఎవరూ దృష్టి పెట్టడం లేదు' అని అన్నారు. ఐఓటీ, మొబైల్ యాప్స్, డేటా స్టోరేజ్ ఇవన్నీ పెరుగుతున్నాయి. కానీ, అవి ఎంతగా పర్యావరణ భంగాన్ని కలిగిస్తున్నాయో ఆలోచించాలని స్పష్టం చేశారు. టెక్నాలజీ నిరక్షరాస్యత ఉన్న జనాభాకి ఏ విధంగా సహాయం చేయాలో ఆలోచించాలని అన్నారు. డిజిటల్ విభజన పెరుగుతున్న కొద్దీ సమాజంలో మరింత విభజన వస్తుందన్నారు. టెక్నాలజీ అందరికీ సమానంగా అందినప్పుడే సమాన అవకాశాలు ఏర్పడతాయన్నారు. ఈ సెమినార్ లో ఎఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీమాన్, బిజ్జ శ్రీనివాసులు, రాష్ట్ర సమితి సభ్యులు చంద్రశేఖర్, మాజీద్ అలీ ఖాన్, సతీష్, మహేష్, కళ్యాణ్,ప్రీతం, సోహైల్, మహేందర్, రాష్ట్ర లైబ్రరీ సమస్యలు పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ సాయిలు, సంజయ్ లతో పాటు 120మంది పాల్గొన్నారు. తెలంగాణ ప్రజా నాట్యమండలి కళాకారుడు రాష్ట్ర నేత గణేష్ విప్లవ గేయాలు ఆహూతులను అలరించాయి.

వర్గీకరణను మందకృష్ణ అడ్డుకోవడం సరికాదు

మాదిగ అమరవీరుల సంస్మరణ సభలో మోత్కుపల్లి

ప్రజాపక్షం/ఖైరతాబాద్ : ఏ ఒక్క కులానికి నష్టం జరగకుండా జస్టిస్ షమీమ్ అక్తర్ కమిషన్ శాస్త్రీయ పద్ధతిలో పూర్తిచేసిన ఎస్‌సి వర్గీకరణను మందకృష్ణ మాదిగ అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమని మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు అన్నారు. 30 ఏండ్ల సుదీర్ఘ పోరాటం, మాదిగ అమరవీరుల త్యాగ ఫలితమే వర్గీకరణ సాధ్యమైందన్నారు. మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మాదిగ, మాదిగ అనుబంధ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో పిసిసి ప్రధానకార్యదర్శి కొండేటి మల్లయ్యతో కలిసి ఆయన మాట్లాడారు. మాదిగ అమరవీరులను మందకృష్ణ మాదిగ పరామర్శించిన పాపాన పోలేదన్నారు. మందకృష్ణ మూడుసార్లు పోటీ చేసినా డిపాజిట్ రాలేదని, అసలైన మాదిగలు ఆయన వెంట లేరని విమర్శించారు. త్వరలో ఒక ట్రస్ట్ ఏర్పాటు చేసి మాదిగ, మాదిగ అమరవీరుల కుటుంబాలను ఆదుకొంటామని తెలిపారు. ఎస్‌సి వర్గీకరణ అమలుకు కృషి చేస్తున్న సిఎం రేవంత్‌రెడ్డికి, మంత్రి దామోదర రాజనర్సింహకు మోత్కుపల్లి కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో ప్రొఫెసర్ మల్లేశం, ముంజగల విజయ్ కుమార్, ఇటుక రాజు, కనకరాజు, మేరీ మాదిగ, చింత స్వామి పాల్గొన్నారు.

మీ పరిధిలోకి రాదు

(మొదటి పేజీ తరువాయి)

అనేక ప్రశ్నలకు కమిటీ వివరణాత్మకంగా స్పందించినప్పటికీ అది నేరుగా సమాధానం ఇవ్వలేదు. అయితే బ్యాలెట్ పేపర్‌ను వినియోగించే విధానంపై సూచనకు అది మీ పరిధిలో లేదని స్పష్టంచేసింది. రాజ్యాంగం (129వ సవరణ) బిల్లు, కేంద్ర పాలిత (సవరణ)బిల్లు ఏకకాలంలో ఎన్నికల బిల్లులను కమిటీ తప్పనిసరిగా పరిశీలించాల్సి ఉంటుందని సంబంధిత వర్గాలు వివరించాయి. సరిపోను ప్రయోజనాల కోసం సరిపోతాయా మార్పులు ఏమైనా అవసరమవుతాయా నివేదికలో తెలియజేయాలంది. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్స్ (ఇవిఎం) ఉపయోగించడం లేదా బ్యాలెట్ పేపర్ల ద్వారా ఓట్లు వేయడం అనేది పరిశీలన చేయడం మీ అంశం కాదని న్యాయమంత్రిత్వ శాఖ ప్రత్యేక అండర్‌లైనింగ్ ద్వారా నొక్కిచెప్పింది. ఢిల్లీ, పుదుచ్చేరి, జమ్ముకశ్మీర్ అనే మూడు కేంద్ర పాలిత ప్రాంతాలు శాసనసభలను కలిగి ఉన్నటువంటి ప్రాంతాలు. బ్యాలెట్ పేపర్ విధానానికి తిరిగి రావడానికి అనుకూలంగా లేమని ప్రభుత్వం అనేకసార్లు పార్లమెంట్‌కు చెప్పింది. సుప్రీంకోర్టు కూడా ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్స్ ఉపయోగించడం వైపే మొగ్గుచూపింది. తిరిగి బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు నిర్వహించాలంటూ దాఖలు చేసిన పిటిషన్లను ఇటీవల అత్యున్నత న్యాయస్థానం తిరస్కరించిన విషయం తెలిసిందే. ఓటింగ్ మెషీన్లనను ట్యాంపరింగ్ చేశారనే అనుమానాలు ఎక్కడా కనుగొనలేదన్నారు. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడం అనేది అప్రజాస్వామికం కానేకాదని న్యాయ మంత్రిత్వ శాఖ పార్లమెంటరీ కమిటీకి తెలియజేసింది.అది సమాఖ్య నిర్మాణానికి దెబ్బతీసే అవకాశమేలేదని స్పష్టం చేసింది. కొన్ని రాష్ట్రాలలో రాష్ట్రపతిపాలన విధించడం సహా పలు కారణాలవల్ల చక్రం తిప్పకముందే జమిలీ ఎన్నికలు జరిగాయని నొక్కిచెప్పినట్లు తెలిపింది. రాజ్యాంగం ఆమోదం పొందిన తర్వాత 1967నుండి లోక్‌సభ, అన్ని రాష్ట్రాల శాసనసభలకు ఏకకాలంలో ఎన్నికలు జరిగాయని మంత్రిత్వ శాఖ వెల్లడించింది. లోక్‌సభ, రాష్ట్రాలకు మొదటి సాధారణ ఎన్నికలు 195152లో కలిసి జరిగాయి. ఇదే పద్ధతి 1957, 1962, 1967లలో కొనసాగాయి.అయితే కొన్ని రాష్ట్రాల శాసనసభల ముందస్తు రద్దు కారణంగా ఈ సమకాలీన ఎన్నికల చక్రం కొన్ని రాష్ట్రాల శాసనసభలు అకాల రద్దు కారణంగా 1968, 1969లలో అంతరాయం ఏర్పడింది. 1971లో జరిగిన తాజా ఎన్నికలతో 4వ లోక్‌సభ గడువుకు ముందే రద్దు చేయబడింది. మొదటి, రెండవ, మూడవ లోక్‌సభలు త మ పూర్తి ఐదేళ్ల పదవీకాలాన్ని పూర్తిచేసుకున్నట్లుగా కాకుండా ఎమర్జెన్సీ కారణంగా ఆర్టికల్ 352ప్రకారం సభ పదవీకాలం 1977వరకూ పొడిగించబడింది. అప్పటి నుంచి 8వ 10వ,14వ, 15 వంటి కొన్ని సంవత్సరాలలో మాత్రమే లోక్‌సభ పదవీకాలం కొనసాగింది. 6వ, 7వ, 9వ, 11వ, 12వ, 13 సహా మిగిలినవి ముందుగానే రద్దు చేయబడ్డాయి. ఈ పరిణామాలు ఏకకాల ఎన్నికలకు గట్టి అంతరాయం కలిగించాయి అని తెలిపింది.

ఎత్తిపోతల పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యాన పంటలతో పాటు ఆయిల్ పామ్ సాగు అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. శనివారం మంత్రి తుమ్మల మంచుకొండ ఎత్తిపోతల పథకం పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. మారుమూల గ్రామాలైన మల్లెపల్లిలో నిర్మాణ పనులను పరిశీలించి పైపులైన్ వెంట కొద్ది దూరం నడిచి వెళ్లారు. పనులు జరుగుతున్న తీరును అధికారులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. అక్కడక్కడ రైతులు వ్యవసాయ పంటలు ఇంకా పూర్తి స్థాయిలో ఇండ్లకు చేరలేదని అటువంటి పంటలు ఉన్న భూముల్లో మరో 15 నుంచి 20 రోజుల సమయం రైతులకు ఇవ్వాలని అప్పటి వరకు తవ్వకాలు జరపవద్దని ఆదేశించారు. పైప్‌లైన్ నిర్మాణానికి భూములు ఇస్తున్న రైతులకు తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మల్లెపల్లిలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రికి ఈ ఎత్తిపోతల పథకం ప్రాముఖ్యత గురించి వివరించగానే రూ. 66 కోట్లు మంజూరు చేశారని అనుకున్న సమయానికి పథకం పూర్తయితే ప్రజల ఆకాంక్ష నెరవేరినట్లు అవుతుందన్నారు. రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని తుమ్మల కోరారు. ఈ పథకం ద్వారా 36 చెరువులకు సాగునీరు అందుతుందని ఇప్పటికే ఖమ్మం వంటి నగరానికి రఘునాథపాలెం నుంచి కూరగాయలు, ఉద్యాన పంటలు అందుతున్నాయని సాగునీటి లభ్యత పెరిగిన తర్వాత రైతులు ఆయిల్ పామ్‌పై దృష్టిసారించాలని మంత్రి రైతులను కోరారు. కష్టపడి చేసే గిరిజనులు రఘునాథపాలెం మండలంలో అధికంగా ఉన్నారని అధికారులు మంచి పట్టుదలతో పనిచేసి త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, ఏఎంసి ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఆత్మఛైర్మన్ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు సాధు రమేష్ రెడ్డి, దీప్లానాయక్, బాలాజీ నాయక్, తాతా రఘురాం, కె. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పట్టింపేదీ?

(మొదటి పేజీ తరువాయి)

రేషన్ బియ్యాన్ని కాకినాడ రేవు ద్వారా విదేశాలకు ఎగుమతి చేస్తున్నారన్న ఆరోపణలకు ఆధారాలు లభించినా అధికారులు అంతగా స్పందించడం లేదు. అధికారులకు ఏ మిల్లర్ రీసైక్లింగ్ చేస్తున్నాడు, ఏ డీలర్ వద్ద నుంచి బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నాడు. గ్రామాల వారీగా రేషన్ బియ్యాన్ని ఎవరు కొనుగోలు చేస్తున్నారన్న సమాచారం ఉన్నా చర్యలు తీసుకోవడం లేదు. మీడియాలో కథనాలు వచ్చినప్పుడు కాస్త స్పందించి వారికి మాత్రం మీడియాను జాగ్రత్తగా చూసుకోండి వార్తలొస్తే ఇబ్బంది అంటూ ఓ ఉచిత సలహా ఇస్తున్నారు. కొంత మంది రేషన్ డీలర్లు బియ్యానికి ఎనిమిది నుంచి పది రూపాయలు ఇచ్చి లబ్దిదారుల నుంచి కొనుగోలు చేస్తున్నారు. అలా కాకుండా కొంత మంది లబ్దిదారులు రేషన్ బియ్యాన్ని తీసుకెళ్లి ఇంత కంటే అదనంగా డబ్బులిచ్చే వారికి అమ్ముకుంటున్నారు. లబ్దిదారుల నుంచి రేషన్ డీలర్లు కొనుగోలు చేస్తున్న బియ్యం వారి వద్ద నుంచి ఎవరు కొనుగోలు చేస్తున్నారనే విషయం అధికారులకు తెలిసినా అటు డీలర్లను కానీ, ఇటు కొనుగోలుదారులపైన కానీ చర్యలు తీసుకోవడం లేదు. ఇప్పుడు రేషన్ బియ్యం మాఫియా తయారైంది. గ్రామస్థాయి అధికారులను బెదిరిస్తూ ప్రమాదాల్లో గాయపర్చేందుకు కూడా సిద్ధమవుతున్నారు. రేషన్ బియ్యం తరలింపు వేలు లక్షలు దాటి ఇప్పుడు కోట్ల రూపాయల వ్యాపారంగా మారింది. మార్కెట్‌లో బియ్యం ధర రోజు రోజుకు పెరుగుతుండడంతో రేషన్ బియ్యం బ్లాక్ మార్కెటింగ్ వ్యాపారం పెరిగిపోయింది. రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి రీసైక్లింగ్ చేసి రైస్‌మిల్లర్లు నాణ్యత కలిగిన బియ్యం కోటాలో విక్రయిస్తున్నారు. అనేక మిల్లుల వద్దకు యధేచ్ఛగా ఆటోలలో రేషన్ బియ్యం తీసుకువచ్చి విక్రయిస్తున్నారు. ఈ విషయం అటు రెవెన్యూ, ఇటు సివిల్ సప్లయ్ అధికారులకు తెలిసినా ఏ ఒక్క మిల్లర్ మీద గత నాలుగేళ్లుగా చర్యలు తీసుకోలేదంటే పరిస్థితి ఏవిధంగా ఉందో అవగతమవుతుంది. రేషన్ బియ్యం విక్రయిస్తున్నా డీలర్లు